## ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించి మరో వీడియో విడుదల

ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్తాన్‌కు ఇంతవరకూ చూపించింది ట్రైలరే. ఆ దేశం మళ్లీ తోక జాడిస్తే అసలు సినిమా ముందుముందు చూపిస్తామని త్రివిధ దళాలు స్పష్టం చేశాయి. ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తే సహించేది లేదని.. సీజ్‌ఫైర్ ఉల్లంఘిస్తే ఇకపై చుక్కలు చూపిస్తామని హెచ్చరికలు జారీ చేశారు.పహల్గామ్ నరమేధం తర్వాత, ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకే

మిగతా1 2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54 కోట్లు

హైదరాబాద్: సముద్రంలోకి వృథాగా వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు తెలంగాణ ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. సముద్రంలోకి

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 19 మే 2025 | సంపుటి: 18 | సంచిక: 72 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:52 AM , సూర్యాస్తమయం : 06:39 PM. దిన ఆనందాది యోగము : అమృత యోగము, ఫలితము: కార్యసిద్ధి , నూతన ఆభరణ వస్త్ర లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


# అగ్నికి ఆహుతి

## హైదరాబాద్ ఓల్డ్ సిటీలో భారీ అగ్నిప్రమాదం

### 17 మంది సజీవ దహనం

### ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- అగ్నిప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి
- రూ.5 లక్షల పరిహారం ప్రకటించిన ప్రభుత్వం




చార్మినార్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఏకంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. చార్మినార్‌కి దగ్గర గుల్జార్ హౌస్‌కి సమీపంలో ఉన్న భవనంలో ఈ ప్రమాదం జరిగింది. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు.. వారిలో ఏడాదిన్నర చిన్నారి, ఏడేళ్ల చిన్నారి, నాలుగేళ్ల పిల్లలు ఆరుగురు ఉన్నారు. అయితే.. ఆ బిల్డింగ్‌కు వెళ్లడానికి ఒక సొరంగం నుంచి వెళ్లినట్లుగా ఉంటుంది మార్గం. జీ ప్లస్ 2 బిల్డింగ్‌లో పైకి ఎక్కడానికి మెట్లు చాలా ఇరుకుగా ఉంటాయని పోలీసులు తెలిపారు. ఫైర్ డిపార్ట్మెంట్ అధికారిక ప్రకటన ప్రకారం.. ఉదయం 06:16 గంటలకు చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ చౌరస్తాలోని %+%o2 భవనంలో మంటలు చెలరేగాయని సమాచారం వచ్చింది.. మొఘల్‌పురా ఫైర్ సిబ్బంది అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకున్నారు.. భవనం %+%o2 అంతస్తులను కలిగి ఉంది.. గ్రౌండ్ ఫ్లోర్‌లో చెలరేగిన మంటలు పై అంతస్తులకు వ్యాపించాయి.. అగ్నిమాపక సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్లు ఒకేసారి జరిగాయి.. మొదటి అంతస్తులో చిక్కుకున్న 17 మందిని అగ్నిమాపక శాఖ సిబ్బంది రక్షించి ఆసుపత్రికి తరలించామని.. ఫైర్ డీజీ నాగిరెడ్డి తెలిపారు. కిటికీలోంచి నలుగురిని బయటకు తీసుకొచ్చారు.. భవనం గోడ పగలగొట్టి లోపలికి వెళ్లారు ఫైర్ ఫైటర్స్.. అప్పటికే 17 మంది పొగతో ఊపిరాడక ఆపస్మారక స్థితిలోకి వెళ్లారు. స్పాట్‌లో ముగ్గురు.. ఆస్పత్రుల్లో 14 మంది మృతి చెందారు. అత్యంత ఇరుకైన దారే మృతులు పెరగడానికి కారణంగా మారింది.అగ్నిమాపక కేంద్రాల నుండి 12 ఫైర్ పరికరాలతో రెస్క్యూ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

మిగతా 2లో..

**హైదరాబాద్ నగరంలోని చార్మినార్ పరిధిలో గుల్జార్ హౌస్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో రెండేళ్ల బాలుడు, ఏడేళ్ల బాలిక ఉన్నారు. ప్రమాద సమాచారమందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. భవనంలో చిక్కుకున్న కొంతమందిని వారు రక్షించారు. ప్రమాదం ధాటికి పలువురు స్పృహ కోల్పోయారు. బాధితులను చికిత్స నిమిత్తం ఉస్మానియా, హైదర్‌గూడ, డీఆర్ డీవో ఆసుపత్రులకు తరలించారు. కాగా షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగినట్లుగా అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ ఘటన స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేపింది.**



# హైదరాబాద్ ఆతిథ్యానికి సుందరీమణులు ఫిదా

### పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సందర్శన

### సచివాలయంలో మిస్ వరల్డ్ ముద్దుగుమ్మల సందడి

హైదరాబాద్ ఆతిథ్యానికి ప్రపంచ సుందరీమణులు ఫిదా అవుతున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలన్నింటిని చుట్టేస్తున్న మిస్‌వరల్డ్ పోటీదారులు కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. రెడ్ కార్పెట్‌పై దిగిన ముద్దుగుమ్మలకు శునకాలు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికాయి. అందంగా ముస్తాబైన శునకాలను చూసి మురిసిపోయిన సుందరాంగులు వాటిని వారి సెల్‌ఫోన్‌లలో బంధించుకున్నారు.భాగ్యనగర శాంతి భద్రత పరిరక్షణకు కేంద్ర బిందువుగా ఉన్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఆసక్తిగా పరిశీలించారు. ఒక్కో విభాగ పనితీరును అధికారులు వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, పిల్లలపై వేధింపుల నివారణ, డ్రగ్స్ కట్టడికి చేపట్టిన చర్యలు, నేరాల నియంత్రణ, నేర నివారణలో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతిక పద్ధతులు తదితర అంశాల్లో రాష్ట్ర పోలీసు శాఖ అనుసరిస్తున్న విధానాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ముఖ్యంగా డ్రగ్స్ నివారణకు తెలంగాణ పోలీసులు చేపట్టిన చర్యలకు మద్ధతు తెలుపుతూ

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో భారీ పేలుళ్లకు కుట్ర

### భగ్నం చేసిన పోలీసులు.. ఇద్దరు అరెస్ట్!

తెలంగాణ పోలీస్ అప్రమత్తతతో ఉగ్రవాదుల పెద్ద కుట్రను భగ్నం చేసింది. హైదరాబాద్ మహానగరంలో పేలుళ్ల కుట్రను పోలీసులు భగ్నం చేశారు. హైదరాబాద్ వ్యాప్తంగా దాడులతో పాటు పేలుళ్లకు ఐసిస్ కుట్ర చేసినట్లు పోలీసులు గుర్తించారు. తెలంగాణ కౌంటర్ ఇంటలిజెన్స్ సంచలన ఆపరేషన్‌లో పేలుళ్లకు ప్లాన్ చేసిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీంతో భారీ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

మిగతా 2లో..



## లష్కర్ టాప్ కమాండర్ అబూ సైఫుల్లా దారుణహత్య

### సింధు ప్రాంతంలో కాల్చి చంపినా అజ్ఞాత వ్యక్తులు

ఆపరేషన్ సింధూర్ తో షాక్‌కు గురైన పాకిస్తాన్ ఉగ్రవాదులకు మరో బ్యాడ్ న్యూస్. లష్కర్-ఎ-తోయిబా డిప్యూటీ కమాండర్ అబూ సైఫుల్లా అలియాస్ రజుల్లా నిజామాని దారుణహత్యకు గురయ్యాడు. పాకిస్తాన్ లోని సింధు ప్రాంతంలో అజ్ఞాత వ్యక్తులు లష్కర్ టాప్ లీడర్ అబూ సైఫుల్లాను కాల్చి చంపారు. 2006లో నాగ్‌పూర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన

మిగతా 12లో..

# మందుబాబులకు బిగ్ షాక్

### పెరిగిన మద్యం ధలు.. నేటి నుంచి అమల్లోకి

తెలంగాణలో మందు బాబులకు ఎక్సైజ్ శాఖ షాపింగ్ ఇచ్చింది. రాష్ట్రంలో పెరిగిన మద్యం ధరలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. లిక్కర్ క్వార్టర్ బాటిల్ పై రూ.10, ఆఫ్ బాటిల్ పై 20 రూపాయలు, ఫుల్ బాటిల్ పై రూ.40 చొప్పున పెంచుతూ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మే 19 నుంచి అమల్లోకి రానున్నాయని ఈ మేరకు మద్యం దుకాణాలకు, మద్యం డిపోలకు సర్కులర్ జారీ చేసింది.బ్రూవరీల యాజమాన్యాల నుంచి డిమాండ్ రావడంతో నిపుణుల కమిటీ ఇచ్చిన సిఫార్సుల ఆధారంగా తెలంగాణ ప్రభుత్వం గత ఫిబ్రవరిలో బీర్ల ధరలను పెంచడం తెలిసిందే. తాజాగా మద్యం బాటిళ్ల ధరలను పెంచి మందుబాబులకు షాకిచ్చారు. అన్ని బ్రాండ్ల మద్యం ధరలను దాదాపు 10 నుండి 15 శాతం పెంచారు. పెరిగిన మద్యం ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతినెలా దాదాపు రూ.130 కోట్ల నుంచి రూ.150 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.




## ఇంటర్ సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

తెలంగాణ రాష్ట్రంలో మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను ఇంటర్ బోర్డు తాజాగా వెబ్‌సైట్‌లో పెట్టినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కాలేజీలు లాగిన్ వివరాలు నమోదు చేసి కళాశాలల నుంచి హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.కాగా ఈ ఏడాది ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు

మిగతా 2లో..

# పక్కా ప్లాన్‌తో పాకిస్తాన్‌కు సీక్రెట్స్..



హర్యానాలో పుట్టి పెరిగిన జ్యోతి మల్హోత్రా, సామాన్య కుటుంబంలో పుట్టింది. 2018లో 'ట్రావెల్ విత్ జో' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి, హర్యానా, పంజాబ్, ఢిల్లీ ప్రాంతాల సంస్కృతి, ఆహారం, ప్రయాణ అనుభవాలను అద్భుతంగా తన ఫాలోవర్స్‌కు అందించింది. ఆమె మాటలతో మనసు కట్టివేసే గుణం, సరళమైన వీడియోలు లక్షలాది ప్రేక్షకులను ఆకర్షించాయి. అయితే, ఎప్పుడైతే 2023లో పాకిస్తాన్‌లో అడుగుపెట్టిందో..అప్పట్నుంచి ఆమె బుద్ధి గతి తప్పింది. అక్కడ ఐఎస్ఐ ఏజెంట్ ఎహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం పెంచుకుంది. అది కాస్తా శారీరక సంబంధం దాకా వెళ్లింది. వాడి మాయమాటల్లో పడి దేశద్రోహానికి ఒడిగట్టింది. వాట్సప్, ఎన్‌క్రిప్టెడ్ మెస్సేజ్‌ల ద్వారా ద్వారా భారత సైనిక స్థావరాల సమీప రహదారులు, ఆయుధ నిల్వల వివరాలను డానిష్‌కు పంపిందీ దేశద్రోహి.ప్రస్తుతం 5 రోజుల పోలీసు కస్టడీలో ఉంది జ్యోతి మల్హోత్రా. ఆమెకు చెందిన యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వీడియోలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు. యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం. అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది. యుద్ధాలను భరించే స్థితిలో ప్రపంచ దేశాలు ఇప్పుడు లేవు. ఐదు దశాబ్దాల క్రితం పరిస్థితులు వేరు. అప్పుడు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కూడా లేవు. 1971 యుద్ధ సమయంలో అంతర్జాతీయ పరిణామాలు మన దేశ ప్రజలపై ప్రభావం చూపలేదు. ఇప్పుడు మన దేశం నుంచి ఎగుమతులు, దిగుమ తులు కూడా పెరిగాయి. ఇప్పుడంతా అభివృద్ధి, ఆర్థిక వృద్ధిపైనే అన్ని దేశాలు దృష్టి సారిస్తున్నాయి. పాక్ ఇందుకు భిన్నంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. ఇలా ఎంతకాలం చేసినా అది మనుగడ సాగించదని గుర్తిస్తే మంచిది. అలా అని పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పకుండా ఉండలేం. మన దేశంతో యుద్ధం చేసి నెగ్గలేని పాకిస్థాన్ ఉగ్ర మూకలను పెంచి పోషించి మనపైకి ఉసిగొల్పుతోంది. తృతీయ ఆర్థిక శక్తిగా ఎదగాలను కుంటున్న భారత్‌కు ఈ యుద్ధం ప్రతిబంధకమే అవుతుంది. అలా అని చేతులు ముడుచుకొని కూర్చోలేని స్థితి. కశ్మీర్ అందాలను ఆస్వాదించడానికి వెళ్లిన పర్యాటకులను వారి భార్యల కళ్లెదుటే కాల్చి చంపిన ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం ద్వారా మన దేశాన్ని పాకిస్థానే యుద్ధ రంగంలోకి లాగింది. పాముకు పాలు పోసి పెంచితే అది ఏదో ఒకరోజు మనల్నే కాటేస్తుంది. పాకిస్థాన్‌కు కూడా ఈ పరిస్థితి ఎదురవుతోంది.

## ఇంటర్ సప్లిమెంటరీ హాల్ టికెట్లు విడుదల

4,12,724 మంది విద్యార్థులు ఫీజు చెల్లించారు. వారిలో ఫస్టియర్ జనరల్ విద్యార్థులు 2,49,032 మందిచ ఒకేషనల్ విద్యార్థులు 16,994 మంది ఉన్నారు. ఇక ఇంటర్ సెకండియర్‌లో జనరల్ పరీక్షలకు 1,34,341 మంది, ఒకేషనల్ విద్యార్థులు 12,357 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరి హాల్‌టికెట్లను వెబ్‌సైట్‌లో ఇంటర్ బోర్డు పొందుపరిచింది. మే నెల 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఇంటర్‌బోర్డు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 892 సెంటర్లు ఏర్పాటు చేసింది.



# అగ్నికి ఆహుతి

మొత్తం 11 వాహనాలు, 01 అగ్నిమాపక రోబో, 17 అగ్నిమాపక అధికారులు, 70 మంది సిబ్బంది మంటలను ఆర్పడంలో మరియు చిక్కుకున్న వారిని రక్షించడంలో పాల్గొన్నారు. మంటలను ఆర్పడానికి మొత్తం 2 గంటలు పట్టిందని ఫైర్ డిపార్ట్మెంట్ తెలిపింది. చిక్కుకున్న వ్యక్తులను రక్షించడానికి, మంటలను ఆర్పడానికి, వ్యాపించకుండా నిరోధించడానికి అధికారులు, సిబ్బంది తీవ్రంగా కృషి చేశామని పేర్కొన్నారు. అడ్వాన్స్‌డ్ ఫైర్ రోబోట్, బ్రోటో స్కైలిఫ్ట్ హైడ్రాలిక్ ప్లాట్‌ఫామ్‌ను ఆపరేషన్లలో ఉపయోగించారు.. అగ్నిప్రమాదానికి గల కారణం తెలియాల్సి ఉంది%ొ% దర్యాప్తు చేస్తున్నాం, దెబ్బతిన్న ఆస్తి విలువ ఇంకా అంచనకు రాలేదని.. తెలంగాణ ఫైట్ డిజాస్టర్ రెస్పాన్స్ టీం వెల్లడించింది.ప్రమాదం జరిగిన బిల్డింగ్‌కు వెళ్లడానికి ఒక సొరంగం నుంచి వెళ్లినట్లుగా ఉంటుంది మార్గం. జీ ప్లస్ 2 బిల్డింగ్‌లో పైకి ఎక్కడానికి మెట్లు చాలా ఇరుకుగా ఉంటాయి. ప్రమాద సమయంలో బాధితులను రక్షించడం రెస్క్యూ టీమ్‌కు చాలెంజింగ్‌గా మారింది. బయటకు చూస్తే నిర్మాణం %+% ప్లస్ 1, కాని లోపల ఉన్నది మాత్రం జీ ప్లస్ 2. ఈ క్రమంలో వేగంగా లోపలకు వెళ్లేందుకు గోడకు రంధ్ర చేశారు ఫైర్ ఫైటర్స్.. ఫైర్ డీజీ నాగిరెడ్డి కూడా ఇదే విషయం స్పష్టం చేశారు. ఇరుకైన మార్గమే జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. ఆదివారం ఉదయం 6.16 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. ఆ మరుసటి నిమిషంలోనే 6.17కి మొగల్‌పుర ఫైర్ ఇంజిన్ సిబ్బంది ప్రమాద స్థలానికి బయలుదేరారు. 6.20 గంటలకు అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు సహాయకచర్యలు చేపట్టారు.రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా ఫైర్ డిపార్ట్‌మెంట్ మొత్తం 11 ఫైరింజన్లతో ఒక రోబోను ఉపయోగించారు. సహాయక చర్యలలో మొత్తం 70 మంది వరకు సిబ్బంది పాల్గొన్నారు. సాధ్యమైనంత వెంటనే మంటలు అదుపులోకి తేవడంతో ప్రమాద తీవ్రత పెరగకుండా చర్యలు తీసుకున్నట్లయింది. ఇంట్లో స్పృహ తప్పి పడిపోయిన వారిని రెస్క్యూ టీమ్ కాపాడి బటయకు తీసుకొచ్చింది. వారిని పలు హాస్పిటల్స్ తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలతో బయటపడగా, మరో 17 మంది మృతిచెందారు. ఈ స్థాయిలో భారీ ప్రమాదం జరగడం అత్యంత బాధాకరం, దురదృష్టకరం. బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని' భట్టి విక్రమార్క తెలిపారు.హైదరాబాద్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



17 మంది ప్రాణాలు బలిగొంది అన్నారు. బయటకే వెళ్లే మార్గం వెడల్పు కూడా ఉంటే ఇంత మంది చనిపోయే వారు కాదమో అన్నారు నాగిరెడ్డి. ప్రమాద సమయంలో బాధితులు తప్పించుకునే మార్గమే లేదన్నారు. అగ్నిప్రమాదం ఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ.5 లక్షలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రులు దామోదర్ రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ చార్మినార్ కు వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ అగ్ని ప్రమాదానికి సంబంధించి ఎప్పటికప్పుడూ సమీక్ష చేస్తున్నారని తెలిపారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సహా పలువురు నేతలు అగ్నిప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదం ఘటనపై భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. షార్ట్ సర్క్యూట్ ద్వారా ఆ బిల్డింగులో అగ్ని ప్రమాదం అగ్నిప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ.2 లక్షల పరిహారం, గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.50 వేలు అందిస్తామని ప్రకటించారు. అగ్ని ప్రమాదంలో 17 మంది మృత్యువాత పడడం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర సంతాపం ప్రకటించారు. అగ్నిప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించి కాపాడాలని,మరణించిన వారి కుటుంబాలకు ఆర్థికసాయం చేసి అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా నిత్యం అప్రమత్తంగా ఉంటూ, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.హైదరాబాద్ ఓల్డ్ సిటీలోని గుల్జార్ హౌస్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన వివరాలు తెలిసి అత్యంత షాక్‌కు, బాధకు గురయ్యారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ విషాద ఘటన చాలా హృదయవిదారకంగా ఉంది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ అగ్నిప్రమాదం త్వరగా అదుపులోకి రావాలని ఆశిస్తూ, ప్రార్థించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని క్షతగాత్రులకు మెరుగైన ఉచిత చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ సంక్షోభ సమయంలో అవసరమైన ఏ సహాయానికైనా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఘటనలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పనిచేస్తారని పేర్కొన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రమాద స్థలం వద్ద సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని కేటీఆర్ సూచించారు. ప్రభుత్వం ఈ అగ్నిప్రమాదానికి కారణాలను లోతుగా విచారించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు కేటీఆర్. బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఓల్డ్ సిటీతో పాటు హైదరాబాద్ నగరంలో అగ్ని భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని, అగ్నిమాపక శాఖ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ విషాద సమయంలో హైదరాబాద్ ప్రజలందరూ ఐక్యంగా నిలిచి, బాధితులకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. పాతబస్తీ లోని గుల్జార్ హౌస్ లో జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాన్ని సందర్శించారు తలసాని శ్రీనివాస్ యాదవ్. ప్రమాదం జరిగిన తీరు, ఘటన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు తలసాని. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. గ్నిప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం ఘటనలో మొదట 8 మంది మృతిచెందారు. చికిత్స పొందుతూ మరో 8 మంది చనిపోగా, మృతుల సంఖ్య 16కి చేరుకుంది. మంటల్లో చిక్కుకున్న కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను పోలీస్, ఫైర్ విభాగం చేపడుతున్న చర్యలను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని పాత బస్తీలో గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులను అడిగి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. స్థానిక కుటుంబాలతో ఫోన్ లో పరామర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. మంటల్లో చిక్కుకున్న వారిని కాపాడుతామని, మెరుగైన వైద్య చికిత్స చేయిస్తామని భరోసా ఇచ్చారు. అగ్నిప్రమాదం సంభవించి ఏకంగా 16 మంది చనిపోవడం బాధాకరం అన్నారు. బాధిత కుటుంబాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి. దగ్గరుండి సహాయక చర్యలు పర్యవేక్షించాలని ఐజీ నాగిరెడ్డిని ఆదేశించారు.

# హైదరాబాద్ ఆతిథ్యానికి సుందరీమణులు ఫిదా

పోస్టర్లపై సంతకాలు చేసి పలు సందేశాలను రాశారు. కమాండ్ కంట్రోల్ కేంద్రంలోని ఆడిటోరియంలో మిస్ వరల్డ్ కంటెస్టర్లకు పోలీస్ శాఖ అమలు చేస్తున్న విధానాలు, వాటి పనితీరుపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం తెలంగాణ పండుగలు, సంస్కృతీ సంప్రదాయాలు కళ్లకు కట్టేలా చేసిన శాస్త్రీయ నృత్యప్రదర్శనలను సుందరీమణులు వీక్షించారు. అలాగే పోలీసు ఆయుధాల ప్రదర్శన, ఆక్టోపస్, గ్రేహౌండ్స్, పోలీస్ జాగిలాల ప్రదర్శనలు, పైప్ బ్యాండ్, అశ్విక దళాలను ఆసక్తిగా పరిశీలించిన అందాల ముద్దుగుమ్మలు సెల్ఫీలు దిగుతూ మురిసిపోయారు. అనంతరం మరో టీమ్ సచివాలయ సందర్శనకు వెళ్లింది.ప్రపంచ అందగత్తెలంతా హైదరాబాద్ నగరం ఆతిథ్యానికి ఫిదా అవుతున్నారు. రాష్ట్రంలో ప్రముఖ సందర్శనీయ ప్రదేశాలన్నింటిని చుట్టేస్తున్న సుందరీమణులు తాజాగా రాష్ట్ర సచివాలయ సందర్శనకు వెళ్లారు. మిస్ వరల్డ్ కంటెస్టెంట్లకు ప్రభుత్వం రెడ్ కార్పెట్ స్వాగతం పలికింది. సుందరాంగులు ఆ ప్రాంతమంతా ఆనందంగా కలియతిరిగారు. అక్కడ ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి నమస్కరించిన సుందరీమణులు ఫొటోలకు పోజులిచ్చారు. సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. వీరి రాక సందర్భంగా తెలంగాణ స్పెషల్ వంటకాలతో రాష్ట్ర ప్రభుత్వం తేనీటి విందు ఏర్పాటు చేసింది. వచ్చిన వారంతా తెలంగాణ వంటకాలు రుచి చూశారు. చివర్లో వెయ్యి డ్రోన్లతో ఏర్పాటు చేసిన డ్రోన్ షోని మిస్ వరల్డ్ కంటిస్టెంట్‌లు ఆసక్తిగా తిలకించారు. ఇందులో డ్రోన్ల ద్వారా తెలంగాణ తల్లి రూపాన్ని ఆవిష్కరించారు. ఈ షోలో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ, రూ.500 గ్యాస్ సిలిండర్, మహాలక్ష్మి లాంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రదర్శించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ ఆకృతుల్లో డ్రోన్లను ప్రదర్శించారు. మువ్వన్నెల జెండా రంగుల్లో, విద్యుత్ దీపకాంతుల్లో రాష్ట్ర సచివాలయం వెలుగులీనింది. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర రావు, చీఫ్ సెక్రటరీ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54 కోట్లు

పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన గత పదేళ్ల ఏలిన %ఎతీం% ప్రభుత్వానికి రాలేదని మంత్రి పొంగులేటి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. తద్వారా ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో 10 చెరువులకు సాగునీరుకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే ఆలోచనతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేసుకున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. గత ఏడాది మున్నేరు వాగు పొంగడం ద్వారా ఖమ్మం జిల్లాలో వరదలు సంభవించాయని తెలిసిందే.

## ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించి మరో వీడియో విడుదల

భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఉగ్ర స్థావరాలను గుర్తించి అంతం చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్‌లో.. 9 ఉగ్ర శిబిరాలు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటనలో వంద మంది ఉగ్రవాదులు అంతమయ్యారని భారత సైన్యం ప్రకటించింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 , పాక్‌లో 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం అయ్యాయి. భారత్ దాడులు చేస్తుందన్న భయంతో పాక్‌లోని ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయి.తాజాగా భారత సైన్యం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించిన మరొక వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో, ఆర్మీ సైనికులు ఉగ్రవాద స్థావరాలను పూర్తిగా నాశనం చేస్తున్నట్లు కనిపిస్తోంది. భారత సైన్యం ఈ వీడియోను షేర్ చేసి ఇలా రాసింది %-% 'ప్రణాళిక రూపొందించి, శిక్షణ ఇచ్చి, చర్య తీసుకున్నాం.. న్యాయం జరిగింది." ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ దశాబ్దాలుగా నేర్చుకుని ఒక గుణపాఠం అని భారత సైన్యం పేర్కొంది.

## హైదరాబాద్‌లో భారీ పేలుళ్లకు కుట్ర

విజయనగరానికి చెందిన సిరాజ్, హైదరాబాద్‌కు చెందిన సమీర్ కలిసి హైదరాబాద్ నగరంలో భారీ పేలుళ్లకు ప్లాన్ చేశారు. ఇందు కోసం విజయనగరంలో సిరాజ్ పేలుడు పదార్థాలు కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. సౌదీ అరేబియా నుంచి సిరాజ్, సమీర్‌లకు ఐసిస్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలంగాణ కౌంటర్ ఇంటలిజెన్స్ అధికారులు గుర్తించారు. వీరి నుంచి భారీగా ఆయుధాలతోపాటు కీలక సమాచారాన్ని రాబట్టు తెలుస్తోంది. ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలంగాణ పోలీసులు తెలిపారు.

## హైదరాబాద్ వేదికగా త్వరలో అంతర్జాతీయ భాగవత సదస్సు

### చిన్నజీయర్‌స్వామి కీలక ప్రకటన

హైదరాబాద్ వేదికగా త్వరలో అంతర్జాతీయ భాగవత సదస్సును నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి తెలిపారు. భగవాన్ శ్రీ కృష్ణ తత్వాన్ని అంతర్జాతీయంగా



ప్రచారం చేసేందుకు ఈ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందని.. అందుకు మనమంతా సిద్ధం కావాలని చిన్న జీయర్ స్వామి పిలుపునిచ్చారు. హైదరాబాద్ తెల్లాపూర్ మై హోం త్రిదశ ప్రాంగణంలో కొలువై ఉన్న రుక్మిణి సత్యభామ సమేత శ్రీ మోహన కృష్ణ స్వామి కళ్యాణోత్సవానికి చిన్న జీయర్ స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ.. భగవంతుడి ఆగమనం తర్వాత తెల్లాపూర్ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మోహన కృష్ణుడి అనుగ్రహంతో రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ మోహన కృష్ణ ద్వితీయ వార్షికోత్సవం చాలా వైభవంగా జరుగుతుండడం సంతోషంగా ఉందని చెప్పారు.

మై హోం గ్రూప్ చైర్మన్ డాక్టర్ రామేశ్వర రావు కోరిక మేరకు త్వరలో అంతర్జాతీయ భాగవత సదస్సును మై హోం త్రిదశ ఆలయ ప్రాంగణంలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి పేర్కొన్నారు. తమ హక్కును ఎప్పుడు కోల్పోరాదని, దాన్ని సాధించుకునేందుకు నిరంతరం పోరాటం చేయాల్సిందేనని ఇదే భగవంతుడు శ్రీ కృష్ణుడు లోకానికి చెప్పిన తత్వం అని చిన్న జీయర్ స్వామి చెప్పారు. తీవ్రవాదులను అంతమొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న కఠినమైన నిర్ణయం ఎంతో అభినందనీయమని త్రిదండి చిన్న జీయర్ స్వామి అన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడితే కఠిన చర్యలు



**– ప్రతి ఒక్కరూ చట్టాన్ని పరిరక్షించాల్సిందే – జిల్లా పోలీసు శాఖ తెలపబడిన పలు అంశాలు పాటించాలి**
**– ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు – జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ హెచ్చరిక**

**ఆదిలాబాద్ బ్యూరో మే 18, (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ చట్టాన్ని పరిరక్షించాల్సిందేనని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ హెచ్చరించారు. ఈ మేరకు ప్రజలు, గ్రామీణ ప్రాంతాలలో ఇతర ప్రాంతాలలో చట్ట వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడ కుండా, పాటించాల్సిన నిబం ధనలు సూచిస్తూ జిల్లా ఎస్పీ అన్ని పోలీస్ స్టేషన్ లకు ఒక సర్కులర్ జారి చేశారు. వాటిని ఏమాత్రం ఉల్లంఘించవద్దని హెచ్చరిక జారీ చేశారు. కత్తులతో, తల్వార్లతో, ఆయుధాలతో, మారణాయుధాలతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయరాదని, కత్తులతో ప్ర జలను డబ్బులు వసూలుకు ప్రయత్నించ రాదని పేర్కొన్నా రు. ఉల్లంఘించినవారు చట్టం దృష్టి నుండి తప్పించుకోలేరని, ఫిర్యాదులను స్వీకరించి కటక టాల పాలు అవుతారని హెచ్చ రించారు.రౌడీలు ప్రజల వద్ద, అమాయకుల వద్ద రౌడీయిజం చేస్తూ బెదిరింపులకు పాల్పడ రాదని, రౌడీయిజం చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడుతూ, రౌడీషీట్లు, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేసి జిల్లా పో లీస్ శాఖ పర్యవేక్షించడం జరు గుతుందని పేర్కొన్నారు. వీడీ సీలు గ్రామ అభివృద్ధి పేరుతో చట్ట వ్యతిరేకంగా వసూళ్లకు పాల్పడరాదని, గ్రామంలో బెల్ట్ షాపులు, కల్లు కాంపౌండ్లకు అనధికారికంగా అనుమతులు ఇవ్వరాదని, ఇసుక ట్రాక్టర్ల వద్ద వసూళ్లకు పాల్పడరాదని, అన ధికారికంగా అనుమతులు ఇ చ్చి చట్ట వ్యతిరేకంగా వ్యవహ రించిన వారిపై వీడిసి సభ్యు లపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ముఖ్యంగా మైనర్లు వాహనాలను నడప రాదని, మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలు గురి అవు తున్న, ప్రమాదాలకు కారణమ వుతున్న వారిపై ప్రత్యేక డ్రైవ్ లను ఏర్పాటు చేసి క్రమబద్ధీ కరించడం జరుగుతుందని, మై నర్లకు వాహనాలు ఇచ్చిన తల్లి దండ్రులపై కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోబడతాయని అన్నారు.దాబా నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాబాల లో మద్యం సేవించడం,మద్యం అమ్మకాలు చేయడం చేయకూ డదని, వాహనాలను పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉండేలా చూసుకోవాలని, రోడ్డుపై వాహ నాలు నిలిపి ప్రమాదాలకు కా రణం కాకుండా చూడాలని అన్నారు.గంజాయిని సేవించ డం, వ్యాపారం చేయడం, పం డించడం లాంటివి పూర్తిగా మానేయాలని, గంజాయి కు టుంబాలను నాశనం చేస్తుం దని గ్రహించాలని సూచించా రు. మాదక ద్రవ్యాలను విని యోగించిన వారిపై కూడా కేసు లు నమోదు చేయడం జరుగు తుందని అన్నారు.సామాజిక సంఘాల పేరుతో దోపిడీకి య త్నించరాదని, పశువులు తర లిస్తున్న వాహనాలను అనధి కారికంగా ఆపడం, వారి వద్ద వసూళ్లకు పాల్పడరాదని అన్నారు. మితిమీరిన రౌడీయి జం వసూళ్లకు బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్య లు తీసుకోబడతాయని తెలి పారు. రాత్రి 10:30 గంటల త ర్వాత అత్యవసరాలు తప్ప, వ్యాపార సముదాయాలను మూసివేయాలని, రాత్రి 11 గం టల తర్వాత అనవసరంగా రో డ్లపై తిరగరాదని, హోటల్లు టీ షాప్ ల వద్ద అనవసరంగా కూ ర్చోకూడదని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోబడతాయని హెచ్చరిం చారు. అధిక శబ్దం వచ్చే సైలె న్సర్లను వాహనాలకు బిగించి నడపరాదని, వాహన కంపెనీ లు ఇచ్చిన సైలెన్సర్లను మాత్ర మే వాడేలా చూసుకోవాలని, సూచించారు. అధిక వడ్డీ పేరు తో ప్రజల భూములను, ఆస్తు లను తమ పేరుపై రాయించు కోవడం, లాక్కోవడం చేయరా దని, ప్రభుత్వ భూములను, మున్సిపాలిటీ భూములను ఆక్రమించడం లాంటివి చేయ రాదని, అక్రమ పద్ధతిలో ప్రభు త్వ మున్సిపాలిటీ భూములకు పత్రాలను సృష్టించడం చట్టరీ త్యా నేరం అని, జిల్లా పోలీసు యంత్రాంగం అలాంటి వారిపై కఠిన చర్యలతో నియంత్రించ డం జరుగుతుందని తెలిపారు. పబ్లిక్ స్థలాలలో, రోడ్లపై ఓపెన్ డ్రింకింగ్, వాహనాలతో రాష్ డ్రైవింగ్, మద్యం సేవిస్తూ సోష ల్ మీడియాలో పోస్టులు పెట్ట డం లాంటివి చేయరాదని, ము ఖ్యంగా రాత్రి సమయాలలో ప్ర త్యేకంగా గస్తీ నిర్వహిస్తూ, ప ర్యవేక్షిస్తూ వాటిని అరికట్టడం జరుగుతుందని అన్నారు. రోడ్ల పై పశువులను నిర్లక్ష్యంగా య జమానులు వదిలేయరాదని, పశువుల వల్ల ప్రమాదాలు జరి గి ప్రాణనష్టం, ఆస్తి నష్టం సం భవిస్తుందని, నిర్లక్ష్యంగా వ్యవ హరించిన యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబ డతాయని అన్నారు.పబ్లిక్ స్థ లాలలో మున్సిపల్ శాఖ అను మతి లేకుండా ఫ్లెక్సీలను పెట్ట రాదని, ప్రమాదాలకు కారణ మయ్యే ఫ్లెక్సీలు నిర్దేశిత ప్రదే శంలో శాఖ అనుమతి నిమి త్తం నియమ నిబంధనలకు లో బడి ఏర్పాటు చేయాలని, ని బంధనలు ఉల్లంఘించిన వారి పై న్యాయస్థానం ఒక సంవత్స రం వరకు జైలు శిక్ష, ఐదువేల జరిమానా విధించగలదని తెలిపారు.ఈ నిబంధనలు ఎ వరైనా అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్ర కారం తగు చర్యలు తీసుకోవ డానికి ఆదిలాబాద్ జిల్లా లోని ఉట్నూర్, ఆదిలాబాద్ సబ్ డి విజనల్ పోలీసు అధికారుల కు, ఎస్ హెచ్ ఓ లకు, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. ప్రజలందరూ సం బంధిత పోలీసు అధికారులు సూచించిన నిబంధనలు పా టించి, సహ కరించగలరని కోరారు.

## స్పందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఈమెకి ఇందిరమ్మ -ఇల్లు ఇస్తున్నాం



**ఖానాపూర్ మే 18 (ప్రజా జ్యోతి) :** ఈమెకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వరా అన్న వార్త ప్రజా జ్యోతిలో ఆదివారం వెలువడింది అయితే సమస్యలకు స్పందించడంలో ముందు వరుసలో ఉంటున్న ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఈమెకు ఇల్లు ఇస్తున్నామని ఇదివరకే ఎంపీడీవోతో మాట్లాడి ఇల్లు ఖరారు చేసామని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లలో అవినీతికి తావు లేకుండా అరుహులకే ఇల్లు ఇస్తామని పలుమార్లు సభలు సమావేశాల్లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడించింది పాఠకులకు విధితమే మొదటి ప్రాధాన్యతగా ఇల్లు లేని పూరి గుడిసెల్లో నివాసముంటున్న వారికే పార్టీల కతీతంగా కేటాయిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి హాజరైన గజానంద్ నాయక్ ఆర్థిక సాయం అందజేత



**నార్నూర్ మే 18(ప్రజా జ్యోతి) :** తల్లిదండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ, నార్నూర్ మండల కేంద్రానికి చెందిన పాపయ్య మంజుల బాయిల మనుమరాలు యొక్క త్రిరత్న బుద్ధ విహార్ లో జరిగిన వివాహానికి సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు జ?5000ఐదు వేల రూపాయలు) ఆర్థిక చేయూతను అందించారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హేమలత బిరుజు లాల్, ఇంచార్జ్ చైర్మన్ సురేష్ కాంతారావు, లోఖండే కేశవ్ రావ్,బిజెపి జిల్లా కార్యదర్శి చాలూర్కర్ ప్రకాష్, చంద్రశేఖర్ లోఖండే, విజయ్ కేశవ్, సునీల్, యూత్ అధ్యక్షుడు శివ రూపే, సురేందర్ అన్నా భావు సాఠె కమిటీ అధ్యక్షుడు కోర్రం మహేందర్, మస్కె కేశవ్ మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను గిరిజనుల సంక్షే మానికి వెచ్చించాలి

**– ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 18, (ప్రజా జ్యోతి) :** గిరిజనుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ని ధులను వారికి వెచ్చించాలని అదిలాబద్ పార్లమెంట్ సభ్యు లు గోడం నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన హైదరాబాదులోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం తె లంగాణ ప్రభుత్వానికి ఇటీవ ల?300 కోట్లు విడుదల చేసిం దని, వాటిని గిరిజనుల సంక్షే మానికి వెచ్చించాలని ఆదిలా బాద్ పార్లమెంటు సభ్యులు గో డం నగేష్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసి న 300 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం 5 నుండి 6 నెలలు గడిచినా, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను విడు దల చేయలేదని అన్నారు. ఈ జాప్యం తీవ్ర ఆందోళనలను కలిగిస్తుందని, ఇతర పనులకు వాడుకునేందుకు ప్రయత్నిస్తోం దని పేర్కొన్నారు. రాష్ట్రప్రభు త్వం గిరిజనుల అవసరాలను నిర్లక్ష్యం చేస్తోందని, అలాగే ని ధులను తన సొంత ప్రయోజ నం కోసం ఉపయోగిస్తోందని నేను బలంగా నమ్ముతున్నాను అని అన్నారు. తెలంగాణ ప్ర భుత్వం సోమవారం నాటికి ?300 కోట్లను ఆలస్యం చేయ కుండా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాను అని అ న్నారు. ఈ నిధులను కేంద్రం బడ్జెట్ లో గిరిజన సంక్షేమం కోసం ప్రత్యేకంగా మంజూరు చేసిందని, దానిని ఆ ప్రయోజ నం కోసము మాత్రమే ఉప యోగించాలని అన్నారు.

## అన్నం పరబ్రహ్మా స్వరూపం అన్నిదాలకంటే- అన్నదానం గొప్పది








**బెల్లంపల్లి, మే 18(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణం ఆదివారం రోజున కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడిఎన్జిఒ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరో... ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణం లో 327వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈరోజు ఇప్పలపల్లి ద్రితి శార్వాని పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మ-నాన్న : ప్రేమ్ చందర్-భార్గవి శ్రీ శార్వాని కూచిపూడి నృత్యాలయం సీసీసీ నస్పూర్ వారి పూర్తి సహకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు, దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 327వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిం దన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,అమూల్య,దోమల సాయిశృతి, యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కేశబోయిన శ్రీనివాస్, చింతకుంట్ల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఈ విద్యా సంవత్సరంలోనైనా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**ఖానాపూర్ మే 18(ప్రజా జ్యోతి) :** గత దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఈ విద్యా సంవత్సరంలోనైనా ఏర్పాటు చేయాలని ఖానాపూర్ వాసులు కోరుతున్నారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంశం కలగానే మిగిలిందని పట్టణంలో ప్రైవేటు డిగ్రీ కళాశాలలు ఇప్పటికే మూడు ఏర్పడ్డాయి ప్రభుత్వ కళాశాల ఏర్పాటు మాత్రం అటుకెక్కింది గత దశాబ్దాలుగా పార్టీలకతీతంగా గల నాయకుల నిర్లక్ష్యం అప్పటి ప్రభుత్వాల అధికార ప్రజా ప్రతినిధులు అశ్రద్ధ వల్లే కళాశాల ఇప్పటికే కలగానే మిగిలిందని స్థానికులు వాపోతున్నారు డిగ్రీ కళాశాల సాధన సమితి ఏర్పాటు చేసిన ఫలితం శూన్యం అయితే డిగ్రీ కళాశాల ప్రభుత్వపరంగా మంజూరు అయిందని స్థలాన్ని సూచించడం లేదని అధికార పార్టీకి చెందిన నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు కళాశాల ఏర్పాటుకు అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులే పట్టించుకోకపోతే ఏ సాధన సమితులు ఏం పని చేస్తాయని పట్టణవాసులు వ్యాఖ్యానిస్తున్నారు నిజంగా కళాశాల ఏర్పాటుకు మంజూరి అయినట్లయితే అధికారంలో ఉన్న నాయకులు స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించి కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం పెద్ద పనేమీ కాదని దీనికి స్థానిక నాయకులు నిర్లక్ష్యమే స్థానికుల ఆటంకమని ప్రజలు ఆరోపిస్తున్నారు స్థానికంగా గల పెద్దగిర్ని మార్కెట్ కమిటీ కార్యాలయానికి సమీపంలో గల భూమి వివాదంలో ఉండి అది రెవెన్యూ శాఖకి న్యాయస్థానం ద్వారా ఎకరం పాటు ఆధీనంలో ఉందని స్థానిక నాయకులకు తెలిసిన దాన్ని చట్టపరంగాఅధీనం చేసుకోవడంలో విఫలమయ్యారు ప్రస్తుతం విద్యాపరంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇక్కడ అనివార్యమయింది కొమరం భీమ్ చౌరస్తాలో డబుల్ బెడ్ రూమ్ లతోపాటు ఇతర కార్యాలయాలకు కుల సంఘాలకు మతాలకు భూమిని కేటాయించినట్లు తెలిసింది అయితే డిగ్రీ కళాశాలకు ఎందుకు కేటాయించలేదని దీనికి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల్లో నాయకత్వం వహిస్తున్నస్థానిక నాయకులు డిగ్రీ కళాశాల ఊసెత్తాక పోవడం శోచనీయమని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు ఇప్పటికైనా డిగ్రీ కళాశాల ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసి నిరుపేర విద్యార్థులను ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**బెల్లంపల్లి, మే 18(ప్రజాజ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. తాండూర్ మండలంలోని బోయపల్లి నుంచి రేపల్లెవాడ వరకు ఉన్న బ్లాక్ హేల్సును శనివారం రాత్రి జాతీయ రహదారి అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రమాదాల నివారణ కోసం అదేవిధంగా వాహనాల వేగాన్ని తగ్గించడం కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను, రోడ్డు మధ్యలో లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు పేర్కొన్నారు.

## స్థానిక పదవుల రేసులో కాంగ్రెస్ పార్టీ నాయకులు

**– ప్రజాక్షేత్రంలో ఉన్న వారికి పదవులు ఇస్తాం అంటున్న పరిశీలకులు**

**ఖానాపూర్ మే 18(ప్రజాజ్యోతి) :** గత 30 సంవత్సరాలుగా ఖానాపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న అధికారంలోకి రాక వివిధ పదవులపై ఆశావాహులుగా మిగిలిన వారికి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా పదలపై ఆశావాహుల ఆసక్తి పెరిగింది ఇప్పటికే మార్కెట్ కమిటీ పదవులు పూర్తికాగా మిగతా స్థానిక సంస్థల ఎన్నికలలోపు పట్టణ గ్రామ మండల బ్లాక్ స్థాయి స్థాయిలో అధ్యక్ష కార్యదర్శులతో పాటు వివిధ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లతోపాటు రైతు యువజన ఎన్ ఎస్ యు ఐ పార్టీ పదవులు పొందడానికి ఆశావాహులు ఖానాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాల్లో అధిక సంఖ్యలో పోటీ పడుతున్నారు అయితే పదులపైనే కాంక్ష కాకుండా ప్రజలకు దగ్గరగా ఉండి సమస్యలు తీర్చే వారికి పదవులు ఇస్తున్నట్లు పార్టీ పరిశీలకులు బాహాటంగా ఇటీవల జరిగిన సమావేశంలో తేల్చి చెప్పారు ఒక్కో పదవికి ఐదుగురు చొప్పున పేర్లను నమోదు చేసుకొని ప్రజలకు దగ్గర అయిన వారినిఆయా ప్రాంతాల్లో ప్రజల సమక్షంలోనే పదవులు ఇస్తామని అన్నారు దీంతో ఖానాపూర్ నియోజకవర్గాల్లోని గ్రామాలతో పాటు పట్టణ మండల స్థాయిలో బ్లాక్ అధ్యక్షతన పోటీ ఆశావాహులు ప్రజల్లోకి వెళ్లి పదవు సాధించాలన్న దృక్పథంతో తమ తమ సామాజిక వర్గాలతో పదవులు పొందేలా కసరత్తు ప్రారంభించారు రానున్న రోజుల్లో అధిష్టానంతో పాటు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మొదటినుంచి చెప్పిన తీరులోనే నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారన్న తీరులో ఎవరికి పదవులు రానున్నాయో వేచి చూడాల్సిందే

## మితి మీరు తున్న అటవీ అధి కారుల ఆగడాలు

**– తాగునీటి కోసం తవ్వుకున్న బోరుబావిని ధ్వంసం చేసిన అటవీ ఉద్యోగులు**
**– బండ రాళ్లు, మట్టి వేసి బోరు బావిని పూడ్చివేసిన ఫారెస్ట్ అధికారులు**
**– వారిని వెంటనే ఉద్యోగం నుండి తొలగించి చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలి**
**– తుడుం దెబ్బ నాయకుల డిమాండ్**



**ఆదిలాబాద్ బ్యూరో మే 18, (ప్రజా జ్యోతి) :** అటవీ శాఖ అధికారులు ఉద్యోగుల ఆగడాలు మితిమీరుతున్నాయని వారి ఆగడాలను వెంటనే నిలిపివేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తుడుం దెబ్బ నాయకులు హెచ్చరించారు అటవీ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసి గిరిజనులు వేసవి కాలంలో తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో తలా కొన్ని జమ చేసి స్వంత ఖర్చులతో తవ్వుకున్న బోరు బావి లోరాళ్లు, మట్టి వేసి పూ డ్చివేశారని ఆరోపించారు. నీటి ఎద్దడి నీ నివారించ చేతగాని అధికారులు, అటవీ ప్రాంతం లో ఉన్న ఆదివాసి గిరిజనుల ను తాగు నీటితో అలమటిం చేలా కుట్రలు చేస్తున్నారని చేస్తున్నారని పేర్కొన్నారు. అటవీ ప్రాంతం నుండి ఆది వాసి గిరిజనులను వెళ్ళగొట్ట దానికి ఇది ఒక కుట్రలో భాగ మేనని అన్నారు. ఆదివారం అదిలాబాద్ రూరల్ తుడుం దెబ్బ మండలం కమిటీ ఆధ్వ ర్యంలో సాలెగూడ గ్రామాన్ని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ సంద ర్శించారు.ఈ సందర్భంగా గోడం గణేష్ మాట్లాడుతూ సాలెగూడా గ్రామ ఆదివాసిలు త్రాగునీటి కోసం అనేక ఇబ్బం దులు పడుతుంటే ప్రభుత్వం ఒక బోరుబావిని మంజూరు చే యడం జరిగిందని, 40, పిట్లకే నీళ్లు పడ్డాయి. అయితే వారం 15 రోజులుగా ఆదివాసీలు పె ర్సపెన్ కార్యక్రమంలో బిజీ బిజీగా ఉండటం మూలంగా ఆదివాసీలు లేని సమయంలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఆది వాసీలు వేసుకున్న బోరుబావి ని ఫారెస్ట్ అధికారులు దౌర్జ న్యం గా బండలు రాళ్లు వేసి బోర్ బావిని పూర్తిగా ధ్వంసం చేసి మూసి వేశారని. గిరిజన లు వేసిన బోరు అది ఫారెస్ట్ ఏరియా కింద రాదు అయినా గాని ఫారెస్ట్ అధికారులు వాళ్ల వంకర బుద్ధితో ఇది అడవి ప్రాంతంగా భావించి అమాయ కమైన ఆదివాసులకు నీరంద కుండా కుట్రలు పన్ని ఇలాంటి దుష్ట చర్యలకు పాల్పడుతూ తాను చేసిందే నిజమంటూ అమాయక ఆదివాసులను బెదిరించి వారు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోరు బావి రోడ్డు పక్కన ఉండడం ఆ బోరు బావికి పుష్కలంగా నీరు పడ డం వల్ల ఆదివాసులు ఆనం దంలో ఉన్న కొన్ని రోజులు కూ డా ఆనందాన్ని ఉంచలేకపో యారని అన్నారు. కావున బో రుబావిని బండరాళ్లతో పూ డ్చివేసి న ఫారెస్ట్ అధికారుల ను వెంటనే ఉద్యోగం నుండి తొలగించి వారి పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఆదివాసుల కోసం ప్రత్యేకమైన బోరు బావి వేసి వారికి కులాయిల ద్వారా నీరు అందే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదివాసి హక్కుల పో రాట సమితి తుడుం దెబ్బ రా ష్ట్ర, జిల్లా కమిటీ ల తరపున డిమాండ్ చేశారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బరాష్ట్ర కార్యని ర్వాహణ అధ్యక్షుడు గోడం గణేష్ తో పాటు వేట్టి మనోజ్ తుడుందేబ్బ జీల్లా ప్రదాన కా ర్యదర్శి , సలాం వరుణ్ ఆది వాసి విద్యార్థి సంఘం జి ల్లా ప్రధాన కార్యదర్శి, ఆత్రంగణ ప తి,డివిజన్ ఉపాధ్యక్షులు మె స్రం కేశవ్ ,అదిలాబాద్ రూరర్ మండల అధ్యక్షులు మర్సుకో ల భారత్ డివిజన్ ఉపాధ్యక్షు లు, ఉయిక దినేశ్ ప్రచార కా ర్యదర్శి పుస్నక రామే, సలహా దారులు కుడమేత జంగుమా జీ సర్పంచ్ మల్కాపూర్,ఆది వాసి సలహాదారులు మర్సుకో ల అమృత్, ఉప సార్మెడి సాలె వాడ గ్రామ నివాసి, సుంగు లక్కెరావు, గ్రామప్రజలు ఆది వాసీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ, నితీష్ కుమార్ దిష్టిబొమ్మల దహనం



**బెల్లంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి) :** బీహార్ రాష్ట్రంలో అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ని కలవనీయకుండా చేసినందుకు నిరసనగా ఆదివారం కాసిపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రాకేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. రాహుల్ గాంధీ పై అక్రమ కేసులు ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని ఆరోపించారు.

## విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**జైనూర్, మే 18 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని రావుజీగూడ పంచాయతీలో గల పోలాస గ్రామానికి చెందిన ఆడే ప్రేమ్ సింగ్ అనే గిరిజనరైతు ఆవు గ్రామ శివారులో ఉన్న ఎయిర్టెల్ టవర్ డి టి ఆర్ స్తంభానికి తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు బాధిత గిరిజన రైతు ఆడే ప్రేమ్ సింగ్ గ్రామస్తులు తెలిపారు. ఆవు మృతితో 50 వేల పైగా విలువ చేసే ఆవును కోల్పోయానని బాధిత గిరిజన రైతు ఆడే ప్రేమ్ సింగ్ తెలిపారు. ఎయిర్టెల్ టవర్ కు సరఫరా హెర్థింగ్ స్తంభానికి తగిలి మృతి చెందిందని ఎయిర్టెల్ కంపెనీ యజమాన్యం ద్వారా తగు సహా యం మంజూరు చేయించేలా అధికారులు తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**మందమర్రి, మే 18 (ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణంలోని విద్యానగర్ శివారులో ఆదివారం పేకాట ఆడుతున్నా వ్యక్తులను పట్టణ ఎస్సై రాజశేఖర్ పోలీస్ బృందంతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ తమకు అందిన రహస్య సమాచారం పై అధికారుల ఆదేశాలతో తన బృందంతో కలిసి పేకాట స్థావరం పై దాడి చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులలో నలుగురు వ్యక్తులని అదుపులోకి తీసుకోగా ముగ్గురు వ్యక్తులు పారిపోయినట్లు తెలిపారు. అదుపులో ఉన్న నలుగురీ నుండి 15,150/- రూపాయలు, నాకు మొబైల్ ఫోన్స్ అలాగే నాలుగు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాల పై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు రాజశేఖర్ తెలిపారు. ఎస్సై వెంట ఏఎస్ఐ మిలింద్ కుమార్, పిసి గోపాల్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, రవి తదితరులు ఉన్నారు.

## 5 గురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**– రూరల్ సీఐ కె ఫణిదర్**
**– పేకాట ముక్కలు, రూ 19,21 0/- నగదు, ఐదు మొబైల్ ఫోన్‌లు, రెండు బైక్‌లు స్వాధీనం**
**– తలమడుగు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**



**ఆదిలాబాద్ బ్యూరో మే 18, (ప్రజా జ్యోతి) :** ఆసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ ఆదేశాల మేరకు ఆదివారం తలమడుగు పోలీస్ స్టేషన్ ప రిధిలోని కజ్జర్ల శివారులో ఐదు గురు పేకాట ఆడుతుండగా పో లీసులు దాడి చేసి పట్టు కున్నా రు. సంఘటన స్థలంలోనే పేకా ట రాయుళ్లు పట్టుబడ్డారని ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్ తెలిపారు. వారి వద్ద నుండి పేకాట ముక్కలు, దా దాపు రూ 19,210/- నగదు ఐదు మొబైల్ ఫోన్లు, రెండు బైక్ లు స్వాధీనం చేసుకొని తలమడుగు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరి గిందని తెలిపారు. పేకాట ఆ డుతూ పట్టు బడిన వారిలో ఆదిలాబాద్ కు చెందిన వడ్లగ ట్టు మనోహర్,రేవు రవిప్రసాద్, కళ్లెం శ్రీధర్, నిర్మల్ కు చెందిన మేక సాయి కుమార్, కజ్జర్ల చెందిన అశోక్ రెడ్డి లని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

## ఘనంగా సతీష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కడెం,మే 18 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొద్దుటూరి సతీష్ రెడ్డి జన్మ దిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ జి ల్లా కిసాన్ అధ్యక్షుడు బరుప టి రమేష్ వర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మార్కె ట్ కమిటీ చైర్మన్ పడిగెల భూ షణ్ తో కలిసి కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ లో స్థానిక రోగులకు పండ్లు పం పిణి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాద గిరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వాజిద్ ఖాన్, బబ్లు, తోట్ల ధర్మ య్య, జక్కుల వెంకటి, శేఖర్, రాజన్న, వేణు తదితరులు పా ల్గొన్నారు.

# యువత విచక్షణతో నే ప్రగతి

– దురలవాట్లు వీడక పోతే అధోగతి

– పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత "మాచన" సూచన



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి): యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటేనే భవిత ఉన్నతంగా ఉంటుందని,తద్వారా ప్రగతి ఉన్నతి సాధ్యం అని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్, పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత 18 ఏళ్లకే ఓటు వేయాలి అని కాస్తో..కూస్తో.. ఆలోచించి వేస్తున్నట్టే..జీవితంలో దురలవాట్లు ఎటు దారి తీస్తాయో అని కూడా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ సూచించారు విద్యార్థి దశలో తెలిసో,తెలియకో పొగాకు ఉత్పత్తుల కు, దురలవాట్లకు ఆకర్షితులై ఆ తర్వాత జీవితాంతం సిగరెట్, బీడి గుట్కా ల వ్యసనానికి బానిసలు అవుతున్నారని రఘునందన్ అవేదన వ్యక్తం చేశారు. స్నేహితుల సాయం తో.. వారి సలహా తో జీవితం లో బాగు పడేలా..గొప్ప గొప్ప ఆలోచన కు బీజం పడాలే తప్ప..వ్యసనాలకు బానిసలు అయ్యేలా దోస్త్ లు తమ స్నేహితుల ను రెచ్చగొట్టవద్దని రఘునందన్ హితవు చెప్పారు. ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని "మా స్నేహితుడు మంచి స్థితి లో ఉన్నాడు"అని గర్వపడేలా జీవితాలను తీర్చి దిద్దుకోవాలి అని రఘునందన్ యువత కు దిశ నిర్దేశం చేశారు.రఘునందన్ సమాజ హిత కృషి అసాధారణ మైనదని అటు ఉద్యోగం చేస్తూ..ఇటు సమాజ హితం కోసం పాటు పాడటం అభినందనీయం అని మఖ్తల్ కు చెందిన రాకేష్ అన్నారు. రఘునందన్ సేవలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు రావాలని కోరుతూ.. మఖ్తల్ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసాక శాలువ తో సత్కరించారు.

# పుట్టిన గడ్డ కల్వకుర్తి అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలి

– మాజీ జెడ్పిటిసి డాక్టర్ దాప్యా విజితా రెడ్డి



కల్వకుర్తి, మే 18 (ప్రజా జ్యోతి): కల్వకుర్తి ప్రాంతానికి ఇద్దరు ఎమ్మెల్యేలేమని చెప్పుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిలో మాత్రం ఒక్కరు కూడా ఎమ్మెల్యేగా లేనట్టుగా మాజీ జెడ్పిటిసి విజిత రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అమ్రాబాద్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలో పర్యటిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తి ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకసారి ఆలోచన చేసుకోవాలన్న మాజీ జెడ్పిటిసి అన్నారు 19న అచ్చంపేట మండలంలోని అమ్రాబాద్ మండలంతో పాటు తన సొంత గ్రామమైన కొండారెడ్డిపలి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఏం చేశారో తెలియజేయాలి అన్నారు. ఇదే ప్రాంతానికి చెందిన జైపాల్ రెడ్డి విగ్రహావిష్కరణకు వచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్వకుర్తిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పి మాట తప్పారు. జన్మనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కొడంగల్ తో పాటు సమానంగా అభివృద్ధి పనులు చేపట్టాలి అన్నారు. కొడంగల్ తో పాటు కల్వకుర్తి ప్రాంతాన్ని కూడా ఒక మెడికల్ కాలేజ్, ఒక ఇంజనీరింగ్ కాలేజీ ని కూడా మంజూరు చేయాలి అదేవిధంగా వెల్దండ మండలానికి ఒక డిగ్రీ కాలేజ్ మంజూరు చేయాలి అన్నారు. తల్లి రుణం తీర్చుకోవడానికి అందరికీ అవకాశం రాదు ఈ గడ్డపై పుట్టిన ప్రాంత వాసిగా మీకు ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చింది కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆకలి చావుల జిల్లాగా వలసల జిల్లాగా ఉన్నటువంటి పాలమూరు జిల్లాను తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్ జిల్లాకు ఆదర్శంగా మార్చడానికి మీకు అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రాంత వాసుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అభివృద్ధి చేసి రుణం తీర్చుకోండి అని అన్నారు అదేవిధంగా జన్మనిచ్చిన ప్రాంతానికి మీరిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మీ రాకతో ఏదైనా ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే,పెద్ద సంఖ్యలో ఉద్యమం చేస్తాం

– మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి



కల్వకుర్తి మే 18 (ప్రజా జ్యోతి): రోడ్డు నిర్మాణం చేపట్టకుంటే ప్రజల అందరితో కలిసి పెద్ద ఉద్యమం చేస్తామని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి అన్నారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలానికి చెందిన మాధారం గ్రామం నుండి రాచాలపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ రాచాలపల్లి గేట్ వద్ద బీజేపీ నాయకులు నరేందర్ గౌడ్ చేపట్టిన నిరాహార దీక్ష కు మద్దతు గా రెండవ రోజు మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రధాన రహదారిగా, ఊర్కొండ మండల ప్రజలకు, జిల్లా కేంద్రానికి ప్రధాన రహదారిగా ఉన్న మాధారం, రాచాలపల్లి రోడ్డును అభివృద్ధి చేయాలని, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. శంకుస్థాపన చేసి నేటికీ ఎలాంటి పనులు ప్రారంభించక పోవడం పై ఆచారి మండిపడ్డారు. ప్రభుత్వం యంత్రాంగం అప్రమత్తమై రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకుంటే బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో ఉద్యమం చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గ ప్రసాద్,నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, బీజేపీ యువ నాయకులు దివాకర్ గౌడ్, ప్రశాంత్ గ్రామస్తులు ఉజంపులు, సత్యనారి, నాగయ్య గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే





కల్వకుర్తి మే 18 (ప్రజా జ్యోతి): కల్వకుర్తి మండల పరిధిలోని యంగంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు.మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మృతికి సంతాపం తెలిపి,మృతదేహం పైన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,అండగా ఉంటామని అన్నారు.వారితో పాటు పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్ మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్ సురేందర్ రెడ్డి,వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వాసవి క్లబ్‌ల అధ్యక్షులకు ఘన సన్మానం



కల్వకుర్తి,మే 18 (ప్రజా జ్యోతి): వాసవి క్లబ్ ల ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సేవలలో ఆయా క్లబ్ అధ్యక్షుల పాత్ర కీలకం. ఈ నేపథ్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్లబ్ అధ్యక్షులు అందరికీ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వి 108లో కల్వకుర్తి, రాయచూర్, జడ్చర్ల అధ్యక్షులు అర్హత సాధించారు. ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ, కార్యదర్శి గార్లపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ పూర్వాధ్యక్షుల కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మానంలో కల్వకుర్తి క్లబ్ నుండి జూలూరు రమేష్ బాబు, కల్మచర్ల రమేష్, కల్మచర్ల గోపాల్, కల్వ హరికృష్ణ, గుగ్గిల శంకర్, దాచేపల్లి మనోహర్, చిదిరి శ్రీనివాస్, బాదం రాఘవేందర్ లను ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము అందించిన సేవలకు సత్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు.

# పదవ తరగతి విద్యార్థులను ఇంటర్ విద్యార్థులను సన్మానించిన లైన్మెన్ రాముడు



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 18: అలంపూర్ నియోజకవర్గ ఇటిక్యాల మండలం గోపాలదీన్నే గ్రామములో విద్యుత్తు లైన్మెన్ రాముడు తన పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను ఇంటర్ విద్యార్థులను సన్మానించడం జరిగింది. అనంతరం రాముడు మాట్లాడుతూ..పదవ తరగతి విద్యార్థులు మరియు ఇంటర్ విద్యార్థులు మంచిగా పాస్ కావడం చాలా సంతోషం,మరియు మీ భవిష్యత్తు ఇంకా చాలా ఉన్నది మీరు ఉన్నతమైన స్థానంలో కి పోవాలంటే పై చదువులో మంచిగా చదువుకుంటూ మీ భవిష్యత్తును మీరే తీర్చిదిద్దుకునే విధంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని తెలపడం జరిగింది.

### యంగంపల్లి మాజీ సర్పంచ్ మృతదేహానికి

# నివాళులర్పించిన మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్



కల్వకుర్తి మే 18 (ప్రజా జ్యోతి): కల్వకుర్తి మండలం యంగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లంకాల శ్రీనివాస్ రెడ్డి శనివారం గుండెపోటు తో మృతి చెందారు.ఆదివారం శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసినివాళులర్పించిన తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, వారి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట మాజీ సర్పంచులు యాదగిరి రెడ్డి, పందు గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# దంచికొట్టిన వాన..





నర్వ మే – 18 ప్రజా జ్యోతి :.ఒక్కసారిగా ఆకాశం అంతా మబ్బు పట్టిం ది...ఆదివారం 4 గంటలకే చీకట్లు కమ్మేసింది....కాసేపటికే పెద్ద ఎత్తున వర్షం పడింది..ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ కాసింది.అయితే సాయంత్రం ఊహించని రీతిలో అకస్మాత్తుగా వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. సుమారు రెండు గంటల పాటు దంచి కొట్టింది.. చిరుజల్లులు ఆరంభమవడంతో జనం పెద్దగా లెక్క చేయలేదు...ఆదివారం కావడంతో ఉదయం పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలకు వెళ్లి రావడం తోపాటు సాయంత్రం సరదాగా పల్లె ప్రజలు,నగర వాసులంతా బయటకు వచ్చేశారు.పెద్ద ఎత్తున వర్షం పడడంతో దిక్కుతోచక ఎక్క డికక్కడ పెద్ద ఎత్తున జనం గుమిగూడిపోయారు.వివిధ పనుల కోసం బయటకు వెళ్లిన వారు ఒక్కసారిగా కురిసిన వర్షంతో తడిసి ముద్దయ్యారు.సాయంత్రం నాలుగు గంటల నుంచి వర్షం పడింది.ఉరుములు,మెరుపులు తేడా లేకుండా వాతావరణం మారిపోయి ఒక్కసారిగా వర్షం ప్రారంభం కావడంతో ప్రజలు పరుగులు పెట్టారు. లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీరు రోడెక్కింది.భారీ వర్షానికి నారాయణ పేట జిల్లా నర్వ మండలం లోని పలు గ్రామాల్లో రైతులు పరుగులు పెట్టారు.సాయంత్రం ధాన్యం పొలంగట్ల వెంబడి సర్దుకునే సమయంలో భారీ వర్షం పడడంతో చాలా చోట్ల రైతులు టార్పాలిన్లు కప్పుకు నేందుకు పరుగులు తీశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసినా ఇలా ఆకస్మికంగా వర్షం పడుతుందని ఊహించలేదు.

# భూ కబ్జాదారుడిని సమర్థిస్తారా సస్పెండ్ చేస్తారా..!

– మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పై కేసీఆర్, కేటీఆర్ వెంటనే చర్యలు తీసుకోవాలి

– విలేకరుల సమావేశంలో కబ్జాలకు సంబంధించిన ఆధారాలను వెల్లడించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి): భూ కబ్జాలకు పాల్పడ్డ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా, మనోపాడు మండలం, సండూర్ గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బినామీల పేర్లపై సర్వే నెంబర్ 57 లోని 2ఎకరాల 19 గుంటలు భూమిని భూ ఖబ్జా నిజమేనని నిర్ధారణ కావడం తో రెవెన్యూ శాఖ అధికారులు అక్రమణదారులకు నోటీసులు జారీ చేశారని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు సేవ్ వనపర్తి-చేంజ్ వనపర్తి నినాదం తో ఆత్మగౌరవం కాపాడుకునేందుకు తనకు అండగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అవినీతి, భూకబ్జాలను నిరూపించడంలో భాగంగా విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ డైరెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గద్వాల్ జిల్లా కలెక్టర్ సూచనతో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులకు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేశారన్నారు. తాను కబ్జాలకు పాల్పడలేదని ఎన్నికల ముందు నిరూపించాలని సవాల్ విసిరిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులు ఎప్పుడు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తనపై వ్యక్తిగత దూషణలకు దిగిన తాను ఎన్నడూ ఎదుటి వ్యక్తి పై వ్యక్తిగత దూషణలకు దిగలేదని స్పష్టం చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కు 22 2400 కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరానికి చుక్క నీరు అందలేదని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తొంబై శాతం పనులు పూర్తయ్యాయని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు తాను సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో మాట్లాడి 2700 కోట్లు విడుదల చేయిస్తాను పూర్తి చేసి చూపాలని సవాల్ విసిరారు. పదహారు నెలల తన పాలనలో వనపర్తి నియోజకవర్గానికి 1000 కోట్ల విలువ గల అభివృద్ధి పనుల లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయించానని గుర్తు చేశారు. భవిష్యత్తులో వనపర్తి నియోజకవర్గంలో సాగునీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు 12 కోట్ల రూపాయలతో చెరువుల పునరుద్ధరణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి నివేదికలను సిద్ధం చేస్తున్నామన్నారు. సీజన్లో రికార్డు స్థాయిలో 3 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతులు పండించారన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ రైతులపై మొసలి కన్నీరు చూపుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం హయాంలో చేసిన నిర్వాకం వల్లే నేడు మిల్లర్లు 700 కోట్ల రూపాయల బకాయిలు పడ్డారని ఈ పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. వరి ధాన్యం కొనుగోళ్లలో చివరి గింజ వరకు కొంటామని అన్నదాతలు ఎవరు అధైర్య పడొద్దని ఆయన సూచించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో అవినీతి లేని అభివృద్ధిని చేసి చూపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి మృతులకు సంఘీభావ ర్యాలీ



నాగర్ కర్నూల్, మే 18ంప్రజా జ్యోతి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారి స్మారకార్థం అంతర్జాతీయ కొవ్వొత్తుల స్మారక ర్యాలీ నిర్వహించారు.ప్రతి సంవత్సరం మే నెల మూడో ఆదివారం రోజు హెచ్ఐవి /ఎయిడ్స్ తో చనిపోయిన వారి స్మారకార్థం,సంఘీభావం కోసం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మృతుల సంఘీభావ నిమిత్తం మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో దిశా క్లస్టర్ మేనేజర్ రమేష్,డిపిఎంవో సుకుమార్ రెడ్డి,జిల్లా ఫార్మసీ సూపర్వైజర్ సురేష్ కుమార్,ఐ సి టి సి కౌన్సిలర్ శివశంకర్, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలైన ఎం ఆర్ డి ఎస్ మరియు వై ఆర్ జి కె బృంద సభ్యులు పాల్గొన్నారు.

# సాయి ఫైనాన్స్ బాధితులకు అండగా ఉంటా

– పేదల సొమ్మును కాజేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు – శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 18 (ప్రజా జ్యోతి): రేవల్లి మండల కేంద్రానికి చెందిన సాయి ఫైనాన్స్ బాధితులకు తాను అండగా ఉంటానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. ఆదివారం రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో 32 బాధితులు ఎమ్మెల్యే ని కలిసి సమస్యను వివరించారు. 32మందికి సంబంధించి 1కోటి 32 లక్షల రూపాయలను మోసం చేశారని ఉపవాసం ఉంటూ కడుపు మార్చుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఫైనాన్సు పేరా నమ్మించి మోసం చేశారని తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫైనాన్సర్ నుండి మీకు తిరిగి మీ డబ్బులను మీకు అప్పజెప్పేంత వరకు తాను అండగా ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నిరుపేదలను మోసం చేసిన వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బాధితులు కుర్వ పర్వతాలు, కాశ్ల లక్ష్మయ్య, నూకం బొందయ్య, కుర్వ మల్లేష్, వబ్బతి మల్లేష్ బాలచంద్రయ్య, కాశ్ల సాయమ్మ, కాశ్ల శివుడు, గోపాల బుడ్డయ్య, బైని కుర్మయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్





**భీమదేవరపల్లి మే 18 (ప్రజాజ్యోతి) :** కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని కొత్తకొండ శివారులో నీ ముస్తాఫూర్ లో గల బిఆర్కె ఫంక్షన్ హాల్ లో వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని దర్శించుకున్నారు. కొత్తకొండ దేవాలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకు దేవాలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయ మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు రజిన చారి, మాజీ ఎంపిటిసి తాళ్ల జయంత్ గౌడ్, తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అందాలు వీక్షించేందుకు జాయ్ రైడ్ హెలికాప్టర్ ఏర్పాటు

**– జాయ్ రైడ్ ద్వారా పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కరీంనగర్ సిపి గౌస్ ఆలం,**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 18 (ప్రజా జ్యోతి) :** ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జాయ్ రైడ్ ద్వారా సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పుష్కర ఘాట్లు, రహదారి సదుపాయాలు, శానిటేషన్, శుద్ధీకరణ చర్యలు, టెంట్ సిటీ, స్టాల్స్, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు జాయ్ రైడ్ హెలికాప్టర్ ద్వారా త్రివేణి సంగమం, కాళేశ్వర దేవస్థానం, కాళేశ్వరం చుట్టు ప్రక్కల అడవుల తదితర అందాలను వీక్షించడానికి జాయ్ రైడ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవు..

**పర్వతగిరి సిఐ రాజగోపాల్**




**పర్వతగిరి, మే 18 (ప్రజాజ్యోతి) :** సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పర్వతగిరి సిఐ రాజగోపాల్ హెచ్చరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, వాయిస్ రికార్డులు పెట్టకూడదన్నారు. ఇతరుల మనోభావా లను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐబి ప్రవీణ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు ఆరోగ్యం ముద్దు..

**– ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్**



**మరిపెడ,మే18(ప్రజాజ్యోతి) :** యువత మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలబారిన పడి ఆరోగ్యంతోపాటు జీవితం నాశనం చేసుకుంటుందని,వాటిని నియంత్రించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. సమాజంలో నేటి యువత పై అధిక ప్రభావం చూపుతున్న మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు వివరిస్తూ వాటి నుంచి రక్షించేందుకు ఆయన తనవంతుగా విస్తృత ప్రచారం చేపట్టారు.ఇందులో భాగంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు.అపాయకరమైన బొమ్మతో కూడిన విచిత్రమైన వేషధారణతో ఫ్లెక్సీ చేతపట్టుకొని,కరపత్రాలను పంచుతూ మైక్తో సంత,జాతర తదితర జన సామర్థ్య ప్రదేశాలలో మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హాని కలిగించే డ్రగ్స్ వద్దు..ప్రాణమే ముద్దు,సేవ్ లైఫ్ అంటూ యువతను మేల్కొల్పడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అల్వాల శ్రీనివాస్, లాలు, తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి, మే 18, ప్రజా జ్యోతి :** మండలంలోని గట్టి కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు చెవ్వ కాశీనాథం కుమార్తె వివాహం ఆదివారం కిష్టాపురం వి ఆర్ గార్డెన్స్ లో ఆదివారం జరుపగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల సురేందర్రావు, ముద్దెర బోయిన వెంకన్న, నయీమ్, వేణు, మాజీ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తదితరులు హాజరై వధూవరులను నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని దీవించారు.

## పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్‌కి మాతృవియోగం

**– హసీనా బేగం పార్థివ దేహానికి నివాళిఅర్పించిన విప్,ఎంపీ**



**మరిపెడ,మే18(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు షేక్ తాజుద్దీన్ కు మాతృ యోగం కలిగింది. కొంతకాలంగా అనారోగ్య కారణాలతో బాధపడుతున్న వారి తల్లి హసీనా బేగం (72) ఆదివారం పరమపదించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

**– హసీనా బీబీకు నివాళులర్పించిన ప్రముఖులు..** పట్టణ అధ్యక్షుడి తల్లి మరణ వార్త తెలుసుకొని కాంగ్రెస్ జిల్లా నాయకులు యుగంధర్ రెడ్డి,జిల్లా యువ నాయకులు నూకల అభినవరెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ మక్బుల్,మౌలానా బది ఉజ్జమ, సదర్ రజబలి,మహమ్మద్ అప్జల్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా, టి యు డబ్ల్యూజె ఐజేయు జిల్లా బాధ్యులు షేక్ అక్బర్ పాషా వారి వెంట కాంగ్రెస్ నాయకులు షేక్ అఫ్జల్, సయ్యద్ అప్సర్, వాంకుడోత్ రవి, బోడ రవి, మేఘనాథ్, రవికాంత్, బెజెండ్ల పరశురాములు,బానోతు శ్రీను, తదితరులు ఉన్నారు.

## దశదిన కార్యక్రమాలలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు





**హసన్ పర్తి, మే-18(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55 డివిజన్ భీమారాం ఆనందనగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ చంద్రపలకల ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం తో పాటు 3వ డివిజన్ పరిధిలోని అరెపల్లె గ్రామానికి చెందిన కంటివేడి రవి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న, గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, జన్ను అరుణాకర్, రామంచ ఐలయ్య మరియు రిటైర్డ్ పోలీస్ అధికారులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరికలు



**ఖానాపురం మే 18(ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాదారపు అశోక్ అధ్యక్షతన నాజీతండా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు మూడు కళ్యాణ్ బానోత్ వెంకటేష్ గుగులోత్ నరేష్ లవుడ్యా ప్రశాంత్, కునూసోత్ వరుణ్,బానోత్ శ్రీకాంత్, బానోత్ దినేష్ లావుడ్య సతీష్ అజ్మీరా శశికాంత్ కునూసోత్ రెడ్డి కునూసోత్ మోహన్ తదితరులకు భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని రాబోయే స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకు ప్రాధాన్యత కల్పించి మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షుడు రాదారపు అశోక్ జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లి మధు, అబోతు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి కలకోటి సహదేవ్ అనబత్తుల విజయ్ బీజేవైఎం అధ్యక్షుడు ఆకుల హేమంత్ గోవిందు రాజు యాదవ జాటోత్ గణేష్జ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు వద్దు ఆరోగ్యం ముద్దు..

**– ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్**



**మరిపెడ, మే 18 (ప్రజాజ్యోతి) :** యువత మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాలబారిన పడి ఆరోగ్యంతోపాటు జీవితం నాశనం చేసుకుంటుందని, వాటిని నియంత్రించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ అన్నారు. సమాజంలో నేటి యువత పై అధిక ప్రభావం చూపుతున్న మత్తు పదార్థాలు వల్ల కలిగే నష్టాన్ని ప్రజలకు వివరిస్తూ వాటి నుంచి రక్షించేందుకు ఆయన తనవంతుగా విస్తృత ప్రచారం చేపట్టారు.ఇందులో భాగంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు.అపాయకరమైన బొమ్మతో కూడిన విచిత్రమైన వేషధారణతో ఫ్లెక్సీ చేతపట్టుకొని,కరపత్రాలను పంచుతూ మైక్తో సంత,జాతర తదితర జన సామర్థ్య ప్రదేశాలలో మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హాని కలిగించే డ్రగ్స్ వద్దు..ప్రాణమే ముద్దు,సేవ్ లైఫ్ అంటూ యువతను మేల్కొల్పడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అల్వాల శ్రీనివాస్, లాలు,తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుపైన పూర్తి విచారణ చేపడతాం

**– బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలి.**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య**



**కొత్తగూడ మే 18 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలియాదవ్ మాట్లాడుతూ కొత్తగూడ మండలంలో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మతితప్పిన బీఆర్ఎస్ మండల నాయకులు అవస్తవాలు మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి లోన్ల పేరిట కమిషన్లు తీసుకొని లోన్లు ఇప్పించిన ఘనత మీ బిఆర్ఎస్ మండల నాయకులదని మండలంలోని ప్రజలందరికీ తెలుసు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాసిరకం రోడ్లు వేస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రతి వర్క్ పైన క్వాలిటీ ఇన్స్పెక్టర్ ఉంటాడన్న విషయం కూడా మర్చిపోయి అవగాహన లేని ప్రచారం చేస్తున్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి అడ్డుకుంటున్నా రని అన్నారు. సీఎంఆర్ ఎఫ్ చెక్కు పైన విచారణ జరిపిస్తాం. ఇప్పటికైనా బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకొని వెనుకబడ్డ కొత్తగూడ మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య,ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీను బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి యాదవ్ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న,రూపుసింగ్, రంజిత్, ప్రశాంత్, ఇరుప రాజేశ్వర్ సీనియర్ నాయకులు గుమ్మడి సమ్మయ్య, సోలం వెంకన్న, మేర్గు ఐలయ్య,కిరణ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నాంచారమ్మతల్లికి తిరుగు వారం..

**– నాంచారమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**– రామానుజాపూర్‌కు తరలివచ్చిన నాలుగు రాష్ట్రాల ఎరుకల కులస్తులు**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామంలోని పంటపొలాల్లో ఉన్న ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో తిరుగు వారం జాతర ఆదివారం ఘనంగా జరిగింది. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆధ్వర్యంలో నాంచారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడారు.ఈనెల 12 నుండి వారంరోజులపాటు ఎరుకల నాంచారమ్మ జాతర వైభవంగా జరిగిందని,2018 నుండి ఎరుకల నాంచారమ్మ జాతర నిర్వహిస్తుండగా నాంచారమ్మ విగ్రహాన్ని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా ప్రతిష్టాపన చేశామని అన్నారు.నాలుగు రాష్ట్రాలకు చెందిన ఎరుకల కులస్తులతో పాటు వేలాది మంది భక్తులు తరలి వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాకతీయుల కాలంలో నిర్మించిన ఏకైక ప్రాచీన నాంచారమ్మ ఆలయం కావడంతో ప్రతి జాతరకు భక్తుల సంఖ్య పెరుగుతోందని ,భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కావలసిన ఏర్పాట్లను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పూర్తి చేశామని అన్నారు. జాతరకు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నాంచారమ్మ వేషధారణ ఉన్న పిల్లలతో జాతకం చెప్పించుకుని వెళ్లారని అన్నారు.అనంతరం నాంచారమ్మ హుండి లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ఉత్సవ కమిటీ, డైరెక్టర్లు కేతిరి బిక్షపతి, కేతిరి సుభాష్,పల్లకొండ భాస్కర్ ,పల్లకొండ ఎల్లా స్వామి, సాళ్ల బాబు, మేడ బంగారయ్య, దేవర్ల సతీష్ ,గౌరవాధ్యక్షుడు కేతిరి సారయ్య, మానుపాటి రమేష్ , పాలకుర్తి సురేష్, కోనేటి రాజు, దేవర్ల పరమేష్, పాలకుర్తి ప్రమీల, కూరాకుల సరోజన, కేంసారం రాజు ,కేతిరి సారయ్య, మల్లయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు



**హసన్ పర్తి, మే-18(ప్రజాజ్యోతి) :** భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్క విజయ్ కుమార్ కుమార్తె వివాహ వేడుక హసన్ పర్తి మండలం భీమారం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కేఎల్ఎన్ కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో పాటు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ - రాజేశ్వర్ రావు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను కలిసిన గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులు





**దామెర, మే 18 (ప్రజాజ్యోతి) :** గ్రీన్ ఫీల్డ్ హైవే బాధిత రైతులు ఈటల రాజేందర్ ను కలిసి తమకు న్యాయం చేయాలని కోరారు. హైవేలో భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం చాలా తక్కువ పరిహారం ఇస్తున్నదని, మార్కెట్టు ధర ప్రకారం చెల్లించి భూములు తీసుకోవాలని విన్నవించారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసారు. నాగ్ పూర్-అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంకోసం భూసేకరణ కోసం ఇస్తున్న నష్టపరిహారం చాలా తక్కువ ఉందని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కనీసం వాస్తవ విలువలో ఇరవైశాతం కూడా పరిహారం అందడంలేదని.. వాస్తవ ధరల ప్రకారం పరిహారం ఇస్తే భూములు ఇవ్వడానికి సిద్ధమని రైతులు ఈటలకు వివరించారు. గతంలో ఇదే అంశంపై ఈటల రాజేందర్ గారు పార్లమెంట్ లో ప్రస్తావించిన విషయం గుర్తుచేశారు. మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈటల రాజేందర్ గారు హామీ ఇచ్చారు. ఈటలను కలిసిన వారిలో బూర్గుల రామచందర్ రావు, బొల్లు సమ్మిరెడ్డి, బొల్లు రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**– ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ముందుకు రావాలి**

**– ఉద్యానవన శాఖ పరకాల డివిజన్ అధికారిని మధులిక**





**దామెర, మే 18 (ప్రజాజ్యోతి) :** ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఉద్యానవన శాఖ పరకాల డివిజన్ అధికారిని మధులిక తెలిపారు. ఆదివారం దామెర మండలం ఊరుగొండ శివారులో వెంకట్ రెడ్డి సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంటను కొందరు రైతులతో కలిసి క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగులో మెళకువలు పాటిస్తూ, అంతర పంటలు వేస్తూ, డ్రిప్ సరిగా వాడటం ద్వారా ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా పురుగుల నియంత్రణ, ఎలుకల నియంత్రణ జనము వేయటం వలన కలిగే లాభాల గురించి వివరించారు. బోరాన్ మెగ్నీషియం లాంటివి పోషకాలు వేయటం వలన గెలలు పెరుగుదలకు దోహదపడే అంశాలుగా తెలిపారు. చెట్టు పెరుగుదలకు దోహద పడే అంశాలపై చర్చించారు. రైతులకు గెలలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాకేష్, మధులిక, ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, జైన కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## పాముకాటుకు వృద్ధురాలు మృతి



**భీమదేవరపల్లి, మే 18 ప్రజా జ్యోతి :** పాముకాటుకు వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది.మండలం లోని మల్లారం గ్రామానికి చెందిన భూపతి కమలమ్మ వయసు 72 అనే వృద్ధురాలు శనివారం సాయంత్రం 6 గంటలకు తన ఇంట్లో ఉన్న బీరువా లోని బట్టలు తీస్తుండగా బీరువా కింద ఉన్న నాగుపాము మృతురాలి ఎడమ కాలు పై మూడుసార్లు కాటు వేయగా మృతురాలు ఒకసారిగా కేక వేయగా పక్క గదిలో ఉన్న కొడుకు వెళ్లి చూడగానే పాము కాటేసి ఉంటుంది అని వెంటనే చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. భూపతి కమలమ్మ చికిత్స పొందుతూ రాత్రి 8:30 గంటల సమయంలో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుమారుడు భూపతి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాయిబాబు తెలిపారు.


## సిపిఐ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**– సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరి శ్రీనివాస్**



**భీమదేవరపల్లి మే 18 ప్రజాజ్యోతి :** సిపిఐ రెండో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముల్కనూరులో భారత కమ్యూనిస్టు పార్టీ హనుమకొండ జిల్లా రెండో మహాసభల గోడ పత్రికను సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆదరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈనెల 26 27 తేదీలలో హసన్పర్తి మండల కేంద్రంలో సిపిఐ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని, భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంలో కమ్యూనిస్టు పార్టీని గ్రామ గ్రామాన విస్తరించి భవిష్యత్తు రాజకీయాలకు ఈ జిల్లా మహాసభలు వేదిక అవుతాయని అన్నారు. ఈ మహాసభలలో హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎలాంటి ఉద్యమాలు చేయాలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వము దిశా నిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మాధురి రమేష్, జిల్లా సమితి సభ్యులు మంచాల రమాదేవి ,నాయకులు సుంచు కుమార స్వామి, మార్పు సంజీవరెడ్డి, టేకుమట్ల కుమారస్వామి, బోడ బాలరాజు, కవ్వంపల్లి కిషన్, తుమ్మల మమత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌కేడిఆర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



**భీమదేవరపల్లి మే 18 ప్రజా జ్యోతి :** ఎస్ కే డి ఆర్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.మండలంలోని ముల్కనూర్ శ్రీకృష్ణదేవరాయ హై స్కూల్ చెందిన 1997.... 1998 సంవత్సరము లో పదవ తరగతి చదివిన విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఘనంగా జరిగింది .ఈ సందర్భంగా 27 సంవత్సరాల క్రిందట తాము చదువుకున్న పాఠశాల రోజులు గుర్తు చేసుకున్నారు ఒకరికొకరు కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆటపాటలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు. కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులకు నివాళులర్పించి ఆపరేషన్ భారత్ సింధూర్ యుద్ధం లో జవాన్లకు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ గూడ విశ్వవసు కోటేశ్వరరావు, గూడ వీరభద్రం, రేణుక రెడ్డి, అజ్గర్ అలీ, నీలం సంపత్, కాలేరు రాజన్న, రాజయ్య గౌడ్, బగ్గని మాధవి మధు, అరకాల విక్రమ్ కుమార్ లతో పాటు 50 మంది పాల్గొన్నారు.

## సన్న వడ్ల కొనుగోలు చేయడంలో మిల్లర్ల జాప్యం బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్



**ఖానాపురం మే 18(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకు బోనస్ రూపంగా క్వింటాకు 500రూ చొప్పున చెల్లిస్తామని ఆశ చూపి తీర పంట కోసి కాంటాకు సిద్ధం చేసాక మిల్లర్లు సన్న వడ్లు కొనమని ముక్కుసూటిగా రైతన్నకు చెప్పుతూ అన్నదాతను ఆగం చేస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టి సన్న బియ్యం పంట వేసేలా చేసి నేడు కనీసం వడ్లను కొనుగోలు చేయకుండా. మిలర్ల వద్ద 2నుండి 3 కేజీ లను కొతకోస్తు . రైతులను చిన్న చూపు చూస్తు రైతులను ఇబంది పెట్టడం సరైన పద్ధతి కాదని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతన్నకు న్యాయం చేయాలని రైతుల ను భాద పెట్టడం సరైన పద్ధతి కాదని మీకు చేతనైతే మీరు ఇచ్చిన మాట ప్రకారం తక్షణం స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చొరవ తీసుకొని సన్న వడ్లు కొనుగోలు చేసి బోనస్ సకాలంలో చెల్లించే విధంగా చూడాలని ఖానాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు రాధారపు అశోక్ అన్నారు.

## ఘనంగా దాయం ఝాన్సీ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సామేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు**

తుంగతుర్తి, మే 18,(ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా





నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి కి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, వెంపటి మాజీ ఉప సర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఎనగందుల మల్లేష్ నేత, కొండగడుపుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధిలో విద్యార్థులకు శిక్షణ

**గురుకుల పూర్వ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి**

తుంగతుర్తి, మే 18,(ప్రజా జ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో గతంలో చదువుకున్న మరియు ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి ఆదివారం ఓక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిని ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచిత నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. పదవ తరగతి,ఇంటర్, ఐటిఐ, డిగ్రీ పూర్తిచేసిన, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న 18 నుండి 25 సంవత్సరాల లోపు విద్యార్థులు అర్హులు అన్నారు. ఇట్టి శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు ఈనెల 19 వరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేసుకొని అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన రేషన్ డీలర్ల వ్రాత పరీక్ష

31 మంది అభ్యర్థులు గైర్హాజరు

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, మే 18, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 30 ప్రభుత్వ చౌక ధర దుకాణాలకు డీలర్లను ఎంపిక చేసేందుకు గాను ఆదివారం మిర్యాలగూడ






పట్టణంలోని ప్రభుత్వ కే.ఎన్.ఎం. డిగ్రీ కళాశాలలో పరీక్ష నిర్వహించారు. పరీక్ష ఉదయం ఉదయం 11 గంటల నుండి 1: 30గంటల వరకు ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. నల్గొండ జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి పర్యవేక్షణలో పరీక్ష పకడ్బందీ ఏర్పాట్లు నడుమ నిర్వహించారు. 30 దుకాణాలకు 336 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 305 మంది అభ్యర్థులు పరీక్ష హాజరు కాగా 31 మంది అభ్యర్థులుపరీక్షకు గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటలకు పరీక్ష జరగనుండగా సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ప్రతి అభ్యర్థిని తనిఖీ చేసిన తదుపరి పరీక్ష కేంద్రం గదిలోకి పంపించారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల వద్ద నుంచి మొబైల్ స్వీకరించిందేకు మరో సెంటర్ ఏర్పాటు చేశారు.తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో పరీక్ష రాసే అవకాశంకల్పించడంతో పరీక్ష పత్రాలు అభ్యర్థులు ఎంపిక చేసిన భాషల్లోనే వచ్చాయి. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయ డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, మిర్యాలగూడ తహసిల్దార్ సంతోష్ కిరణ్, మాడుగుల పల్లి తహసిల్దార్ సురేష్, డిప్యూటీ తహసిల్దార్లు రజినీకాంత్, జావేద్, తో పాటు సీనియర్ అసిస్టెంట్ మతిన్ ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, వన్ టౌన్ ఏఎస్ఐ భిక్షం,తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తరలింపు

- అనుమతుల పేరుతో జోరుగా మట్టి దందా
- దేవరకొండలోని పర్వతాలు చెరువు నుండి తరలింపు
- రాత్రి, పగలు తేడాలేకుండా రవాణా
- పర్వతాలు చెరువు నుండి చింతపల్లి ఇటుక బట్టీలకు..



చింతపల్లి మే 18 (ప్రజాజ్యోతి) చింతపల్లి మండలం కాలుష్య కోరల్లో



కొట్టుమిట్టాడుతుంది. మండలం చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 20 ఇటుక బట్టీలను నిర్వహిస్తుండడంతో పొగతో కూడిన కాలుష్యం గ్రామాలను కబలిస్తుంది. ఇప్పటికే నసర్లపల్లి గ్రామంలో ఉన్న దాదాపు ఎనిమిది ఇటుక బట్టీలను తొలగించాలని ఆ గ్రామ ప్రజలు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేయడంతో పాటు ఇటుక బట్టీల నుండి వచ్చే సమస్యలను తెలిపారు. అయితే గత పది రోజుల క్రితం ఇటుక బట్టీలకు మట్టిని తరలిస్తున్న తరుణంలో గ్రామస్తులు మట్టి టిప్పర్లను అడ్డుకున్నారు. దీంతో చేసేది ఏమిలేక మట్టి తరలించే టిప్పర్ల యాజమాన్యం వెనుదిరిగింది.

ఇటుక బట్టీలు నిర్వహించాలంటే రెవెన్యూ శాఖ తో పాటు,, పొల్యూషన్,, గ్రామపంచాయతీ అనుమతి,,దీంతో పాటు మరి కొన్ని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది.

ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టులు నిర్వహిస్తూ బట్టీల వద్ద వేల టిప్పర్ల కొద్దీ నల్ల మట్టిని నిల్వ చేస్తున్నారు. దీంత అ ప్రాంతం మొత్తం గుట్టలను తలపించేలా ఉన్నాయి. అయితే మట్టి తరలించడానికి మైనింగ్ అధికారులతో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. అనుమతులు తీసుకున్నప్పటికి చెరువులో మట్టిని తీసే తరుణంలో వెడల్పు,లోతును అదేవిధంగా సమయాన్ని పాటించాల్సి ఉంటుంది. దీంతో పాటు టిప్పర్లతో తరలించే మట్టికి కచ్చితంగా "వే బిల్స్" ఉండాలి కానీ ఇక్కడ ఎలాంటి నిబంధనలు పాటించకుండా పర్వతాలు చెరువు నుండి వందల కొద్ది టిప్పర్లతో రాత్రి పగలు అనే తేడాలేకుండా అధిక లోడుతో మట్టిని తరలిస్తున్న సంబంధిత అధికారులకు చలనం లేకుండా పోయింది. దీంతో మట్టికి సంబంధిత అధికారులపై మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మట్టిని తరలించే సమయంలో చెరువులో మైనింగ్ అధికారులు ఉండేలా చూడాలని కోరుతున్నారు.

మైనింగ్ ఏ.డి శ్యామ్యూల్ జాకబ్ వివరణ:దేవరకొండ పట్టణ కేంద్రంలో ఉన్న పర్వతాలు చెరువు నుండి వంద్రు మట్టి తరలింపుకు అనుమతి ఇచ్చింది వాస్తవమేనని మట్టి తరలించే సమయం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకే తరలించలన్నారు. అదేవిధంగా మట్టి తరలించే ప్రతి ట్రిప్పుకి "వే బిల్స్ " కచ్చితంగా ఉండాలన్నారు. ఇలా ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పెద్దదేవులపల్లి వాసికి డాక్టరేట్

**-అమెరికా యునివర్సిటీ నుంచి డాక్టరేట్ సాదించిన పసుల మదుబాబు**

**-గ్రామీణ ప్రాంత విద్యార్థులు, యువతకు ఆదర్శం**

నిడమానూరు ,మే18(ప్రజాజ్యోతి): చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించాడు. గ్రామీణ యువకుడు



అమెరికాలో ప్రముఖ యునివర్సిటీ నుంచి డాక్టరేట్ సాదించి నేటి విద్యార్థులు, యువతకు ఆదర్శంగా నిలిచాడు. త్రిపురారం మండలంలోని పెద్ద దేవులపల్లి గ్రామానికి చెందిన పసుల సైదులు, రాములమ్మ దంపతుల కుమారుడు పసుల మధుబాబు అమెరికాలో యునివర్సిటీ ఆఫ్ లూసియానాలో పీహెచ్ డీ పూర్తి చేశాడు. ఫార్మకాలజీ స్పెషలైజేషన్ లోని న్యూరో సైన్స్ విభాగంలో సెక్స్ డైమెర్సిక్-గ్లూట్ -2 రెగ్యులేషన్ ఆన్ హైపోతాలమిక్ ఆస్ట్రోఫైట్స్ అండ్ ఇంట్స్ ఇంప్లికేషన్ ఆన్ సెల్ సిగ్నలింగ్ పాత్వేజ్, గ్లైకోజెన్ మెటాబాలిజం అండ్ ఎనెర్జీ సెన్సింగ్ అనే అంశంపై ప్రొఫెసర్ కరెన్ పీ బ్రిస్కి' పర్యవేక్షణలో పరిశోదన జరిపి సమర్పించినందుకు గాను శనివారం రాత్రి యునివర్సిటీ జరిపిన గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పసుల మదుబాబుకు యునివర్సిటీ ప్రొపెసర్ లుడాక్టరేట్ ప్రధానం చేశారు. కాగా వ్యవసాయ కుటుంబ నేపథ్యం ఉన్న పసుల మదుబాబు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్ననాటి నుంచి చదువులో మెరుగైన ఫలితాలు సాదిస్తువచ్చాడు. ప్రభుత్వ బీసీ వసతి గృహంలో ఉంటు పాఠశాల విద్యను మండల కేంద్రంలోని ఆల్ఫా ఉన్నత పాఠశాలలో పూర్తి చేశారు. ఇంటర్ విద్యాను మిర్యాలగూడ పట్టణంలోని వాసవి జూనియర్ కళాశాలలో పూర్తి చేశాడు. వరంగల్ కాకతీయ



యునివర్సిటీలో బీఫార్మసీ పూర్తి చేశాడు. అమెరికాలో ఉన్నత చదువులు చదవాలని లక్ష్యం పెట్టుకున్న మదుబాబు.. ఆ దిశగా కష్టపడి చదివి బీఆర్ అండ్ ఐఈఎల్టీఎస్' పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి గ్రాడ్యుయేట్ అసిస్టెన్ షిప్ తో అమెరికాలోని యునివర్సిటీ ఆఫ్ లూసియానాలో ఉచిత విద్యకు అర్హత సాదించాడు. పసుల మదుబాబుకు డాక్టరేట్ రావడం పట్ల తల్లిదండ్రులు, బందువులు, గ్రామస్తులు తెలిపారు .

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పీహెచ్ సీ లో అగ్నిప్రమాదం

**-ప్రమాదంలో ఆహుతైన మందులు, వివిధ సామాగ్రి**

**-సుమారు రూ. లక్ష ఆస్తి నష్టం**


**-అర్థరాత్రి ఒంటిగంట సమయంలో సంబంధించిన ప్రమాదం**

**-అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణహాని జరుగలేదు**

**-ముందస్తుగానే హెచ్చరించిన ప్రజాజ్యోతి"పత్రిక...**

**"నిడమనూరు ప్రాథమిక వైద్యశాలకు సుస్తి???" అనే శీర్షిక**

నిడమనూరు,మే18(ప్రజాజ్యోతి ): నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలో మందులు ఉండే గోదాంలో శనివారం అర్థరాత్రి తెల్లవారితే ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి సామాగ్రికి అంటుకోవడంతో పెద్ద ఎత్తున ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఆహుతైన మందులు , గత రికార్డు లు,సిరఫ్ లు,ఐఆర్ మిషన్,ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా



దగ్ధమైపోయాయి. ఆసుపత్రిలో సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం వాటిల్లిందని పలువురు అంచనా వేశారు. ఈ ప్రమాదం అర్థరాత్రి ఒంటిగంట సమయంలో ప్రమాదం సంభవించింది... వెంటనే నైట్ వాచ్ మెన్ లు, రాత్రి పూట విధుల్లో ఉండే సిబ్బంది స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించగా వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఎగిసిపడే మంటలు వ్యాపించడంతో ఆసుపత్రిలో మొత్తం గదులు పూర్తి పోగతో కుమ్మేసి ఉండడంతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు.. ఈ విషయం తెలుసుకొని నల్లగొండ డిప్యూటీ డీఎంహెచ్ వో రవి హుటాహుటిన నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకుని... ఫైర్ సిబ్బంది మంటలను అర్పివేసేంతవరకు ఉండి సిబ్బందికి దైర్యం చెప్పి వెళ్ళిపోయాడు. తిరిగి ఆదివారం ఉదయం నల్లగొండ జిల్లా డిఎంహెచ్ వో ఆదేశాల మేరకు నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని షార్ట్ సర్క్యూట్ కారణంగా నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనంలో సుమారు రూ .లక్ష రూపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని డిప్యూటీ డీఎంహెచ్ వో రవి అంచనా వేయడంతో పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ



విషయం పై ఆయా శాఖల అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంలో సంభవించిన ప్రమాదాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి ఆయా శాఖల ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాలని కోరారు. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణహాని జరుగుకపోవడంతో జిల్లా,మండల స్థాయి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. డిప్యూటీ డీఎంహెచ్ వో వెంట డాక్టర్ కేవి.అరవింద్, డాక్టర్ రమ్య , ఇంచార్జీ డాక్టర్ రఫీ, జలీల్ పాషా, సిబ్బంది తదితరులు ఉన్నారు.

-ఇదిలా ఉంటే... నిడమానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిధిలావస్థకు చేరిందని గత రెండు నెలల క్రితమే "ప్రజాజ్యోతి"పత్రికలో "నిడమనూరు ప్రాథమిక వైద్యశాలకు సుస్తి???" అనే శీర్షిక ను ముందస్తుగానే హెచ్చరించారు. అయినా కానీ ఆసుపత్రిని తొలగించి. నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించాలని పలువురు పేర్కొంటున్నారు. నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం పై ఎన్నో డిమాండ్ వచ్చినా నేటి వరకు శిధిలావస్థలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యాకలాపాలు కొనసాగుతుండడంతో విడ్డూరంగా ఉందని స్థానిక మండల ప్రజలు,పలువురు కాంట్రాక్టర్ పై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నూతన భవనం నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను పలువురు కోరుతున్నారు.

# సమస్యల వలయంలో గ్రామ పంచాయతీలు

గ్రామపంచాయతీలో ఖజాన లేక లక్షల్లో అప్పులు చేసిన కార్యదర్శులు

ఏడాది కాలంగా నిధులు లేక అస్తవ్యస్తంగా గ్రామాలు

నామమాత్రంగా గ్రామాల్లో ప్రత్యేక పాలన.. మౌలిక వసతులు లేక ఆగమాగం

భూదాన్ పోచంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి): గ్రామాల్లో ఖజానా లేక కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులు లేక



సమస్యల వలయంలో తాండవిస్తున్నాయి. ఏడాదికి పైగా పాలకవర్గాల పదవీ కాలం ముగిసిపోవడం కొన్ని నెలలుగా ప్రత్యేక పాలన నామమాత్రంగానే కొనసాగుతుంది. గ్రామాలకు నిధులు విడుదల కాకపోవడంతో లక్షల్లో అప్పులు చేసి కార్యదర్శులు నెట్టుకు రావాల్సిన పరిస్థితి నెలకొన్నాయి. నిర్వహణ భారం కావడంతో కార్యదర్శులు విలవిలాడుతున్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలంటే అప్పు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

ఏడాదికాలంగా నిధులు లేకపోవడంతో గ్రామపంచాయతీలు కొట్టుమిట్టలాడుతున్నాయి. గత సంవత్సరం ఫిబ్రవరి 2 నుంచి సర్పంచ్ పదవి కాలం ముగియడంతో పరిపాలన వ్యవస్థ ప్రత్యేక అధికారుల చేతిలోకి వెళ్ళింది. నాటి నుంచి నేటి వరకు ఖజానాల్లో కాసులు జమకు నోచుకో కుండా పోతుండడంతో వచ్చే అరకోర నిధులు సిబ్బంది వేతనాల



చెల్లింపులకే సరి పోతున్నాయని కార్యదర్శులు పేర్కొంటున్నారు. మౌలిక మరమ్మత్తులకు నిధులు లేవు. చేసిన పనులకు బిల్లులు రాక ఒకవైపు మౌలిక సదుపాయాల కల్పనకు ఖజానాలో కాసులు లేక గ్రామపంచాయతి ప్రత్యేక అధికారులు, ఇటు గ్రామపంచాయతీ కార్యదర్శులు దిక్కుతోచని స్థితిలో గ్రామాలను సందర్శి స్తున్నారు. దీంతో గ్రామాల్లో పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీలకు పెరుక్కు పోతున్న బకాయి నిధులను విడుదల చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఏ మేరకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటారో ప్రజలు వేచి చూసే ధోరణి కొనసాగుతోంది.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

భూదాన్ పోచంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి) రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం రోజున కలెక్టర్ పర్యటించి భూదాన్ పోచంపల్లి మండలంలోని జూలూరు,దంతూరు, శివారెడ్డి గూడెంలోని పిఏసిఎస్, ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొనుగోలు కేంద్రాలను సందర్శించి నిర్వహణ తీరును ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా నేరుగా రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు సరిపడ ఉన్నాయా, తెచ్చిన ధాన్యాన్ని వెంటనే



కొనుగోలు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత లేకుండా సంబంధిత యాజమానులతో మాట్లాడి తక్షణమే కొనుగోలు కేంద్రాలకు లారీలు ఏర్పాటు




చేయవలసిందిగా ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎక్కడ కూడా ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉండాటానికి వీలులేదని వెంటనే తరలించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతుల ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్యాడి క్లీనర్ లతో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ధాన్యం కొనుగోలు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం



**బిబిపేట్ మండల ప్రజా జ్యోతి మే 18** అంతర్జాతీయ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 25 సంవత్సరాలు (సిల్వర్ జూబ్లీ) పూర్తి చేసుకున్న వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులకు అంతర్జాతీయ అధ్యక్షుడు శ్రీ ఇరుకుల్ల రామకృష్ణ గారు యాదగిరిగుట్ట నందు కల ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం నందు బాసెట్టి నాగేశ్వర్ ను సన్మానించారు, ఇట్టి కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు తాటిపల్లి రమేష్ , దుద్దెల విశ్వప్రసాద్, ఎర్రం ప్రసాద్, భాశెట్టి వెంకటేశం, ఎర్రం ప్రసాద్, ఉప్పల మనోజ్, నీలా భైరయ్య, బచ్చు రామచంద్ర, మరియు అధ్యక్షుడు తోడుపూనూరి నాగభూషణం, రెడ్డి శెట్టి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైభవంగా రెండో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**మాచారెడ్డి ప్రజా జ్యోతి మే 19** మాచారెడ్డి మండల కేంద్రంలో చుక్కాపూర్ లక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో రెండో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఇవ్వాలా ప్రారంభమయ్యాయి ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఘం పాల్గొనాలని తెలిపిన వివరాలు ప్రకారం బ్రహ్మసములో భాగంగా పూర్ణాహుతి రథోత్సవం ఘనంగా జరగనుంది ఈ సందర్భంగా తీర్థప్రసాద్ స్వీకరించాలని ఆలయ నిర్వాహకులు తెలిపారు ఈ ఉత్సవ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణ ని అందించుట తోపాటు సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించాలన్నారు ఈ కార్యక్రమాలను సజీవంగా నిర్వహించేందుకు ఆల నిర్వహకులు స్థానిక అధికారులు విస్తృత ఏర్పాటు చేశారు ఈ భక్తుల పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం ఉత్సవాల్లో పాల్గొని ఆశీస్సులతో ఆశతి చూపుతున్నారు ఎందుకు అందరు గ్రామ పెద్దలు వచ్చి వైభవంగా విచ్చేయాలని మనవి

## దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మండ్లు

– జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి



**రామారెడ్డి మే 18 (ప్రజా జ్యోతి)** దశలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు అధైర్య పడవద్దని, దశలవారీగా పంపిణీ జరుగుతుందని, ఎక్కడైనా అక్రమాలు జరిగితే వెంటనే అధికార దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఇండ్లు లేక, అద్దెకు ఉన్న వారికి గాని, పూరి గుడిసెలో నివసిస్తున్న వారికి గాని ఇందిరమ్మ ఇల్లు రాకపోతే తమ దృష్టికి గాని, అధికారుల దృష్టికి గాని తీసుకువెళ్లాలని , సూచించారు. ఎన్నికల హామీ లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కూలిచిన ఇండ్లతోపాటు, ప్రతి లబ్ధిదారునికి ఇండ్లు అందజేస్తే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని, ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. 10 సంవత్సరాలు సక్కగా పేద ప్రజలకు ఇండ్లు అందించని ప్రతిపక్షాలు ముసలి కన్నీరు కాల్చడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా, సంక్షేమ పథకాలపై రాజకీయం చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి, సూచనలు, సలహాలు ఇస్తూ తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రతిపక్షానికి సూచించారు.

### మండలంలోని పలు వరి

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

– తాసిల్దార్ ఉమ లత





**రామారెడ్డి మే 18 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని అన్నారం, మద్దికుంట, గిద్ద, మోషన్ పూర్, వరి కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ పర్యవేక్షించారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితులలో వాతావరణ దృశ్య వారి ధాన్యం తడవకముందే వీలైనంత త్వరగా వడ్లను మిల్లులకు తరలించాలని తెలిపారు. అదేవిధంగా రైతులు కూడా ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు కట్టుకోవాలని పలు సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉమ లత, ఆర్ ఐ రవికాంత్, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాతర్ చేడ్‌లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

**నర్వ మే - 18 ప్రజా జ్యోతి :**నారాయణపేట జిల్లా నర్వ మండలంలోని పాతర్చెడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వేసవి శిబిరాలు ఆదివారం ఘనంగా ముగిసాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య,ఉపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ యంగ్ ఇండియా సమ్మర్ క్యాంపు విద్యార్థుల కోసం వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో సుమారు వందమంది పాల్గొన్నారు. వీరికి చెస్సు,హ్యాండ్ రైటింగ్, క్రాఫ్ట్, డ్రాయింగ్, కంప్యూటర్, యోగ, మెడిటేషన్ లను నేర్పించడం జరిగింది.ఈ సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు బోధన చేసిన వారు విశ్వచరణ్,నరేష్, రాములు, రామాంజనేయులు విద్యార్థులకు కాంపిటీషన్ పోటీలు నిర్వహించి గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామస్తులు లంకాల మహేష్, శ్రీనివాస్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శివప్ప, కొండన్న, గ్రామ యువకులు డి వెంకటేష్ ,కే కురుమూర్తి, కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నార



# పశువుల పాలమాటున కాలకుట విషం

- పదడుగులకు ఓ విష పాలకేంద్రం జోరుగా వ్యాపారం
- ప్రజల ప్రాణాలు హరిస్తున్న విష పాలకేంద్రాలు
- పాలు స్వచ్ఛమైన యేనా? పశువుల యేనా!
- యూరియా రసాయనాలతో కల్తీ పాల తయారీ
- తెల్లని వన్ని పాలే అనుకుంటే పోరబడినట్లే..
- క్యాన్సర్ కు కారణాలవుతున్న కల్తీ పాలు










**ఆర్మూర్, మే 18 ఆర్ సి( ప్రజాజ్యోతి)** ఆర్మూర్ కేంద్రంగా కల్తీ విష పాల వ్యాపారం జోరుగా సాగుతోంది పద అడుగులకు ఒక పాల కేంద్రం ఏర్పాటుచేసి కల్తీ పాలతో వ్యాపారం చేసి ప్రజల ప్రాణాల తో చెలగాటంఆడుతున్నా కేటు గాళ్లు తెల్లని వన్ని పాలే అనుకుంటే పొరపడినట్లే! యూరియా కల్తీ రసాయనాలను ఉపయోగించి నందిపేట్ మండలం లో ఒక పల్లె ప్రాంతాన్ని ఎంచుకొని అక్కడే కల్తీ పాలు తయారుచేసి ఆటోలపై బైక్ లపై రోజుకు రెండుసార్లు ఉదయం సాయంకాలం దాదాపు 12,000 వేల లీటర్ల పాలను ఆర్మూర్ కేంద్రానికి రవాణా చేస్తున్నారు. పగలు కూడా పాల రవాణా చేస్తున్నారు. స్వచ్ఛమైన పాలు స్వచ్ఛమైన పెరుగు ఇక్కడ లభించును అని బోర్డులు పెట్టి అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. దొరికే వన్ని స్వచ్ఛమైన పాలే అనుకుంటే పప్పులో కాలేసినట్లే సుమ !

**చెట్లు లేని కృత్రిమ కల్లు పశువులేని కల్తీ పాలు**

పశువర్ధక శాఖ నే ఆశ్చర్యం కలిగించేలా పాల ఉత్పత్తి కేంద్రాల సంఖ్యలు అంతగా పశువులు లేకుండా పాలు ఎలా వస్తున్నాయి. ఉదయం లేవగానే చంటి పిల్లల నుండి వృద్ధుల వరకు పాలు లేదా చాయ్ కచ్చితంగా తాగాల్సిందే అది అలవాటులో పొరపాటుగా తీసుకోవాల్సిందే ఆ పాల ద్వారా వచ్చే భయంకరమైన వ్యాధులలో క్యాన్సర్ సోకే ప్రమాదం పొంచి ఉంది ఇది కాకుండా అనేక రకమైన జబ్బులు వచ్చే ప్రమాదం కూడా ఉంది మనం తాగేది స్వచ్ఛమైన పశువుల పాలు కాదు విషపూరితమైన రసాయనాలతో వేల లీటర్ల కల్తీ పాలను తయారుచేసి నిత్యం లక్షల్లో డబ్బులు సంపాదిస్తున్న పాలకేంద్ర వ్యాపారాలు వారిని అడిగేవారే లేరు.కల్తీ పెరుగు కల్తీ నెయ్యి తయారుచేసి అమ్మిన కానీ అమాయక ప్రజలకు తెలియదు కట్టెకు పట్టిన చెదలు లాగా ఆరోగ్యం క్షీణిస్తూ పోతుంది మనకు తెలియకుండానే మన ఆరోగ్యాన్ని మనమే నశింప చేసుకుంటున్నాం ఈత చెట్లు లేకుండా కృత్రిమ కల్లు ఏ విధంగా తయారు చేస్తున్నారో అదేవిధంగా పశువులు లేకున్నా పాలు ఇవ్వకుండానే రసాయనాలతో కృత్రిమ పాలు తయారు చేస్తున్నారు. ఆర్మూర్ ప్రాంతం లో లక్షల సంఖ్యలో ఉన్న జనాభాకు స్వచ్ఛమైన పాలు దొరకడం గగనమే..

**ఆ పాలు ప్రాణాలకు ముప్పంటున్న వైద్యులు**

తెలంగాణ ఆహార పరిశోధన విభాగం చర్యలు తీసుకుని వారి యొక్క కర్తవ్యాన్నినిర్వహించాలి ప్రతి పాల కేంద్రాన్ని పరిశీలించి పాలను ల్యాబ్ కు పంపించి టెస్టులు చేసిన పాలనే విక్రయించాలి ప్రతి పాల కేంద్రం స్వచ్ఛమైన పాలనే అమ్మాలి నకిలీ కల్తీ పాలు అమ్మితే కఠిన చర్యలు శిక్షలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేయాలి రసాయనాలతో తయారైన పాలను అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న పాల కేంద్ర యజమానులకు నోటీసులు ఇచ్చి కేంద్రాలను మూసి వేయించాలని ప్రజలు రోగాల బారిన పడకుండా ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. అలాంటి విష రసాయనాలు కలిసిన పాలు తాగితే ప్రాణాలకు ముప్పే అనే అంటున్నా వైద్యులు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తేమెట్టెలు వితరణ



**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి మే 18** ఈరోల జమున రాజేష్ దంపతుల కుమార్తె రమ్యకి వివాహం నిమిత్తం బీబీపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుతారి రమేష్ గారు పుస్తె మెట్టెలు అందజేశాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో రమేష్ గారిని సంప్రదించిన వెంటనే పుస్తేమెట్టేలు అందించినందుకు ఆయనకు వదువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న సామాన్యుడు



**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ మే 18:** కామారెడ్డి గత నెల బొంపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదానికి ఆహుతి అయినటువంటి బాధితులకు నేనున్నాను అంటూ వారికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చినటువంటి గొర్రె రాములు వారు కట్టుకోడానికి బట్టలు బియ్యం నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగినది మాదిగ సేవా సమితి సభ్యుడు గొర్రె రాములు తనకు తోచినంతవరకు ఆర్థికంగా లేని వారికి సాయం చేస్తానంటూ పేర్కొన్నాడు తనతో మాదిగ సేవాసమితి సభ్యులు కూడా వెంట రావాలని కోరుతున్నాడు

### నూతన గృహప్రవేశానికి హాజరైన

## ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



**సదాశివ నగర్ ప్రజా జ్యోతి మే 18** సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో టీఆర్ఎస్ కార్యకర్త నూతన గృహ ప్రవేశానికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా కార్యకర్త రమేష్ నూతన గృహాన్ని పరిశీలించి ఇంటి పెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు హాజరయ్యారు ఈ సందర్భంగా కార్యకర్త రమేష్ నూతన గృహాన్ని పరిశీలించి ఇంటి పెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు వీరితో పాటు మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ఎంపీపీ భర్త గైని రమేష్ పార్టీ నాయకులు శీను నాయక్ తీగల నాగ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ సాయిలు గ్రామ నాయకులు దత్తు రావు నారాయణరావు కిషన్ రావు లింగంపల్లి పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రావు మర్కంటి బుచ్చయ్య సుంకర లింగం మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాహనాలు తనిఖీలు నిర్వహించిన ఎస్సై

**మాచారెడ్డి ప్రజా జ్యోతి మే 19** మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామ రహదారిపై ఎస్సై అనిల్ కుమార్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి పత్రాలు లేకుండా వాహనాలు నడప రాదని నెంబర్ ప్లేట్ లేని వాహనాలని టాపరింగ్ చేసిన సగం నెంబర్ ప్లేట్ కలిగి ఉన్న వాహనదారులపై క్రిమినల్ కేసులు తప్పనిసరిగా హెచ్చరించారు తప్పనిసరి హెల్మెట్ మద్యంతో వాహనాలు నడిపితే ఇతరులకు ప్రాణాలు అని ఎస్సై గచెప్పారు

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ బాదావత్ సంతోష్







**నాగర్ కర్నూల్ మే 18 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంకంగా చేపట్టిన ఇందిరా సౌరగిరి జల వికాస పథకాన్ని రాష్ట్రంలోనే ప్రథమంగా ప్రారంభించేందుకు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ, , దుద్దిళ్ళ శ్రీధర్బాబు, తుమ్మల నాగేశ్వర రావు, ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, హాజరవుతున్నారని అందుకు పూర్తి స్థాయిలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం అచ్చంపేట నియోజకవర్గంలో అమ్రాబాద్ మండలం మాచారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు రానున్న నేపథ్యంలో అందుకు తగినట్లుగా పూర్తి స్థాయిలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఈ విషయంలో అధికారుల సమన్వయంతో అన్ని రకాలు పూర్తయినట్లు నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈ మేరకు ఆదివారం కలెక్టర్ బాదావత్ సంతోష్, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది జిల్లా ఉన్నతాధికారులతో కలిసి మాచారంలో జరుగుతున్న ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, లకు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు, ఏర్పాట్లను మంత్రికి కలెక్టర్ బాదావత్ సంతోష్, వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల ప్రాంతంలో మొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా సౌరగిరి జల వికాస పథకాన్ని ప్రారంభించనున్నందున అందుకు తగినట్లుగా ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముఖ్యమంత్రి వచ్చే హెలీప్యాడ్, సభావేదిక నుంచి మొదలుకొని మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు సంబంధించి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయ్యాయని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని విధాలుగా సంసిద్ధం చేసినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ప్రారంభించనున్న అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇందిర సౌరగిరి జలవికాస పథకం ప్రారంభానికి సోమవారం ఉదయం.11, గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కూడా వస్తున్నారని అందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వ యంత్రాంగం, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది గత వారం రోజులుగా ప్రణాళికబద్ధంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాచారంకు వచ్చినప్పటి నుంచి సభ పూర్తయి తిరిగి వెళ్ళేంత వరకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తూ సభా ప్రాంగణాన్ని, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి గిరిజనులను సభావేదిక వద్దకు తీసుకెళ్ళే తీసుకు వెళ్ళనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాస పథకం గిరిజనుల, భూముల అభివృద్ధికి, సాగునీటి సదుపాయాలను మరింత మెరుగుపర్చడంతో పాటు జీవనోపాధికి ఉన్నత స్థితికి ఎంతో దోహదపడుతోందని ఇది ఎంతో ఆనందకరమని జిల్లాకలెక్టర్ తెలిపారు. గిరిజనుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసేలా చేపట్టే ఈ పథకాన్ని రూ. 12,600 కోట్ల వ్యయంతో నాగర్కర్నూల్ జిల్లాలో మొదటిసారిగా ప్రారంభించడం చిరస్థాయిగా నిలిచిపోతుందని... అదే సమయంలో గిరిజనులకు అన్ని రకాలుగా లబ్ధి జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పథకం కింద మొత్తం 6 లక్షల ఎకరాల గిరిజనులకు సంబంధించిన భూములు ఈ పథకానికి ఎంపిక కావడం వల్ల 2.10 లక్షల మంది గిరిజన రైతులు లబ్ధిపొందుతారని ఈ విషయం ఆనందకరమని ఇది ప్రతి ఒక్కరూ ఆనందించాల్సిన విషయమని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గిరిజన ప్రజల సంక్షేమం కోసం ప్రారంభించనున్న ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి అన్ని ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం ప్రణాళికబద్ధంగా సమన్వయంతో వారికి అప్పగించిన పనులను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించారని... ఈ ఏర్పాట్లను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, తో పాటు తాను సైతం నిరంతరం పర్యవేక్షించామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సభకు సంబంధించి పోలీసు అధికారుల తోడ్పాటు కూడా ఎంతో ఉందని... బందోబస్తు ఏర్పాట్లు జిల్లా పోలీసు యంత్రాంగం పర్యవేక్షిస్తుందని అందుకు సంబంధించిన ఇప్పటికే సమీక్ష సమావేశాలు నిర్వహించామని తెలిపారు.

## ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- అందుబాటులో ఉండి సేవలందించాలి
- ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ప్రజలు వినియోగించుకోవాలి
- వార్డులు, గదుల పరిశీలన
- అందిస్తున్న సేవలపై ఆరాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

కొల్చారం (ప్రజాజ్యోతి) 18 మే ::
జిల్లాలోని ప్రజలందరికీ ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని, జిల్లా కలెక్టర్



రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నీ కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పలు వార్డులు, ప్రసూతి విభాగం, వార్డుల్లో రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు.
పలువురు బాలింతలతో మాట్లాడారు.
ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక పరిశీలించారు. ప్రతి రోజూ ఎంత మంది రోగులు వస్తున్నారని?హాగత నెలలో మొత్తం ఎంత మంది వచ్చారు? అని ఆరా తీశారు.
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించేలా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. నియోజక వర్గంలోని ప్రజలందరూ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.**

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో 1992-93 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ



సమ్మేళనం నిర్వహించారు. 33 ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తమతోపాటు చదువుకుని మాసబ్ ట్యాంక్ కార్పొరేటర్ సర్ఫరాజ్ ,డిస్టిక్ ఆడిట్ ఆఫీసర్ జుల్ఫికర్, అగ్రికల్చర్ ఆఫీసర్ రాజులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్, జనార్దన్ ,శంకర్ రెడ్డి, రంగాచారి ,శంకర్ రావు విద్యార్థులు సోలాపూర్ రాజు, మాణిక్యం, సక్రు, మోహన్ ,శ్రీనివాస్, సాయిలు, రాములు ,బస్వరాజ్ ,కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్వల నిర్వహణను పట్టించుకోని వైకాపా: నిమ్మల

వైకాపా హయాంలో కాల్వల నిర్వహణ పనులు కూడా పట్టించుకోలేదని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కాల్వలు పూడుకుపోయి ఆయకట్టుకు సక్రమంగా నీరు అందని దుస్థితి ఏర్పడిందన్నారు. చిన్నతరహా నీటిపారుదలను విస్మరించారని మండిపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.
పంట కాల్వలు, డ్రెయిన్ల మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.344 కోట్లు కేటాయించినట్లు- చెప్పారు. కాల్వల నుంచి మట్టి, తూడు, గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టామని, ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు- తెలిపారు. కాల్వల వెంబడి గ్రావెల్ రోడ్లు, కాంక్రీట్ గోడలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుందని అన్నారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని అన్నారు.

## అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి కేసీఆర్ భరోసా

### కిష్టయ్య కూతురు వైద్య విద్య కోసం ఆర్థిక సాయం అందజేత

మర్కూక్ మే 18(ప్రజాజ్యోతి
)ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఉద్యమ అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి తన సహాయాన్ని కొనసాగిస్తూనే ఉన్న కేసీఆర్ ఆదివారం నాడు బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారిని ఎర్రవెల్లి నివాసం లో అమరుడు కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్ర సాధనకోసం జరిగిన పోరాటంలో తన ప్రాణాలను బలిదానం చేసిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని అన్నీ తానై కేసీఆర్ గారు ఆదుకుంటున్న విషయం తెలిసిందే. కిష్టయ్య కుమార్తె ప్రియాంక చదువుకు కేసీఆర్ గారు ఆర్థిక సాయం అందిస్తున్నారు. వైద్యవిద్య లో ఆసక్తికనబరిచిన ప్రియాంక ను ఇప్పటికే కేసీఆర్ గారు, ఎంబీబీఎస్ చదివించారు. ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని పి జి చేస్తున్న డా. ప్రియాంక చదువుకు కావలసిన ఆర్థిక సాయాన్ని నేడు కేసీఆర్ గారు కిష్టయ్య భార్యా పిల్లలకు అందించారు. కాగా... అమరుడు కిష్టయ్య కుమారుడు రాహుల్ వివాహం నిశ్చయమైన విషయాన్ని ఈ సందర్భంగా తెలుసుకున్న కేసీఆర్ గారు సంతోషం వ్యక్తం చేసారు. కిష్టయ్య కుటుంబానికి తన సంపూర్ణ సహకారం ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుందని భరోసా ఇచ్చారు

## దేవాదాయశాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి

### కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు స్థానిక యంపి గడ్డం వంశీ కి ఆహ్వానం అందించకపోవడం సిగ్గుచేటు

### దాసరి ఏగొండ స్వామి డిబిఎఫ్ రాష్ట్ర రాష్ట్రకార్యదర్శి

రాయపోల్ మే 18 ప్రజాజ్యోతి
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొన్న ప్రారంభమైన సరస్వతి పుష్కరాల ప్రారంభోత్సవానికి
పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశికృష్ణకు ఆహ్వానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని,దళితుడైనందుకే యంపిని అవమానించారని
వెంటనే నిర్లక్ష్యం వహించి,వివక్షత చూపించిన దేవాదాయ శాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి గజ్వేల్ లో మండల అధ్యక్షులు ఊశగారి చంద్రంతో ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ స్థానిక ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కు జరిగిన అవమానం మేము దళిత



జాతికి జరిగిన అవమానంగానే భావిస్తున్నామన్నారు.
స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రోటోకాల్ విషయంపై మరియు ప్లెక్సిలో యంపి పోటో లేకుండా చేయడం బాధకరమన్నారు. యంపిని నిర్లక్ష్యంగా, వివక్షత కనబరచారన్నారు.
యంపికి జరిగిన అవమానంపై మంత్రి శ్రీధర్ బాబు మరియు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ,శ్రీమతి శైలజ రామయ్యర్ %ుూూ% ,ముఖ్య కార్యదర్శి దేవాదాయశాఖ దీనికి పూర్తి బాధ్యత వహించాలని, యంపీకి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## కుంట భూమి మాదే..కాదు మాదే

- **ఇరువర్గాల మధ్య కుంట భూమి లొల్లి**
- **ధర్మారం గ్రామంలో తెరపైకి వడ్లవాణి కుంట బాగోతం**
- **అధికారులకు ఫిర్యాదు చేసిన వైనం**
- **అయినా భూ సమస్య పరిష్కారం కాలేదంటూ వాదన**
- **చేతులు మారిన అసైన్డ్ భూములు**
- **గ్రామస్తుల ఆరోపణలు**

జగదేవపూర్: మే18(ప్రజాజ్యోతి)
ఆ కుంట భూమి మా తాతల తరం నాటిది..మాకున్న పట్టా భూమిలో కొంతభాగం కుంటకు వదులుకున్నాం..ప్రస్తుతం కుంట అనవాళ్ళు లేకుండా దొంగ పట్టా చేసుకున్నారని ఓ వర్గం ఆరోపణలు చేస్తుండగా..మరో వర్గం కుంట పట్టా భూమి మొత్తం కొనుగోలు చేసినం..రికార్డుకు మేమే ఉన్నాం..ఆ భూమిలో తోట కూడా సాగు చేస్తున్నాం..ఏమైనా ఆధారాలుంటే తీసుకరండి అంటూ మరోవర్గం వాదన..కుంట భూమి ఎలా కొనుగోలు చేస్తారు..పలుసార్లు ప్రభుత్వాలు కుంట మరమ్మత్తులు చేయించారు..అంతే కాదు చేపల పెంపకం కూడా చేశారు అంటూ గ్రామస్తుల వాదన.. మొత్తం మీద వడ్లవాణి కుంట భూమితో ఇరువర్గాల మధ్య లొల్లి షూరువైంది. ఇరువర్గాల వివరాల ప్రకారం... ధర్మారం గ్రామంలో 184 సర్వే నంబర్ లో వడ్లవాణి కుంట ఉంది. సుమారు ఐదెకరాల భూమిలో కుంట ఉండగా నీటి సామర్థ్యం మూడు ఎకరాల వరకు ఉంటుంది. ఇరిగేషన్ రికార్డు లో వడ్లవాణి కుంట జియో ట్యాగింగ్ చేసి కూడా ఉంది. కాగా వల్లపు కుటుంబ సభ్యులు రాములు, యాదగిరి, జహంగీర్, రాములు తదితరులు కుంట భూమి మాదేనని, తాతల తరం నుండి మాకే ఉంటుందని తెలిపారు. తమ పట్టా భూమి ఐదెకరాల భూమిలో కుంటను మా తాతలు ఏర్పాటు చేశారని అప్పటి నుండి అలాగే ఉందని, పలుసార్లు అధికారులు మరమ్మతు కూడా చేశారని, పొలాలకు నీరు పోయేలా





తూము నిర్మించారని వివరించారు. రికార్డులో కూడా పట్టా కుంటగా నమోదు అయి ఉందని వివరించారు. కొన్నేళ్లుగా రికార్డు లో తమకు చెందిన పట్టా కుంట భూమి పక్కన ఉన్న రైతు పేరుపై వస్తుందని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ అమ్మారు..ఎప్పుడూ కొన్నారు అంటూ పలుసార్లు నిలదీసిన సరైన సమాధానం చెప్పకుండా వాగ్వివాదానికి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కుంట చుట్టూ కాడిలు పాతుతుండగా మా భూమిలో పాత వద్దని చెప్పినా వినకుండా పాతారని తెలిపారు. మాకు తెలియకుండా మాకు చెందిన 184 లో ఉన్న కుంట పట్టా భూమిని రికార్డుకు ఎక్కించుకుని తమకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు కూడా చేశామని తెలిపారు. కుంటను అక్రమంగా రికార్డు కు ఎక్కించుకున్నా వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.
కొనుగోలు చేసాం...
ధర్మారం గ్రామంలో 184 సర్వే నంబర్ లో గల కుంట పట్టా భూమిని దాదాపుగా యాభై ఏళ్లకు పైగా కొనుగోలు చేశామని కొనుగోలు చేసిన రైతు తెలిపారు. కుంటను ఎక్కడ కూడా అక్రమంగా రికార్డుకు ఎక్కించుకోలేదని వివరించారు. భూమికి సంబంధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ఆ భూమి చుట్టు రక్షణగా కంచె ఏర్పాటు చేద్దామని ప్రభుత్వ సర్వేయర్ తో సర్వే చేయించుకుంటుంటే కొంతమంది తమ భూమి అంటూ అడ్డుకుంటున్నారని తెలిపారు. భూమికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు ఉన్న తీసుకరావాలని తెలిపారు. ఇదిలా ఉంటే సదరు రైతు గ్రామంలో వందల ఎకరాలు కొనుగోలు చేశారని అసైన్డ్ భూములను కూడా కొనుగోలు చేసి రైతులను మోసం చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సదరు రైతుపై గతంలో గ్రామ సర్పంచ్ తో పాటు ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అయినా సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. వడ్లవాణి కుంట వివాదం పై అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చేస్తారా లేదా వేచి చూడాలి మరి..!

## నవ వధువుకు ఆర్థిక సహాయం అందజేత

### మేకల కనకయ్య ముదిరాజ్

మర్కూక్ మే 18(ప్రజాజ్యోతి )
సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన



దర్శనాల కవిత కనకయ్య కూతురు స్పందన వివాహానికి 5వేల రూ ఆర్థిక సహాయం అందజేసిన మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ చెక్కల నర్సింలు కొట్టాల మహేష్ తదితరులు వున్నారు.

## మృతురాలి కుటుంబానికి రజక సంఘం ఆర్థిక సహాయం

జగదేవపూర్: మే 18(ప్రజాజ్యోతి)
మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన ఉమ్మరాజు



లక్ష్మి (73) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం సాయంత్రం మృతి చెందింది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపి ఆదివారం మండల రజక సంఘం నాయకుల ను మునిగడప గ్రామానికి పంపించి మండల రజక సంఘం తరపున మృతురాలి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ బాల్ నరసయ్య అక్కారం నరసింహులు రాచమల్ల నర్సింలు దూలిమిట్ట రాములు మల్లేశం కమలాకర్ కనకయ్య వడ్లకొండ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

నంగునూరు( ప్రజా జ్యోతి )
నంగునూరు మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ గోపురము నిర్మాణ కొరకు 1,00,000 లక్ష రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి రెడ్డి సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు రెడ్డి




సంఘం లో ప్రత్యేక సమావేశంలో పాల్గొని శ్రీ మహంకాళి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అలాగే ఇంత ఆత్మీయంగా నన్ను మీరందరూ ఆహ్వానించినందుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు మీ అందరికీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించడానికి శక్తిని ఇవ్వాలని అమ్మవారిని వేడుకున్న అని తెలిపారు. మానవ సంకల్పానికి దైవ సహాయం ఎంతో అవసరం అని తెలిపారు. నల్ల పోచమ్మ ఎల్లమ్మ మహంకాళి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రెడ్డి సంఘం సభ్యులు శ్రీ మహంకాళి అమ్మవారి గోపురం నిర్మాణం కొరకు తమ వంతుగా లక్ష రూపాయలు విరాళం అందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోధుమకుంట మల్లారెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షులు పందిళ్ళ రాంరెడ్డి రవీందర్ రెడ్డి,పప్పు రాజి రెడ్డి,సంతోష్ రెడ్డి, రజినీకర్ రెడ్డి,వెంకట్రామ్ రెడ్డి మోహన్ రెడ్డి,భూపాల్ రెడ్డిభాస్కర్ రెడ్డి, మడప బాల్ రెడ్డిధర్మ రెడ్డి రామచంద్ర రెడ్డికిషన్ రెడ్డి,దుర్గ రెడ్డి,రాజి రెడ్డి చిన్న రవి రెడ్డి పాల్గొన్నారు.

## చెట్టుమీద పిడుగు పడి ఇద్దరు పిల్లల మృతి

తూప్రాన్ ప్రజా జ్యోతి మే 18

పిడుగుపాటుకు ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన తూప్రాన్ మండలం పడనపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి తూప్రాన్ మండల పరిధిలోని పడాలపల్లి




గ్రామ శివారులో శనివారం భారీ వర్షంతో పాటు పిడుగుపాటుకు ఇద్దరు చిన్నారులు మృతి చెందగా మరొకరికి గాయమైంది. పడాలపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్(15), యశ్వంత్(13) గ్రామంలో ఉన్నటువంటి కుంట వద్ద పిల్లలతో క్రికెట్ ఆడుకుంటుండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో చిన్నారులు చెట్టు కిందికి వెళ్ళగా, అదే సమయంలో చెట్టుపై పిడుగుపడడంతో చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు.
సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కాశ్మీర్ పండిట్లలో భరోసా నింపాలి

### వారిని తిరిగి స్వస్థలాలకురప్పించాలి

### పాక్ దుశ్చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

బిజెపిని అప్రతిష్టపాలు చేయడమే లక్ష్యంగా అక్కడి నేతలు ఇంతకాలం చేసిన రాజకీయ డ్రామాలకు తెరపడనుంది. పహల్గామ్ ఉగ్రదాడి, పాక్‌పై భారత్ చర్యలు, ఆపరేషన్ సిందూర్ తరవాత ఇక కాశ్మీర్ నేతల వైఖరి మారాలి. ముఖ్యంగా మెహబూబా ముఫ్తీ తనపాక్ అనుకూల వైఖరిని విడనాడాలి. ఫరూక్ అబ్దుల్లా కూడా మారాలి. కేంద్రం తీసుకుంటున్న శాంతి చర్యలకు ఇంతకాలం మెహబూబా ముఫ్తీ కూడా గండికొట్టారు. పూర్తి పాక్ అనుకూల విధానాలను నరనరాన జీర్ణించుకున్న హురియత్ నేతలు కాశ్మీర్‌లో శాంతి స్థాపనకు కేంద్రం చేసిన యత్నాలను ఆదినుంచీ గండికొట్టారు. అక్కడ 370 ఆర్టికల్‌ను అడ్డం పెట్టుకుని ఇంతకాలం హురియత్ నేతలకు తోడు మెహబూబా ముఫ్తీ, అబ్దుల్లాలు పాక్‌తో కలసి దేశ విద్రోహ చర్యలకు పాల్పడుతూ వచ్చారు. ప్రజలను రెచ్చగొడుతూ యువతను పక్కదారి పట్టించారు.అక్కడున్న పండిట్లను ఊచకోత కోశారు. మతమార్పిళ్లు చేశారు. భారత్‌తో సంబధం లేకుండా కాశ్మీర్‌ను పెంచి పోషించారు. దీనికి ముమ్మాటికీ కాంగ్రెస్‌దే బాధ్యత. 370 రద్దుతో హురియత్ నేతలకు స్థానం లేకుండా పోయింది. అలాగే అక్కడి నుంచి తరిమి వేయబడ్డ వేలాది కాశ్మీర్ పండిట్లతో కూడా సమస్యలు చర్చించడం ద్వారా వారిలో ధైర్యం కల్పించాలి. కాశ్మీర్‌లో అసలు జరుగుతున్నదేమిటో ప్రపంచానికి తెలిసింది. నిజానికి పండింట్లను ముందుగా వారిని తమ స్వస్థలాలకు పంపి రక్షణ కల్పించాలి. వారికి అక్కడే ఉద్యోగ, ఉపాధి కార్యాక్రమాలు కల్పించాలి. ఇప్పుడు అదొక పెద్ద టాస్క్‌గా తీసుకుని, దేశంలో ఎక్కడెక్కో ఉంటున్న పండిట్లను తిరిగి కాశ్మీర్‌కు చేర్చాలి. అక్కడి ముఫ్తీలు,అబ్దుల్లాలే ఒక్కరే కాశ్మీర్ ప్రజలు కాదని గుర్తుంచుకోవాలి. కనీస మర్యాద, గౌరవం లేకుండా తామేదో ఇతర దేశస్థుల మాదిరిగా ఇంతకాలం నేతలు వ్యవహరిస్తూ వచ్చారు. ఇంతకాలం వారి పెడధోరణికి నిదర్శనంగా గుర్తుంచుకోవాలి. విచ్ఛిన్నకర ధోరణితో కాశ్మీర్‌లో మరింత ఆజ్యం పోస్తూ వచ్చారు. వారంతా కావాలని పాక్ కొమ్ముకాస్తూ భారత్‌లో వేర్పాటు వాద కార్యకలాపాలకు మద్దతు పలికారు. వీరంతా తాము అనుకున్న రీతిలో కాశ్మీర్ నడవాలని అనుకున్నారు. పాక్ వీరికి భారత్ వ్యతిరేక ఉగ్రవాదాన్ని నూరిపోస్తోంది. 370 ఆర్టికల్ కాశ్మీర్ అభివృద్దికి అడ్డుగా నిలవడమే గాకుండా కాశ్మీరీ పండింట్లకు చోటులేకుండా చేసింది. దీనిరద్దుతో ఇప్పుడు పండిట్లు తమ స్వస్థలాలకు చేరుకునే అవకాశం వచ్చినా అది సాకారం కావడం లేదు. కాశ్మీర్ సాధారణ స్థితికి రావాడం జీర్ణించుకోలేని ఉగగ్రమూకలు పండిట్లను మళ్లీ లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడుతున్నారు. ముందు పండిట్లను కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జీవించే చర్యలు తీసుకోవాలి. అలా చేస్తేనే కాశ్మీర్ అందరిదన్న భావన ఉంటుంది. కాశ్మీరీ పండిట్లను జాడ లేకుండా తరిమేసినా




గత ప్రభుత్వాలు ఏనాడూ అక్కడ నివారణ చర్యలు తీసుకుని అక్కడి ప్రజలను భారత్‌తో మమేకం చేయలేకపోయింది. రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి విషయాల్లో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ వచ్చాయి. బిజెపి కఠినంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించడంలో చొరవ తీసుకుంటున్నా దానిని విఫలం చేశారు. పాక్ పాలకులతో స్నేహం పెంచుకోవడం ద్వారా తీవ్రవాద గ్రూపులు కాశ్మీర్‌ను నిత్యం కల్లోల క్షేత్రంగా రగిలిస్తూనే ఉండాలని కొందరు నేతలు కోరుకుంటున్నారు. అందువల్ల ముందుగా కాశ్మీర్ నుంచి తరిమివేయబడ్డ పండిట్లను ఇతర ప్రాంత ప్రజలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అలా చికిత్సకు శ్రీకారం చుట్టాలి. అప్పుడే మిగతా వర్గాల ప్రజలు కూడా విశ్వాసంలోకి తీసుకునే ప్రయత్నం చేయాలి. ఇందుకోసం కొంత కఠిన వైఖరినే కేంద్రం అవలంబించాలి. రాజకీయ లబ్ధికి స్థానిక అవకాశాలను ఉపయోగించుకుంటున్న నేపథ్యంలో అందుకు తగ్గట్లుగా వ్యూహాలు ఉండాలి. నరేంద్రమోదీ ప్రభుత్వం కాశ్మీర్ సమస్య, కాశ్మీర్ పట్ల వివేకవంతమైన వైఖరితో ముందుకు వెళ్లడం స్వాగతించాలి. ప్రధాని మోడీ ప్రయత్నాలు ఫలించాలంటే ప్రతిపక్షం కూడా ఆయనకు బాసటగా ఉండాలి. అయితే పక్కలో బల్లెంలా ఉన్న పాక్ పాలకులు కాశ్మీర్‌లో ఆజ్యం పోస్తూ ఉగ్రవాదులను ఎగదోస్తున్నారు.

# పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా నీరటి అనసూయ



పరిగి, మే 18 : (ప్రజాజ్యోతి) : రూఖాన్పేట్ సర్పంచ్ నీరటి అనసూయ పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రూఖాన్పేట్ సర్పంచ్గా అందరికీ సుపరిచితునిగా మహిళ ప్రజా ప్రతినిధిగా కార్యకర్తగా పరిగి మండలంలో తనకంటూ వ్యక్తిగత గుర్తింపు తెచ్చుకున్నారు. ఒక సాధారణ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి సాధారణ గృహిణి, రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ తన వంతుగా పార్టీ పదవులకు వన్నె తెస్తూ పార్టీ సంస్థాగత విషయాల్లో కూడా తన సొంత మార్కుతో ఎదుగుతూ వచ్చారు. భారతీయ జనతా పార్టీ నాయకురాలిగా మహిళా మోర్చలో జిల్లా బాధ్యతలు నిర్వహించి నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి పరిగి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలి గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా నీరటి అనసూయ మాట్లాడుతూ నాకు పదవి అప్పగించిన జిల్లా అధ్యక్షులకు, రాష్ట్ర నాయకులకి, జిల్లా కార్యవర్గ సభ్యులకు అలాగే పరిగి అసెంబ్లీ సీనియర్ నాయకులు ముఖ్యమైన నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ పార్టీని సంస్థాగతంగా బలపరచడంతో పాటు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని పార్టీకి విధేయతగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తానని తెలియజేశారు.

# 16వ టై యంగ్ ఆంట్రప్రెన్యూయర్స్ ప్రాంతీయ ఫైనల్స్ నిర్వహణ




- ఫేమిలియర్ ఫేసెస్ జట్టు విజేతగా నిలిచింది ఇన్క్లూడ్ కల్ట్.ఫిట్ వరుసగా మొదటి, రెండో స్థానాల్లో నిలిచాయి.
- విజేత జట్టు గ్లోబల్ టీవై ఈ ఫైనల్స్లో హైదరాబాద్ను ప్రతినిధ్యం వహించనుంది

శేరిలింగంపల్లి, మే 18 (ప్రజాజ్యోతి) : టై హైదరాబాద్ ఆధ్వర్యంలో 16వ టై యంగ్ ఆంట్రప్రెన్యూయర్స్ ప్రాంతీయ ఫైనల్స్ శనివారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఫ్యూజీ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం హైస్కూల్ విద్యార్థుల ఆవిష్కరణ మరియు స్టార్టప్ ఉత్సాహాన్ని ప్రోత్సహించడంలో ప్రధాన పాత్ర పోషించింది. హైదరాబాద్లోని ప్రభుత్వ అంతర్జాతీయ పాఠశాలలకు చెందిన ఆరు జట్లు, మూడు నెలల మెంటారింగ్ మరియు ఒక నెల శిక్షణ అనంతరం తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో ఎలివేటర్ పిచ్లు, ప్రశ్నోత్తరాలు, పరిశ్రమ నిపుణుల నుండి విలువైన అభిప్రాయాలు భాగమయ్యాయి. టి వై ఈ 16వ ఎడిషన్ ప్రాంతీయ ఫైనల్స్ విజేత జట్టు: ఫేమిలియర్ ఫేసెస జట్టు సభ్యులు సత్విక్ రెడ్డి చెన్నా, యాషికా,అభిరామ్ నోరి,ఎ జగదీశ్ మొదటి రన్నరప్ జట్టు ఇన్క్లూడ్ సభ్యులు దక్షిత, మాన్యా గుప్తా, వెలూరి పూర్వి శ్రేస్టా, నాగ ద్రుతి, అనన్య,రెండవ రన్నరప్ జట్టు,ఎర్త్వార్మ్ కల్ట్.ఫిట్స భ్యులువేద హంసిని, నిహాల్ సల్లా, జితేంద్ర, అభ్యూన్ బొంతల, పురాజ్ సాయి మక్కిలినేని, నల్లపోతుల దయమణి విజేత జట్టు ఈ సంవత్సరం ఢిల్లీలో నిర్వహించబడనున్న గ్లోబల్ టి వై ఈ ఫైనల్స్లో హైదరాబాద్ను ప్రాతినిధ్యం వహించనుంది. ప్రత్యేకంగా,ఈసారి మొదటి రన్నరప్ జట్టుకూడా వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా గ్లోబల్ పోటీలో పాల్గొనవచ్చు. కి వై ఈ టీఐఈ యంగ్ ఆంట్రప్రెన్యూయర్స్ఇది ప్రపంచవ్యాప్తంగా హైస్కూల్ విద్యార్థుల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఆవిష్కరణాత్మక ఆలోచనలతో కూడిన అంతప్రేన్యూర్ భావనను పెంపొందించేందుకు టై చేపట్టిన ప్రత్యేక కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వర్క్షాప్లు, పరిశ్రమ మెంటార్ల మెంటారింగ్, బిజినెస్ ప్లాన్ పోటీలు లభిస్తాయి. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వం,సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిస్తుంది. ప్రముఖ అతిథి సుబు ఎం కోటా వ్యాఖ్య టి వై ఈ బోస్టన్లో ప్రారంభమైంది. నేను అక్కడ చార్టర్ మెంబర్ను. ఈ కార్యక్రమం సంవత్సరాలుగా ఎంతో అభివృద్ధి చెందింది. ఇవాళ విద్యార్థుల నైపుణ్యాలను చూస్తూ చాలా ఆనందంగా ఉంది. భవిష్యత్తులో వీరు మంచి స్టార్టప్ వ్యవస్థాపకులు అవుతారని నమ్మకం ఉంది. టీఈ హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ పగడాల వ్యాఖ్య టి వైఈ ద్వారా విద్యార్థులలో చిన్న వయస్సులోనే ఆవిష్కరణా విత్తనాలను నాటుతున్నాం. వారు ఏ వృత్తిని ఎంచుకున్నా,ఈ కార్యక్రమం వారు బలమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవడంలో ఉపయోగపడుతుంది.

## పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ ఆధ్వర్యంలో... మండల నూతన కార్యవర్గం ఏర్పాటు కొరకు సమావేశం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



పరిగి, మే 18 (ప్రజాజ్యోతి) : పరిగి పట్టణంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు పరిగి మండల బీజేపీ నూతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయను శాలువాతో సన్మానించారు. జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజాశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల క్రియశిలా సభ్యులకు తగు సలహాలు సూచనలు ఇస్తూ మండలం లోని కార్యకర్తలు ఎక్కడ కుడా విభేదాలకు తావు కుండా రాబోవు స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామపంచాయితీలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపే లక్షంగా పోటీ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, ఉపాధ్యక్షులు రాము యాదవ్, కార్యదర్శి పెంటయ్య, కన్వీనర్ నరసింహ, మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు జనార్దన్ రెడ్డి, అశోక్, రమేష్, భీమయ్య, కృష్ణ, మల్లేష్, టీ. నర్సిములు, మండల నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి క్యాన్సర్ పై అవగాహనే లక్ష్యంగా వైట్ థాన్ రన్

- బాధితుల చికిత్సకు విరాళాల సేకరణ కూడా..
- ఎంతో ఉత్సాహంగా సాగిన ఈ రన్లో 1500 మందికి పైగా హాజరు






శేరిలింగంపల్లి,మే 18 (ప్రజా జ్యోతి): పిల్లలకు వచ్చే కంటి క్యాన్సర్పై అవగాహన, చికిత్సకు విరాళాల నిమిత్తం ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని టీ-వర్క్స్ వద్ద తలపెట్టిన వైట్ థాన్ 10కే రన్ ను రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి ప్రారంభించారు. ఎల్వీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇది ఏడవ రన్. ఈ కార్యక్రమం ప్రపంచ రెటినోబ్లాస్టోమా (కళ్ల క్యాన్సర్) అవగాహన వారం ఈ సంవత్సరం మే 11నుంచి 17 వరకు జరిగింది. ప్రజలు ఈ 10కే రన్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక సేవల డైరెక్టర్ జనరల్ వై నాగిరెడ్డి మాట్లాడుతూ... ఈ వైట్థాన్ ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని మన పరిధిలో ఉన్న వారితో పంచుకోవాలన్నారు. తద్వారా చిన్న పిల్లల్లో వచ్చే ఈ క్యాన్సర్ను ముందుగా గుర్తించేందుకు సహాయపడవచ్చన్నారు. ఎంతో మంది చూపును, ప్రాణాలను రక్షించవచ్చన్నారు. ఈ వ్యాధిని పిల్లల్లో గుర్తించేందుకు తల్లిదండ్రులు ఒక ప్రయత్నం చేయాలన్నారు. ఫొటోలు తీసేటప్పుడు ఫ్లాష్తో తీయాలన్నారు. అలా తీసినప్పుడు కళ్లలో ఏదైనా తెల్లగా కనిపిస్తే, అది రెటినోబ్లాస్టోమా సూచన కావచ్చన్నారు. అప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా కల్లం అంజిరెడ్డి క్యాంపస్ (హైదరాబాద్) ఒక్యులర్ ఆంకాలజిస్ట్ డాక్టర్ స్వాతి కలికి మాట్లాడుతూ కంటి క్యాన్సర్ లక్షణాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న పిల్లల తల్లిదండ్రులు దీని గురించి తెలుసుకోవాలన్నారు. 5కే రన్ ను డైమండ్ స్పాన్సర్లు డీఎస్ఆర్ ఎస్ఆర్ ప్రైమ్ స్పేసెస్ ఎల్ఎల్పీ, అల్కాన్ ల్యాబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, 3కే రన్ ను గోల్డ్, సిల్వర్ స్పాన్సర్లు నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) లిమిటెడ్, ఐడీబీఐ లిమిటెడ్ ప్రారంభించాయి. ఈ రన్లో 1500 మంది ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# భాదితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల 25 వేల చెక్కును బాధితులకు అందజేసిన వి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మే 18 (ప్రజా జ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో అనారోగ్యం కారణంగా నలుగురు 4 హాస్పిటల్ లో చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ కార్యాలయాన్ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించి, ఆదివారం వారికి మంజూరు అయిన రూ. 2,25, 000/- ల చెక్కును నియోజకవర్గ నాయకులతో కలిసి భాదితులకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నాయకులు ముకన్న, వెంకన్న, కిరణ్, ప్రసాద్, విఘ్నేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్లో రామ మందిరం పునర్నిర్మాణం

- ఈనెల 30న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన
- రెండు లక్షలు విరాళం ప్రకటించిన డాక్టర్ సంపత్ కుమార్
- ఆలయ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు రూ 50 వేల విరాళం





తాండూర్, మే 18 ప్రజాజ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం ఇంద్ర నగర్ లో ఎంతో ప్రఖ్యాతిగాంచిన శ్రీ రామా మందిరాన్ని పునర్నిర్మాణం చేయడం కోసం పలువురు రామ భక్తులు నిర్ణయం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించారు. రామ మందిరం వద్ద ప్రత్యేక పూజలు చేసిన భక్తులు పురాతన ఆలయం వద్ద నూతన అంగుళాలతో ఆలయాన్ని పునర్ నిర్మిద్దామని నిర్ణయించినట్లు చెప్పారు. రామ మందిరం నిర్మిద్దామని నిర్ణయించిన తొలి భూమి పూజ రోజునే శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ ను సంప్రదించగా తన వంతు సహాయంగా శ్రీరామ మందిరం పునర్నిర్మాణం కోసం రెండు లక్షల రూపాయల విరాళం అందజేస్తానని ప్రకటించినట్లు వెల్లడించారు. అలాగే ఇంద్ర నగర్ కు చెందిన గోపి (వెల్డర్) అనే వ్యక్తి ఆలయ నిర్మాణం కోసం తనవంతుగా రూ 50వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు చెప్పారు. ఈ నెల 30న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమానికి తాండూర్ పట్టణ ప్రజలు, పుర ప్రముఖులు, రామభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. అదేవిదంగా ఆలయ నిర్మాణం కోసం తమ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ తరపున భక్తులకు విన్నవించారు. మేము సైతం అనేవిదంగా ఆలయ కమిటీ సభ్యులు ఒక్కొక్కరుగా రూ 50 వేల రూపాయల చొప్పున విరాళం చేస్తామని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక రామ భక్తులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు అమలు చెయ్యాలి

కార్మికులకు కనీస వసతులు కల్పించాలి.
12 గంటల పనివిధానం రద్దు చెయ్యాలి. %బీరిశితి% యూనియన్ డిమాండ్





మోమిన్ పెట్ మే 18 (ప్రజాజ్యోతి) : నేడు వికారాబాద్ జిల్లా లోని మోమిన్ పేట్ మండల పరిధిలోని %బీరిశితి% బృందం, పెన్నారు, కార్తికయ వాల్ట్ గ్రీన్ తదితర కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు సెక్యూర్టీ గార్డులతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కంపెనీలో కనీస వేతనాలు అమలు చేయడం లేదు.

యాజమాన్యాలు కార్మికులతో 12గంటల పని చేయిస్తు న్నారు. లేబర్ చట్టాలు అమలు చెయ్యడం లేదు. కంపెనీ పనిప్రదేశంలో కనీస సౌకర్యాలులేక పోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్కో కంపెనీలో 100నుండి 300వందల వరకు లోకల్ ఇతర రాష్ట్రాల కార్మికులు పనులు చేస్తున్నారూ, వేతనాలు 12 వేల నుండి18వేల వరకు జీతాలు ఇసూ 12 గంటల డ్యూటీలు చేస్తున్నారు. కనీసవేతనాలు 26 నుండి 32వేలు అమలుకావడం లేదు. జిల్లా కలెక్టర్ లేబర్ అధికారులు జిల్లాలో ఉన్నఆయాప్రాంతాల్లో ఉన్న కంపెనీలో పనులు చేసుకున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే విధంగా ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపట్టాలని %బీరిశితి% యూనియన్గా డిమాండ్ చేస్తున్నము. లేనిచో పోరాటాలు చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో %బీరిశితి% జిల్లా నాయకులు మసయ్య బాబుఆనందంకార్మికులు పాల్గొన్నారు.

# మైలార్దేవుపల్లిలో భారీ అగ్నిప్రమాదం

- మూడంతస్తుల భవనంలో చెలరేగిన మంటలు
- తప్పిన పెను ప్రమాదం, ఇంట్లో ఉన్నవారిని రక్షించిన ఫైర్స్ సిబ్బంది
- మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది





రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి) : షార్ట్ సర్క్యూట్ వల్ల మూడంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం చెల్లరేగి ఒక్కసారిగా మంటలు ఎగిసిపోవడంతో ఇంట్లో ఉన్న వారంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు ఈ ఘటన మైలార్దేవుపల్లి మోగల్ గల్స్ కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ మొగల్స్ కాలనీలో మూడంతస్తుల భవనంలో షార్ట్ సర్క్యూట్ తో ఒక్కసారిగా మంటలు వేయడంతో ఇంట్లో ఉన్న దాదాపు 15 మంది భయంతో టెర్రస్ పైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకున్నారు ఫైట్స్ సిబ్బందికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంబడే అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు నడపడంతో పెను ప్రమాదం తప్పింది. అగ్ని ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమములో పీఏసీ చైర్మన్ గాంధీ





శేరిలింగంపల్లి,మే 18 (ప్రజాజ్యోతి): హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడా గ్రామంలో జరిగిన నాభిశిల (బొడ్రాయి) ప్రాతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి,బాలింగ్ గౌతమ్ గౌడ్ దాత్రి నాథ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... తెలంగాణ ప్రాంతంలో ప్రతి గ్రామంలో బొడ్రాయిని పూజించే సంప్రదాయం మన పూర్వీకుల నుంచి వస్తుందన్నారు. గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని , ఎలాంటి అభశుభాలు జరుగకుండా ఉండలని పూర్వకాలంలో మన పెద్దలు బొడ్రాయి ని ప్రతిష్టించే వాళు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అమ్మ వారి ఆశీర్వదాం ఎల్లప్పుడు ప్రజలపై ఉండలని అమ్మ వారిని వేడుకున్నట్లు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. గ్రామం నడిమధ్యలో నిలువుగా నాటిన రాయిని బొడ్రాయి (బొడ్డురాయి) పిలుస్తారు. గ్రామ నిర్మాణ సమయంలో పొలిమేరలను నిర్ణయించి.. ఆ వైశాల్యానికి మధ్య భాగంలో ఈ బొడ్డురాయిని ప్రతిష్ఠిస్తారు. శాస్రోక్తంగా పూజిస్తారు. మానవ శరీర మధ్యభాగంలో 'నాభి'లాగా.. గ్రామానికి బొడ్రాయి మధ్య భాగంగా ఉంటుంది. అందుకే, దీనికి బొడ్డురాయి అని పేరు. బొడ్రాయి మొత్తం మూడు భాగాలుగా ఉంటుంది. కింది భాగాన్ని బ్రహ్మ స్వరూపంగా భావించి నాలుగు పలకలుగా చెక్కుతారు. మధ్యభాగాన్ని విష్ణువుకు ప్రతీకగా ఎనిమిది పలకలతో, పై భాగాన్ని శివుడి స్వరూపంగా భావించి లింగాకారంగా చెక్కుతారు. ఊరి మధ్య భాగంలో గద్దెను నిర్మించి, దానిపైన బొడ్రాయిని ప్రతిష్ఠిస్తారు. అంతకుముందే బొడ్రాయి కింద ఎనిమిది మంది పొలిమేర దేవతలకు అధిదేవత, శక్తి స్వరూపిణిగా కొలిచే శీతలాదేవి అమ్మవారి యంత్రాన్ని ప్రతిష్ఠిస్తారు. పొలిమేర్లలో ఉన్న దిక్కుల వారీగా ఆయా దిక్కులకు సంబంధించిన యంత్రాలను, సర్వతోభద్ర యంత్రాన్ని భక్తిపూర్వకంగా స్థాపన చేస్తారు అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రి నాథ్ గౌడ్,యాదగిరి, జనార్దన్,మల్లేష్, మల్లేష్ యాదవ్, కృష్ణ, నరేందర్ బల్లా,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, కృషిలో ఉండాలి

- నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు కుమారస్వామి
- నవయువ యూత్ క్లబ్, సేవా భారతి కిషోర్ వికాస్ ఆద్వర్యంలో మైలార్దేవుపల్లి డివిజన్ లో దేశభక్తి ర్యాలీ





రాజేంద్రనగర్, మే 18 (ప్రజా జ్యోతి) : దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, కృషిలో ఉండాలని రాజేంద్రనగర్ సర్కిల్ నవయువ యూత్ క్లబ్ అధ్యక్షుడు కుమారస్వామి అన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత సైన్యం విజయవంతంగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'ను పురస్కరించుకుని, రాజేంద్రనగర్ సర్కిల్లోని నవ యువ యూత్ క్లబ్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ సేవా భారతి కిషోరి వికాస్ ఆధ్వర్యంలో ఆదివారం పద్మశాలిపురంలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద ప్రారంభమై గణేష్నగర్ బొడ్రాయి, భావన ఋషి కాలనీ, ఆదర్శ కాలనీ, టీ.ఎన్.జి.ఓ. ఎస్ కాలనీ, మధుబన్ కాలనీలో దేశభక్తి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో భారత్ మాతాకీ జై', 'ఉగ్రవా దం నశించాలి' అనే నినాదాలతో విద్యార్థులు, యువకులు, యువతులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ భారత సైన్యం పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై విజయవంతంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. ఈ విజయాన్ని ప్రతి భారతీయుడు గర్వంగా భావించాలని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగాన్ని మనం గుర్తుంచుకోవాలి. ఈ ర్యాలీ ద్వారా యువతలో దేశభక్తిని పెంపొందించడం, ఉగ్రవాదం వ్యతిరేకంగా అవగాహన కల్పించడం మా ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. స్వామి వివేకానంద చూపించిన దేశసేవా మార్గాన్ని అనుసరించుతూ, ప్రతి యువకుడు దేశ భవిష్యత్తుకు ఓ దీపస్తంభంలా నిలవాలి అన్నారు. మన దేశ భద్రత కోసం పోరాడుతున్న సైనికుల త్యాగం గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో బాధ్యతాయుతంగా దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని యువతను ప్రేరేపించడమే మా అభిప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి కిషోరి వికాస్ సమన్వయ కార్త లక్ష్మి ,క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, కిషోరి వికాస్ కార్యకర్తలు ఆడికే శ్రావణి, ఎస్ లక్ష్మి, స్వప్న, ఝాన్సీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పేదల పక్షాన వుంటూ సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తుంది





సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .మే .18 (ప్రజా జ్యోతి) : పేదల కష్టాలు కన్నీళ్లు తీర్చడానికే బిజెపి పార్టీ ఆవిర్భవించిందని మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. ఓల్డ్ బోయినపల్లిలో 119 డివిజన్ బిజెపి పార్టీ కార్యాలయం స్థానిక బీజేపీ నాయకుడు తిరుపతి అద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగిన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ పాల్గుణి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పేదలకు ఎక్కడ అన్యాయం,అవినీతి జరిగినా,కష్టం వచ్చినా బిజెపి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ను చీకొట్టిందన్నారు. మీ పాలన వద్దు బాబోయ్ అంటు కాంగ్రెస్ ను ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. హైదరాబాద్ నగరంలో కూకట్ పల్లి డివిజన్ లో అత్యంత బలంగా ఉన్న పార్టీ బిజెపి అని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని పేదల పక్షాన ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పార్టీ స్ఫూర్తిని ఇవ్వాలన్న ఎలాంటి కార్యక్రమం ప్రారంభించాలన్న కూకట్ పల్లి నియోజకవర్గం నుండి ప్రారంభమయ్యే గొప్ప సంస్కృతి ఉందన్నారు. నిత్యం పేద ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చడానికి అదేవిధంగా రేషన్ కార్డు కావాలన్నా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలన్న మురికి కాలువలు బాగుపడాలన్న మంచినీటి సరఫరా జరగాలన్న ఎక్కడ ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా అందుబాటులో ఉండి ప్రజలకు మేము ఉన్నామని బరోసా బోయిన్ పల్లి కార్యాలయం ప్రారంభమన్నారు. బోయిన్పల్లి డివిజన్లోని హస్మత్ పేట చెరువు సమీపంలో ఎన్నో సంవత్సరాల క్రితం పేదలు కట్టుకున్న ఇండ్లకు హైడ్రా పేరిట రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా బిజెపి అండగా ఉంటుందని భరోసా తెలిపారు. భవిష్యత్లో తెలంగాణలో బిజెపిదే అధికారం అని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తిరుపతి, పప్పు పటేల్, జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కాంతారావు, వడ్డెపల్లి రాజేశ్వర్ రావు, రూరల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నల్లోల శేఖర్, రమేష్, లక్ష్మి, పద్మ, సరోజ తదితరులు ఉన్నారు.

## లి శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల, మే18,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలోని శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంను పురస్కరించుకుని విశేషంగా పల్లకి సేవ ను ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకులు చిలుకముక్కు నాగరాజు వివరిస్తూఆదివారం



హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది అని అన్నారు అలాగేసూర్య భగవానుని గురించి వివరిస్తూ సూర్యుడు నవగ్రహాలలో ప్రముఖగ్రహంగాభావించబడతాడు
ఆయనను ప్రకాశానికి, ఆరోగ్యానికి, విజ్ఞానానికి, పితృబలానికి ప్రాతినిధ్యంగా పరిగణిస్తారు.
సూర్యదేవుని వారమంతట్లో మొదటి రోజు అయిన ఆదివారం ఆరాధిస్తారుయింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరంభక్తుల నడుమ ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు
ఈ కార్యక్రమములో
ఫౌండర్, ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ప్రధాన కార్యదర్శి వడ్ల గట్ట శంకర్, ధర్మకర్తల భారతల సాగర్, దేవదాస్, రాజేష్, అర్చకులు చిలక ముక్కు నాగరాజు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మండల కురుమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

మల్యాల (మే 18) ప్రజా జ్యోతి:

మల్యాల లో మండల కురుమ సంఘ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న పలువురు కురుమ నాయకులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బైరి



బీరయ్య, ఉపాధ్యక్షులుగా గుంటి విజయ్, ప్రధాన కార్యదర్శి గా ఏనుగుల రాజు, కోశాధికారిగా కేంద హనుమాన్ సంయుక్త కార్యదర్శిగా గా ఎలుక పెల్లి గంగమల్లు, సలహాదారులుగా శైవల్ల బీరయ్య, కడారి మల్లయ్య ,కడారి మల్లేష్ ఎన్నుకున్నట్లు కురుమ సంఘ గ్రామాల నాయకులు తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కురుమ సంఘ అభివృద్ధికై పాటుపడి కురుమ సంఘాన్ని అభివృద్ధి పథంలో నిలబెడతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కురుమ సంఘ పలు గ్రామాల సభ్యులు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి,పిఎంపీ అధ్యక్షుడు గా వేముల నరేష్

ధర్మపురి (మే 18)ప్రజా జ్యోతి :

ధర్మపురి మండల ఆర్ఎంపీ ,పిఎంపి అధ్యక్షుడు గా ధర్మపురి పట్టణానికి చెందిన వేముల నరేష్ ఎన్నికయ్యారు.ఆదివారం స్థానిక ఆర్ఎంపీ,పిఎంపి భవనం లో జిల్లా బాధ్యులు ఎన్నికలు



నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మామిడాల రవీందర్ పై వేముల నరేష్ గెలుపొందారు.ప్రధాన కార్యదర్శి గా ఒడ్డెటి నరేష్, కోశాధికారి గా కడారి గంగాధర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా అధ్యక్షుడు అలనేని రాజేశ్వర్ రెడ్డి జిల్లా కోశధికారి కంది చంద్రశేఖర్ రావు,జోనల్ అధికార ప్రతినిధి కుసుమ శంకర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అకుల నాగరాజు,తదితరులు పాల్గొన్నారు

## పలు ప్రారంభోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మల్యాల (మే 18) ప్రజా జ్యోతి:

మల్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రిహౌ కో – ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదివారం ప్రారంభించారు .హౌఅలాగే మండల కేంద్రంలో మహాలక్ష్మి టింబర్ షాపును ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి మాజీ జెడ్పిటిసి లు కొండపలకల రామ్మోహన్ రావు దారం ఆదిరెడ్డి ,మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, యువజన,జిల్లా అధ్యక్షులు ముత్యంశంకర్ గౌడ్ ,మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి , మ్యాక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న , ముత్యాల నరసింహారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్ ,కోరేపు వెంకటేష్ ,కటుకూరి ప్రశాంత్, నాగులపేట సంజీవ్ కులకాని మారుతి కనకట్ల జలంధర్,హౌముదాం మల్లేశం మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్, ఎండి మామ్,హౌప్రసాద్, బివి రమణ ,బండి రవి ,నల్లపు మల్లేశం, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మాత శిశు ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం అని చెప్పిన మీరు..

- ఎందుకు దానిని ప్రారంభించి వైద్య సేవలు మొదలుపెట్టలేదో చెప్పాలి
- రోడ్డు వెడల్పు పనులను కూడా..
- ఎవరైతే వాళ్ళ పార్టీ నాయకులకు సంబంధించిన నిర్మాణాలను కూలగొట్టకుండా..
- కేవలం పేద ప్రజల ఇళ్ళు అన్యాయంగా కూలగొట్టడం జరిగింది
- అయిన రోడ్డు వెడల్పు పనులను పూర్తి చెయ్యలేదు
- మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో మీడియా సమావేశం

ధర్మపురి (మే 18)ప్రజా జ్యోతి :ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు సంగనభట్ల దినేష్, చిలముల లక్ష్మణ్, వేముల రాజేష్ లు మాట్లాడుతూ ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని,ధర్మపురిలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మపురికి కనీసం నీటి సరఫరాకు శాశ్వత పరిష్కారం చూపించలేకపోయారని,కానీ లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే మొదట ధర్మపురి ప్రాంతానికి శాశ్వత మంచి నీటి పరిష్కారం కొరకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, జిల్లా ఇరిగేషన్,గ్రిడ్ అధికారులతో కలిసి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నీటి కొరత లేకుండా చూడటం జరుగుతుందనీ,ఎక్కడ అవసరం ఉంటే అక్కడ బోర్వేల్స్ వేయించి నీటిని అందించడం జరిగిందని,అమృత్ స్కిం కింద ధర్మపురిలో వాటర్



ట్యాంకుల నిర్మాణం చేసి నీటిని సరఫరా చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసి ట్యాంకుల నిర్మాణాలు కూడా ప్రారంభించడం జరిగిందన్నారు.గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ ధర్మపురి ప్రాంత అభివృద్ధి గురించి కనీసం పట్టించుకోలేదని,కేవలం గెలిచి 15 నెలల సమయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించామని,ఆర్థికంగా ఒక క్రమశిక్షణ లేకుండా రాష్ట్రాన్ని నడిపి నిండా అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రాన్ని అప్పజెప్పడం జరిగిందని,దాన్ని ఒక గాడిలో పెడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,పలు శాఖల మంత్రులను నియోజవర్గానికి తీసుకువస్తూ ధర్మపురి నియోజకవర్గ అభివృధి గురించి వారి దృష్టికి విప్ లక్ష్మణ్ కుమార్ తీసుకెళ్లడం జరుగుతుందని,ఇటీవల మంత్రి సీతక్క చేతుల మీదుగా సుమారు 20 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని,శనివారం రోజున రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ని నియోజకవర్గానికి తీసుకువచ్చి,రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, రిజిస్టర్ కార్యాలయ ఏర్పాటు గురించి విన్నవించడం జరిగిందని,దానికి వారు కూడా సానుకూలంగా స్పందించారని,తిరిగి పునఃప్రారంభం చేయడానికి సాధ్యం కాదు అని చెప్పి పక్కకు పెట్టేసిన నైట్ కాలేజ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి దాన్ని విప్ తిరిగి పునఃప్రారంభం చేయడం జరిగిందని,టీ యఫ్ ఐ డీ సీ నిధుల ద్వారా మున్సిపల్ లోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను,కరెంట్ పోల్స్ పనులని ప్రారంభించడం జరిగిందని, మాత శిశు ఆసుపత్రి నిర్మాణం చేపట్టాం అని చెప్పిన మీరు ఎందుకు దానిని ప్రారంభించి వైద్య సేవలు మొదలుపెట్టలేదో చెప్పాలని,రోడ్డు వెడల్పు పనులను కూడా ఎవరైతే వాళ్ళ పార్టీ నాయకులకు సంబంధించిన నిర్మాణాలను కూలగొట్టకుంట కేవలం పేద ప్రజల ఇళ్ళు అన్యాయంగా కూలగొట్టడం జరిగిందని,అయినప్పటికీ రోడ్డు వెడల్పు పనులను పూర్తి చెయ్యలేదని,రైతులు స్వయంగా అప్పటి మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ దగ్గరకు వెళ్ళి మిల్లర్లు కటింగ్ పేరుతో దోచుకుంటున్నారు అని మొరపెట్టుకుంటే వెళ్ళి మిల్లర్లతో మాట్లాడుకోండి అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన విషయం మీకు తెలీదా?అని,రైతులను నిలువునా దోచుకున్న మీరు ఈ రోజు ఏ కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి చిన్న ఇబ్బందులు లేకుండా, పూర్తి పారదర్శకతతో,అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టి,ప్రతి కొనుగోలు కేంద్రం వద్దకు నేరుగా విప్ లక్ష్మణ్ కుమారే వెళ్ళి రైతుల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్న లక్ష్మణ్ కుమార్ గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించిన విధంగా ఉందని,రానున్న మూడు నాలుగు మాసాల్లో మున్సిపల్ కి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని, పెద్దలు రత్నాకర్ రావు కమలాపూర్ వద్ద ఏర్పాటు చేసిన ఫిల్టర్ బెడ్డు కూడా బిఆర్ఎస్ పార్టీ హయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,ప్రజలు బిందెలు పట్టుకొని రోడ్ల మీదకు వచ్చినప్పుడు ఫిల్టర్ బెడ్ గుర్తుకు వచ్చి,దాన్ని తాత్కాలికంగా ఏదో నామ మాత్రంగా మరమ్మతులు చేసి నీటిని సరఫరా చేయడం జరిగిందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ నుండి ఏం చేస్తుంది అంటే స్వేచ్ఛయుతంగా ఎవ్వరైనా మా ఎమ్మెల్యే ని నేరుగా కలిసి సమస్యలను చెప్పుకునే అవకాశం కలిగిందని చెప్పవచ్చని,గత 10 సంవత్సరాల్లో కొప్పుల ఈశ్వర్ ను కలవాలంటే కింద స్థాయి నాయకులను మొదట కలిసి ఆ తర్వాత వారిని కలిసే అవకాశం ఉండేదని,కేవలం అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతి పక్ష నాయకులు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారనీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజ్ నిర్మించారు మట్టి పోయడం మరిచారు

### డ్రైనేజీ పనుల్లో నిర్లక్ష్యం కాంట్రాక్టర్ల పెత్తనం..

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), మే 18:

పైన పటారం లోన లొటారం అన్న తరహాలో ఉంది మంథని పట్టణం చైతన్యపురి కాలనీలోనీ సైడ్ డ్రైనేజీల నిర్మాణం పైకి సిమెంట్ తో అందంగా కనిపిస్తున్న నాణ్యతలో మాత్రం డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి లక్షల రూపాయలు వెచ్చించి డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి నాసిరకం పనులతో నిధులు రాళ్లలో పోస్తున్నారు. ప్రభుత్వ పనులు నిర్వహిస్తున్నప్పుడు అధికారుల పర్యవేక్షణ కరువుఅవడంతో కాంట్రాక్టర్ అతని కింద పనిచేసే వారిదే రాజ్యమైంది. చేసిన పనులకు క్యూరింగ్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు. మంథని పట్టణంలో గత కొద్ది రోజులుగా జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మించే సైడ్ డ్రైనేజ్, ఇతర నిర్మాణాలు పర్యవేక్షణ చేయడంలో మున్సిపల్ అధికారులు కానీ ఇంజనీర్ అధికారులు గానీ పర్యవేక్షించి పరిరక్షించడంలో విఫలమవుతున్నారు. కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యవహరించిన అడిగే వారు లేరని డ్రైనేజీలు నిర్మించి ఇరు పక్కల మట్టినీ పోయాక పోవడం వలన డ్రైనేజీలు దాటి ఇళ్లలోకి వెళ్లడం ఇబ్బందికరంగా మారిందని డ్రైనేజీల కొరకు గుంతలు



తీసిన మట్టిని కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా రోడ్ల నిర్మాణంలో మరియు ఇతర ప్రైవేటు వ్యక్తులకు మట్టిని అమ్ముకునీ సొమ్ము చేసుకున్నారని తిరిగి డ్రైనేజీలకు ఇరుపక్కల మట్టిని పోయడం లేదని సైడ్ మట్టి పోయకపోవడం వలన డ్రైనేజీ నీరు బయటకు వచ్చి చెడు వాసన వస్తుందని ఇలాంటి నాసిరకం నిర్మాణంతో నిధులు వృధా అవుతున్నయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పనుల్లో పురోగతి మాట అటుంచితే నాణ్యత విషయంలోనూ కాంట్రాక్టర్లు కక్కుర్తి పడుతున్నారు. మంథని పట్టణంలో కాంట్రాక్టర్ల కక్కుర్తి అధికారుల అవినీతికి చిహ్నంగా నిలుస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
డ్రైనేజ్, రోడ్డు పనుల్లో నిబంధనలు పాటించడం లేదు. అయితే ఈ పనుల్లో వాడే కంకర, ఇసుక, సిమెంట్ నాణ్యత లేకపోవడంతో పిండిగా ఉండే కంకర వాడుతున్నట్లు తెలుస్తుంది. కంకర వేసి రోలింగ్ చేసే క్రమంలో వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదు. దీనివల్ల బరువైన వాహనాలు ఈ డ్రైనేజీలపై వెళ్లడంతో దెబ్బతింటున్నాయి ప్రస్తుతం మంథని మున్సిపాలిటీలో నాసిరకం పనులతో నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. డ్రైనేజీలకు ఇరువైపులా మట్టిని పూడ్చలేదని ఇట్టి విషయాన్ని మున్సిపాలిటీ ఏ ఇ కి పలుమార్లు తెలియజేసిన స్పందన కరువైందని ఈ విధంగా నాసిరకంగా డ్రైనేజీలు నిర్మించే ఇది వరకు నిర్మించిన డ్రైనేజీలకు ఇరువైపుల మట్టిని ఫిల్లింగ్ చేయని మంథని మున్సిపాలిటీ పరిధిలో నాణ్యత లేని నాసిరకం డ్రైనేజీలు నిర్మించే కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేశారు.

## వైశాఖమాసం ఆదివారం పురస్కరించుకొని

ధర్మపురి (మే 18)ప్రజా జ్యోతి

వైశాఖమాసం ఆదివారం పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చినారు. ముందుగా గోదావరి నదిలో స్నానమాచరించి తదుపరి ధర్మపురి శ్రీ



లక్ష్మీనరసింహస్వామి వారిని అనుబంధ దేవస్థానంలో గల శ్రీ స్వామి వార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

## హిందూ ఏక్తా యాత్ర సన్నాహాక సమావేశం

కొనరావుపేట: మే.18(ప్రజా జ్యోతి)

ఈనెల 22 న జరగబోయే ఏక్తా యాత్రకు బిజెపి నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా తరలిరావాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ అన్నారు మండల కేంద్రంలోని ధర్మారం శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సన్నహాక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏక్తా యాత్రకు హిందూ యువత నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని హిందువుల సత్తా చాటాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి నాయకులు సురేష్ ఎడ్ల సుధాకర్ తీగల రవీందర్ గౌడ్ వెల్పుల



తిరుపతి బూత్ అధ్యక్షులు మైపాల్ మల్లేశం విజయ్ శ్రీనివాస్ మల్లేశం నోముల భాస్కర్ రెడ్డి పాలకుర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు

## రైతుల పక్షాన ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం సిగ్గుచేటు

**-అన్నదాతల విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్..**

**-తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు..**

**-బీజేపీ నేత కందుల శ్రీనివాస్..**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే18:

రైతుల పక్షాన ప్రశ్నించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బాధిత రైతులతో కలిసి శ్రీనివాస్ మాట్లాడుతూ,
పెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి గళమెత్తారని, రైతుల పక్షాన నిలబడి స్థానిక ఎమ్మెల్యేను, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించిన ఆయనపై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీజేపీ నాయకులు, రైతులు తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలోని పలు ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదని, కొనుగోలు చేసిన ధాన్యానికి గ్రేడింగ్ నిర్ణయించడంలో జాప్యం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల తరపున సమస్యలను బీజేపీ నాయకుడు సురేష్ రెడ్డి ప్రస్తావిస్తే,వాటికి సరైన సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు ప్రజలకు,రైతులకు జవాబుదారీగా ఉ ండాలని శ్రీనివాస్ హితవు పలికారు. తమ తప్పులను సరిదిద్దుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే,వాటికి ప్రతివిమర్శ చేయాలి లేదా సమస్యలను పరిష్కరించాలి తప్ప అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ నేతల తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. అలా చేయని పక్షంలో సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.



సురేష్ రెడ్డి ఒక రైతుగా,ప్రజా సేవకుడిగా నిత్యం ప్రజల్లో ఉ ంటారని,ఆయన రాజకీయ ఎదుగుదలను జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని శ్రీనివాస్ మండిపడ్డారు. అసత్య ఆరోపణలు,వ్యక్తిగత దూషణలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ తీరుపై రైతుల ఆగ్రహం ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలులో జాప్యం,గ్రేడింగ్ లో జరుగుతున్న అవకతవకల గురించి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని రైతులు ఆసరి ఎర్రయ్య,గజే భాస్కర్ రెడ్డి
తెలిపారు.తమ గోడును ఆలకించిన సురేష్ రెడ్డి ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా,పత్రికల ద్వారా వెలుగులోకి తెచ్చారని వారు గుర్తు చేశారు.అయితే, రైతుల పక్షాన నిలబడిన సురేష్ రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు,వ్యక్తిగత దూషనలు చేయడం సరికాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ధోరణి మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులకు రైతులు సూచించారు. ఈ సమావేశంలో తీగల అశోక్ గౌడ్, కల్వల శ్రీనివాస్ రెడ్డి, కొల్లూరి సంతోష్, బొడ్డుపల్లి కుమార్, బొడ్డుపల్లి సంపత్, గాజా భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, యాతం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన టీవీఏసి జెఏసి నాయకులు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 18: తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కార్మికుల జెఎసి కో కన్వీనర్ కృష్ణమాచారి చెల్లెలు తేజశ్రీ – రమేష్ లకు ఆదివారం రాజన్న సిరిసిల్లలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు టీవీఏసి జెఏసి చైర్మన్ ఈశ్వర్ రావు, తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ నలువాల



స్వామి ,జేఏసి పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ లు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన దంపతులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో పదికాలాలపాటు వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.

## ఉదారతకు మారుపేరైన పెండ్యాల మహేష్ కుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 18:

సామాజిక సేవలో ఓ అడుగు ముందుండే నాయకుడు, మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న కరీంనగర్ జిల్లా మేరు సంఘం అధ్యక్షుడు పెండ్యాల మహేష్ కుమార్ మరోసారి తన ఉ దారతను చాటుకున్నారు. రాయుళ్ల వెంకటేష్ పెద్ద కుమార్తె రాయుళ్ల దీపిక వివాహం సందర్భంగా, పెండ్యాల మహేష్ కుమార్ వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కేవలం బియ్యం ఇవ్వడమే కాదు... తమ కుటుంబంలో జరిగే శుభకార్యంలో పరోక్షంగా పాలుపంచుకుంటూ తన సేవా మానవత్వాన్ని మరోసారి రుజువు చేశారు. కార్యక్రమానికి రాష్ట్ర మేరు సంఘం నాయకులు సోమ శేఖర్ కిషన్, జిల్లా కార్మిక సంగం అధ్యక్షులు గూడూరు రాజు, జర్నలిస్ట్ గూడురు లవన్ కుమార్ నగర కార్యదర్శి ఓదెల లక్ష్మీనారాయణ, ఓదెల రమేష్, సూర్య టైలర్స్ తదితరులు హాజరై ఈ ఉదార చర్యను అభినందించారు. పెండ్యాల మహేష్ కుమార్ సేవా తపస్సు మేరు సంఘానికి గర్వకారణంగా నిలుస్తోంది. ఆత్మీయత, మానవతా విలువలకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన్ను మేరు సంఘం అభినందిస్తోంది.



## మారియా అద్భుత విన్నింగ్

### షూటింగ్ పోటీల్లో కూసుమంచి యువతికి రజతం.

కూసుమంచి మే 18 ప్రజా జ్యోతి

షూటింగ్ పోటీల్లో కూసుమంచి మండలంకు చెందిన యువతి అద్భుతమైన ప్రతిభ కనబర్చి రజత పతకాన్ని అందుకుంది.. ఎంతో మంది పోటీ పడిన ఈ రేసులో అద్భుత ప్రదర్శన ఇచ్చిన యువతి రెండవ స్థానంలో నిలిచి పతకం సాధించింది. గత డిసెంబర్




27 నుండి జనవరి 2 వరకు ఎంతో ప్రతిష్టత్మాకంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ ఎయిర్ రైఫిల్ షూటింగ్ పోటీలలో ఖమ్మం జిల్లా, కూసుమంచి గ్రామానికి చెందిన మారియా కు 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ సీనియర్ ఉమెన్స్ విభాగంలో రజత పతకం సాధించిందని మారియా తండ్రి ఖదీర్ తెలిపారు. ఆదివారం పోటీలలో గెలుపొందిన విజేతలకు పతక ప్రధానోత్సవ కార్యక్రమం, గచ్చిబౌలి లోని సాట్స్ షూటింగ్ రేంజ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ప్రముఖ పిస్తోల్ షూటర్, అర్జున అవార్డు గ్రహిత, ఒలింపియన్ ఇషా సింగ్ పాల్గొని విజేతలకు పతకాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో షూటింగ్ రేంజ్ ఏ. ఓ. వెంకటేశ్వర్లు, రేంజ్ చీఫ్ కోచ్ వారణాసి సందీప్ కుమార్, తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ సెక్రటరీ జె. కిరణ్, ఇషా సింగ్ తండ్రి సచిన్, క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపారి బోనగిరి ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొంగులేటి

కూసుమంచి మే 18 ప్రజా జ్యోతి

మండలం కేంద్రంలో ప్రముఖ వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం నాయకులు బోనగిరి ఆంజనేయులు కుటుంబాన్ని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస



రెడ్డి పరామర్శించారు. ఆంజనేయులు సతీమణి వెంకట వీరమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వెంకట వీరమ్మ చిత్రపటానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె భర్తతో పాటు కుమారులు ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఆంధ్రజ్యోతి సీనియర్ జర్నలిస్టు లక్ష్మీ నర్సింహారావును ఓదార్చారు. మంత్రి వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఉత్తమ విద్యార్థి అఖిలేష్ కు ఆశీస్సులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఏస్ఏస్సీ (పదవ తరగతి) బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన అఖిలేష్ కు తన ఆశీస్సులు



అందజేశారు. ఖమ్మం ఖానాపురం హవేలీ శ్రీఅభయ్ వెంకటేశ్వర నగర్ వాస్తవ్యులు ముత్యాల గోవర్ధన్-స్వప్నప్రియ దంపతుల కుమారుడు అఖిలేష్ ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మొత్తం 600 గాను 592 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఆదివారం ఉదయం ఖమ్మంలోని తన క్యాంప్ కార్యాలయంలో అఖిలేష్ ను శాలువాతో సత్కరించి, ఇదేవిధంగా కష్టపడి చదువుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల గౌరవాన్ని మరింత పెంచాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు, ఆశీర్వదించారు. ఎంపీ వద్దిరాజుతో పాటు సన్నిహితులు ఆకుల గాంధీ, ఆకుతోట ఆదినారాయణ, శీలంశెట్టి వీరభద్రం, కనిశెట్టి నర్సయ్య, కేదాసి నర్సయ్య, వేములపల్లి వెంకటేశ్వర రావు, శాఖమూరి రమేష్ తదితర ప్రముఖులు అఖిలేష్, ఆయన తల్లిదండ్రులు గోవర్ధన్ -స్వప్నప్రియలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## అధికారుల అండదండలతో అక్రమాలు

### మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్

భద్రాచలం టౌన్, మే 18, ప్రజాజ్యోతి :

భద్రాచలం పట్టణంలోని కొంతమంది వ్యాపారస్తులు, భవన నిర్మాణదారులు నిర్భయంగా అధికారుల అండదండలతో అక్రమాలు చేస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ అన్నారు. ఆదివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కొంతమంది బడా వ్యాపారులు ఫుట్ పాత్ ల ను ఆక్రమించుకొని వ్యాపారాలు సాగిస్తున్నారని, మరికొందరు ఎటువంటి అధికారుల అనుమతి లేకుండా బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారని, నిర్మించిన భవనాలు విద్యుత్ అధికారులు ఎటువంటి రక్షణ కవచం లేకుండా




ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని, ఈ రకంగా ఏర్పాటు చేయడం వల్ల శుక్రవారం ఒక యువకుడు ప్రాణాలు బలి కొన్నారని దాసరి శేఖర్ అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సంబంధిత అధికారులపై విచారణ జరిపించి అనుమతులు లేని భవనాలపై, ఫుట్ పాత్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# సత్తుపల్లి సింగరేణికి జనరల్ మేనేజర్ నియామకం ఎప్పుడు?

### ఉత్పత్తి అంతా ఇక్కడే పేరు మాత్రం కొత్తగూడెం

### జిఎం కార్యాలయానికి మోక్షం ఎప్పుడో?.. సిఎండి మాట ఇచ్చినా వట్టిమాటలేనా?

సత్తుపల్లి మే18(ప్రజా జ్యోతి):

సత్తుపల్లి లో సింగరేణి జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ ప్రారంభమై సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్న నేటికి జి.ఎం నియామకం లేకపోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సత్తుపల్లి నుండి సుమారు 14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తున్నా జి.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం అందని ద్రాక్షలుగానే మిగులుతున్నాయి అని వాపోతున్న జే.వి.ఆర్ ఓసి , కిష్టారం




ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు. సత్తుపల్లిలో 2005 సంవత్సరం నుండి సింగరేణి సంస్థ కార్యాకలాపాలు సాగిస్తూ, లక్షల మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీస్తూ , కోట్లు గడిస్తుంది.కాని 2 మిలియన్ టన్నుల బొగ్గును అందిస్తున్న కొత్తగూడెంలో జి.ఎం ఉంటుండటంతో సత్తుపల్లి లో కార్మికులు , సిబ్బందికి తలనొప్పిగా మారిందంటున్నారు. సింగరేణి కార్మికులు. సత్తుపల్లిలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతి చిన్న పనికి కొత్తగూడెం జి.ఎం ఆఫీస్ కి వెళ్ళాల్సి రావటం తలనొప్పిగా మారిందని , ఇలా కష్టమని భావించిన ఉద్యోగులు సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి , స్థానికంగా సత్తుపల్లి లో జి.ఎం కార్యాలయం నిర్మించాలని కోరటంతో , ఉద్యోగుల ఒత్తిడి మేరకు 2022 అక్టోబర్16న సింగరేణి జి.ఎం కార్యాలయంకు శంకుస్థాపన చేశారు. సుమారు రూ.4 కోట్లతో జి.ఎం కార్యాలయం నిర్మాణం పూర్తి చేసినప్పటికి , కార్యాలయాన్ని ప్రారంభించకుండా కాలయాపన చేస్తున్నారని , కార్యాలయం నిర్మాణం పూర్తై నెలలు గడుస్తున్న సింగరేణి యాజమాన్యం జి.ఎం కార్యాలయం ప్రారంభ విషయంలో మీనమేశాలు లెక్కిస్తుండటంపై ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్మిక సంఘాలు జి.ఎం కార్యాలయం ప్రారంభించాలని పలమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికి కూడా యాజమాన్యం



స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని.స్వయంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ఇటీవల సత్తుపల్లి పర్యటనలో భాగంగా సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపడతామని , జి.యం కార్యాలయం ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ అటకెక్కిందని ఉద్యోగులు , కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కోట్లతో నిర్మాణం పూర్తయిన జి.ఎం కార్యాలయం , జి.ఎం నియామకం లేకపోవటంతో, వృధాగా మిగిలిపోయిందంటున్నారు కార్మికులు. 20 సంవత్సరాలు చరిత్ర కలిగిన సత్తుపల్లి సింగరేణి లో జి.ఎం నియామకం జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి అధికారులు , కార్మిక సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని సత్తుపల్లి లోని పలు సంఘాల నాయకులు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జి.ఎం నియామకం జరిగినట్లయితే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు రావడంతో పాటు , పలు కాంట్రాక్టులు దక్కే అవకాశం ఉంటుందని , జి.ఎం నియామకం చేపట్టకపోవడంతో చోటా , మోట కాంట్రాక్టులు అన్నీ కొత్తగూడెం వాళ్లకు దక్కుతున్నాయని. సత్తుపల్లి లో జనరల్ మేనేజర్ నియామకం చేపడితే ఇలాంటి ఎన్నో సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కారమవుతాయని కార్మికులు తెలుపుతున్నారు.సత్తుపల్లిలో సింగరేణి సంస్థ జి.ఎం కార్యాలయం ప్రారంభమైతే సింగరేణి ప్రభావిత భూనిర్వాసిత నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని కార్మిక సంఘాల నాయకులంటున్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించినటువంటి బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి రవాణా జరుగుతుండటంతో స్వయంగా సి అండ్ ఎండి బలరాం ఉద్యోగులను అభినందించి త్వరలోనే జి.ఎం నియామకం చేపడతామని హామీ ఇచ్చిన పట్టించుకోని స్థానిక అధికారులు.బొగ్గు ఉత్పత్తి లో సత్తుపల్లిని ముందు వరుసలో నిలబెట్టిన ఉద్యోగుల గురించి సింగరేణి యాజమాన్యం పట్టించుకోవట్లేదని , ఉద్యోగుల శ్రమ వల్ల సంస్థకు కోట్లాది రూపాయలు లాభం వస్తున్నా , సింగరేణి సంస్థ మాత్రం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయడం లేదని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి సింగరేణి సంస్థకు ఉత్పత్తి , రవాణాలో తలమానికంగా ఉన్న సత్తుపల్లిని ఏరియాగా గుర్తించి జి.ఎం కార్యాలయం త్వరగా ప్రారంభించి ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం కృషి చేయాలని కార్మిక సంఘాలు , కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54కోట్లు విడుదల

### వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు

### ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు

### రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచి మే 18 ప్రజాజ్యోతి:

వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు – పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతీ ఏటా వర్షాకాలంలో



వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

## ముస్లిం మైనార్టీల హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమిద్దాం

### రాజ్యాంగ పరిరక్షణ కోసం వేదికయై.. చేయి చేయి కలుపుదాం

### ఆర్. పి. వి. సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి

కూసుమంచి మే 18 ప్రజా జ్యోతి:

భారతదేశ వ్యాప్తంగా గల ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం ముస్లిం మైనారిటీ హక్కుల సాధన కోసం, రాజ్యాంగ పరిరక్షణ వేదిక కమిటీలను దేశవ్యాప్త విస్తరణలో భాగంగా మనమంతా చేయి చేయి కలుపుతూ ముందుకు సాగుదామని రాజ్యాంగ పరిరక్షణ వేదిక




ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఐక్య సన్నాహక సమావేశంలో సయ్యద్ సాదిక్ అలి మాట్లాడుతూ (ఆర్ పి వి) సంస్థలో నాయకులుగా, సభ్యులుగా వ్యవహరింపచేస్తూ భారతదేశ వ్యాప్త కమిటీలను నియమించుకుంటూ వెళ్లేందుకు సంకల్పించుకున్నామని అన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో త్వరిత గతిన కమిటీల నిర్మాణంతో పాటు సమీప రాష్ట్రాలలో తమ కార్యచరణ మొదలు కానుందని ఆయన అన్నారు. పాలేరు నియోజకవర్గంలో మస్జిద్ ల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఒక్కో మజీద్ కు లక్ష రూపాయలు చెక్కులను అందించినందుకు గాను, తమ సంస్థ ఆధ్వర్యంలో కృతజ్ఞతర్యాలీని భారీగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అండగా నిలిస్తే వారికి కృతజ్ఞత సభలు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించిన యెడల మహాత్మా గాంధీజీ చూపిన గాందేయవాదంతో ముందుకు సాగుతూ సమస్యలను పరిష్కరింప చేసుకుంటూ వెళ్ళడమే తమ సంస్థ లక్ష్యమని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థకు చెందిన కమిటీలు ప్రతి గ్రామంలో నిర్మాణాత్మకంగా పని చేస్తున్నాయన్నారు. అనంతరం కూసుమంచి సీఐ సంజీవ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ వేదిక నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప కార్యమని, ఒకవైపు రాజ్యాంగ పరిరక్షణను రక్షించుకుంటూ మరోవైపు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్న సయ్యద్ సాదిక్ అలికు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నానని అన్నారు. శాంతియుత మార్గంలో నిర్వహించే కార్యక్రమాలు సంతోషదాయాకమని ఇతర ఆర్గనైజేషన్లు కూడా రాజ్యాంగ పరిరక్షణ వేదిక నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకునే వస్తుందని ఆయన ఆకాంక్షించారు. కూసుమంచి సీఐ సంజీవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈద్గా మైదానంలో మొక్కను నాటారు. ఈసమావేశంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్ , నేలకొండపల్లి మండల అధ్యక్షులు సుభాని, ఆసిఫ్, అజహరుద్దీన్, లాడెన్ తదితరులు పాల్గొన్నారు. కూసుమంచి మండల శాఖ అధ్యక్షులుగా మహమ్మద్ సాజిద్ పాష కలీం, ప్రధాన కార్యదర్శిగా మౌలానా తల్హ రాషిద్ మస్సూది, కూసుమంచి మండలం గౌరవ సలహాదారులుగా మహమ్మద్ ఆసిఫ్ పాషా, కూసుమంచి గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా ముస్తఫా,



ప్రధాన కార్యదర్శిగా: మహమ్మద్ ఏజాస్, పాలేరు గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా షేక్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా: హుస్సేన్ పాషా, నాయకన్ గూడెం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా జహంగీర్ షరీఫ్, ప్రధాన కార్యదర్శిగా: షేక్ యూసుఫ్, ఈశ్వర్ మాధవరం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా డాక్టర్ అబ్దుల్ జబ్బర్, ప్రధాన కార్యదర్శి. జాఫర్, రాజుపేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు. షేక్ మీరా, ప్రధాన కార్యదర్శిగా షేక్ బుజ్జే మియా, పెరక సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా. నాగుల్ మీరా, ప్రధాన కార్యదర్శి: అన్వర్ పాషా, గట్టు సింగారం గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులుగా. షేక్ జహంగీర్, ప్రధాన కార్యదర్శి. షేక్ అలీ, చేగుమ్మ గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు. షేక్ బాబు, ప్రధాన కార్యదర్శి. షేక్ ఇబ్రహీం,జిజుల్ రావు పేట గ్రామ శాఖ కమిటీ అధ్యక్షులు. షేక్ అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శి. షేక్ మధార్ లకు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య

### సిపిఐఎం ఆధ్వర్యంలో ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సభ

భద్రాచలం టౌన్, మే 18, ప్రజాజ్యోతి :

పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య అని సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు యం.బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఆదివారం ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సందర్భంగా స్థానిక చంద్రావుభవన్ లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బండారు శరత్ బాబు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య కార్మికుల పక్షపాతిగా




అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. పార్టీకి మొదటి తరం నాయకులుగా పిలిచే బండారు చంద్రావు, ఎలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం, బిఎస్ రామయ్య లు మూల స్తంభాలుగా భద్రాచలం నియోజవర్గంలో పార్టీని విస్తరింప చేశారని అన్నారు. పార్టీని వీడాలని నక్సలైట్లు అనేకసార్లు సీతారామయ్యను బెదిరించిన కుటుంబ సభ్యులపై దాడి చేసిన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నా ప్రాణాలను విడుస్తాను గాని పార్టీని ప్రజా పోరాటాలను విడిచేది లేదని సీతారామయ్య తెగేసి చెప్పారని శరత్ బాబు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా గుర్తుకొచ్చే పెద్దాయన సీతారామయ్య అని అటువంటి అమరవీరుడి చరిత్రలను నేటితరం యువత తెలుసుకోవాలని అన్నారు. ఎలమంచి సీతారామయ్య స్వతాగా రైతు అయినప్పటికీ వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచేందుకు కృషి చేశారని, అనేక సందర్భాలలో సీతారామయ్య కూలీల పక్షాన నిలబడడాన్ని జీర్ణించుకోలేని భూస్వాములు సీతారామయ్యను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు. ప్రజా పోరాటాలను ఉధృతం చేయటమే సీతారామయ్య వంటి అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి . సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, ఎస్ అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు, రవి తదితరులు పాల్గొన్నారు .

## రైల్వే మెకానికల్ డిపార్ట్మెంట్ ఇన్చార్జిగా ఎంపికైన కొర్ర పాండు

పాల్వంచ(రూరల్), మే 18,ప్రజా జ్యోతి :

పాల్వంచ మండల పరిధిలో పాండురంగపురం గ్రామపంచాయతీ నుండి కొర్ర పాండు, రైల్వే మెకానికల్ డిపార్ట్మెంట్ ఇన్చార్జిగా ఎంపిక అవడం




జరిగింది.రామగుండంలో వేగన్ ఓవరాలింగ్ వర్క్ షాప్. అది భారతదేశంలోనే ప్రఖ్యాతి గాంచిన అతి కొన్ని మెగా వ్యాగన్ ఓవరాలింగ్ వర్క్ షాప్ లలో ఒకటి. ఇంతే కాకుండా సుమారు 250 కిలోమీటర్ల సెక్షన్ అనగా ఇటు మందమర్రి నుంచి వరంగల్, ఉప్పల్ వరకు అలాగే పెద్దపల్లి నుంచి నిజామాబాద్ వరకు ఉన్న అతిపెద్ద సెక్షన్ సుమారు 250 కిలోమీటర్లు గా ఉన్న ఏరియా రామకృష్ణాపురం, మందమర్రి, శ్రీరాంపూర్, మొదలైన సింగరేణి గనులలో ఉన్న బొగ్గు లోడింగ్ పాయింట్లు, ఎన్టిపిసి, తెలంగాణ పవర్ ప్రాజెక్ట్, జైపూర్ పవర్ ప్లాంట్ లలో ఉన్న అన్లోడింగ్ పాయింట్లు, కరీంనగర్, గంగాధర, మెట్పల్లి మొదలైన ఏరియాలో ఉన్న గ్రానైట్ లోడింగ్ పాయింట్లు, బసంత్ నగర్, దేవాపూర్ లలో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీలు, సుల్తానాబాద్, లింగంపల్లి, జగిత్యాల మొదలైన సైడింగ్ల లో ధాన్యం లోడింగ్ పాయింట్ల కు రైల్వే మెకానికల్ డిపార్ట్మెంట్, ఇన్చార్జిగా ఎంపిక అయ్యారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా గర్వపడాల్సిన విషయం ఒక ముఖ్యమైన మైలురాయిగా అన్ని గ్రామస్థులు హార్షం వ్యక్తం చేశారు.

## హెూమంలో పాల్గొన్న భక్తులు

- దేవతా మూర్తుల విగ్రహాలకు పూజలు చేస్తున్న ఆలయ అర్చకులు
- పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల
- ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా మహా కుంభాభిషేక పూజలు
- భారీగా తరలివచ్చిన భక్తులు
- నేడు తరలి రానున్న కాకతీయ రాజవంశీకులు
- పాల్వంచ సంస్థాన వారసులు
- మంత్రులు, ఎమ్మెల్యేలు

కొత్తగూడెం కలెక్టరేట్, మే 18, ప్రజా జ్యోతి :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కాక తీయుల కాలంలోని పురాతన దేవాలయంలో ఆత్మలింగేశ్వర స్వామి జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్ట కుంభాభిషేక మహెూత్సవ పూజలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆత్మ లింగేశ్వ ర స్వామి, విజయ గణపతి, భువ నేశ్వరి దేవి, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, వాస్తు గణ పతి, కాలభైరవ స్వామి, దక్షిణా మూర్తి, పంచముఖి ఆంజనేయ







స్వామి, జోడు నాగులు, ధ్వజ స్తంభం,బలిపీఠాల ప్రతిష్ట నేపథ్యంలో 25 మంది రుత్వికులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న పూజల్లో భాగంగా ఆదివారం వేద స్వస్తి స్థాపిత దేవత పూజలు దేవతా మంత్ర అనుస్థా నములు, హెూమములు, నవగ్రహ దేవత మంత్ర హవనము, అంగ హెూమము, దిశా హెూమము, ఏకా శితి కలశ మహాస్నపనము, శయ్యాది వాస పుష్పాదివాస, ఫలాదివాసములు, షోడశ కధాన్యాస ములు, హారతి, మంత్రపుష్పం , తీర్థప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ శర్మ నేతృత్వం లో నిర్వహించిన ఈ పూజల్లో ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీనివా సరావు దంపతులు, మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. సోమ వారం నిర్వ హించే పూజలకు కాకతీ య రాజ వంశీకులు కమల్చంద్ బంజ్ దేవ్, పాల్వంచ సంస్థాన వారసులు మేక కృష్ణ కుమార్, మధు కుమార్, దామెర కుమార మురళీ మహి పాల్ హాజరుకానున్నారు. విద్యారణ్య భారతి స్వామీజీ చేతుల మీదుగా నిర్వహించే ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, జిల్లా లోని పలువురు ఎమ్మెల్యేలు, పలువురు ప్రజా ప్రతి నిధులు హాజరుకానున్నారు. సుమారు 25 వేల మంది భక్తులు హాజరవుతారనే అంచనాతో నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు .

## సిందూర్ విజయోత్సవం సందర్బంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా జెండా ర్యాలీ

లక్ష్మీదేవి పల్లి, మే 18, ప్రజాజ్యోతి:
దేశ సరిహద్దులో త్రివిధ దళాల సైనికులు చేస్తున్న పోరాటం, త్యాగాల వల్లే భారత భూభాగంలో మనందరం ఆనందంగా జీవిస్తున్నామని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం లక్ష్మీదేవి పల్లి మార్కెట్ యార్డ్ నుండి





పట్టణంలోని రైల్వే స్టేషన్ వరకు నిర్వహించిన భారీ తిరంగా యాత్ర ర్యాలీలో జిల్లా అధ్యక్షుడు తో పాటు మాజీ అధ్యక్షుడు రాష్ట్ర నాయకులు జీవీకే మనోహర్ తదితరులు పాల్గన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పెహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా, ఉగ్రవాదులను అణచడానికి, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవం సందర్భంగా త్రివిధ దళాల సైనికులకు సంఘీభావంగా తిరంగా యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో ధైర్యంతో భారతదేశం ముందడుగు వేసి భారతీయత చాటి ప్రజలే భారతీయత %-% ప్రజలే దేశమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగెత్తి చాటాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి తిరంగా ర్యాలీ ఒక చిహ్నమని, భారతీయతకు ఇదొక నిదర్శనమని బైరెడ్డి తెలిపారు. దేశరక్షణ, సరిహద్దుల రక్షణలో అహర్నిశలు నిమగమైన మన సైనికులకు మనమందరం సంఘీభావం తెలపాలన్నారు. తిరంగా యాత్ర ర్యాలీలో స్వచ్ఛందంగా భాగస్వాములైన ప్రతి ఒక్కరికి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. జీవీకే మనోహర్ మాట్లాడుతూ భారత దేశం ధర్మాన్ని నమ్ముకుందని, భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ కు, మన శత్రుదేశాలకు స్పష్టంగా అర్థమయ్యేలా నిరూపించారన్నారు. మన మహిళల సింధూరం తుడిపిన తీవ్రవాదులకు మన మహిళా సైనికుల ద్వారానే గట్టి బుద్ధి చెప్పడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడ దాక్కున్నా వెతికి వెంట బడి తీవ్రవాదుల తలలు తీసే సత్తా ప్రతి భారతీయుడికి ఉందన్నారు. లక్ష్మీదేపల్లి మార్కెట్ యార్డ్ నుంచి సూపర్ బజార్ రైల్వే స్టేషన్ వరకు భోలో భారత్ మాతాకీ జై, ఉగ్రవాదులు నశించాలి, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో ఉత్సహంగా సాగింది. ఇరాలిలో పాల్గొన్న వాళ్లు లక్ష్మీదేపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్. పట్టణ అధ్యక్షుడు సాగర్. వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే

### ఉగ్రవాదం, మతోన్మాదం ఎప్పటికైనా ప్రమాదమే: సిపిఐ నేత బాగం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక కాంగ్రెస్ ఎన్నికలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఇప్పటికే జాప్యం జరిగిందన్న భావన, అసంతృప్తి ప్రజల్లో పెరుగుతుందని ఆయన అన్నారు. ఖమ్మం 40వ డివిజన్ మహాసభకు అధ్యక్ష వర్గంగా బానాల వీరబాబు, శివచరణ్ లు వ్యవహరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీకి -అధికారం అప్పగించారన్నారు. అధికార మార్పిడి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ముఖ్యంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ల పెంపు కోసం ప్రజలు ప్రభుత్వం వైపు చూస్తున్నారన్నారు. భూ భారతిని కూడా ఎటువంటి లోపాలకు తావివ్వకుండా నిర్వహించాలన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని హేమంతరావు స్పష్టం చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సిపిఐ పూర్తి మద్దతునిస్తుందని అదే సమయంలో మతోన్మాద చర్యలను సైతం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. జమ్ము కశ్మీర్ ఘటన తర్వాత మోడీ



ప్రభుత్వం యుద్ధానికి ఎందుకు తెర లేపిందో ఆ తర్వాత ఎందుకు యుద్ధం నుంచి విరమించుకున్నదో అర్థం కావడం లేదని కానీ బిజెపి మాత్రం యుద్ధానికి ఉగ్రవాద చర్యలకు మతం రంగు పూస్తుందని ఆయన తెలిపారు. గతంలో అలీన దేశంగా భారత్ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నదని కానీ ఇప్పుడు ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మగా మారి భారత దేశ "అస్థిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతున్నారని హేమంతరావు ఆరోపించారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధానికి సంబంధించి చేసిన వ్యాఖ్యలపై కనీసం ఖండన ఇచ్చే స్థితిలో ఎన్డీఏ ప్రభుత్వం లేదని ఆయన తెలిపారు. భారత్ వ్యతిరేక నిర్ణయాలు -తీసుకుంటున్న ట్రంప్ ముందు సాగిలపడటమంటే భారతదేశ ఆత్మభిమానాన్ని దెబ్బతీయడమేనన్నారు. సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోని అడుగిడిందని శత వసంత సంబురాలను వాడవాడలా -నిర్వహించాలన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ -మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు -జమ్ముల జితేంద్రరెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్, పట్టణ నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, -యాకూబ్, మాలకొండయ్య, మాజీ కౌన్సిలర్ మేకల పుల్లయ్య, వల్లపు వీరన్న, ఆడెపు అశోక్, బానాల భారతమ్మ, బానాల -రాములు, పాకాలపాటి నాగరాజు, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా ప్లాన్‌తో పాకిస్తాన్‌కు సీక్రెట్స్..

**మొదటిపేజీ తరువాయి..**
ఓ వీడియోలో ఢిల్లీలోని పాక్ ఎంబసీలో డానిష్ ఇచ్చిన ఇఫ్తార్ విందులో జ్యోతి మల్హోత్రా పాల్గొన్నట్టు ఉంది. ఈవెంట్‌లోనే పాకిస్థాన్ జాతీయ దినోత్సవం గురించి జ్యోతి మల్హోత్రా, డానిష్ మాట్లాడుకుంటున్నట్టు ఉంది. గతంలో పహల్గామ్‌లో కూడా జ్యోతి మల్హోత్రా పర్యటించింది.. అయితే.. పహల్గామ్ ఉగ్ర దాడి వెనుక జ్యోతి మల్హోత్రా పాత్రపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను జ్యోతి ఎలా చేరవేసింది..? ఈ నెట్ వర్క్‌లో ఎవరెవరు ఉన్నారు అన్న దానిపై పోలీసులు.. మొత్తం ఆరాతీస్తున్నారు.జ్యోతి తన యూట్యూబ్ వీడియోలను గూఢచర్యకు ఉపయోగించిన తీరు చూస్తే షాక్ తినాల్సిందే. అంత పగడ్బందీగా మనదేశ రహస్యాలను శత్రువులకు అందించింది. సైనిక స్థావరాల దగ్గరి ప్రాంతాలను షూట్ చేసింది. లోకల్ వ్యక్తులకు ఆర్థికంగా లోబరుచుకుని.. ఫోటోలు, వీడియోలు సేకరించింది. ఈ వివరాలను కోడ్ భాషలో ఐఎస్ఐకి చేరవేసేది. ఆమె వీడియోలలోని కొన్ని వివరాలు, స్థలాల పేర్లు సైనిక స్థానాలను తెలియజేసేవిగా ఉన్నాయని దర్యాప్తులో తేలింది. 2024 చివరలో హర్యానా-పంజాబ్ సరిహద్దు వెంబడి సైనిక కదలికల గురించి సమాచారాన్ని జ్యోతి ఐఎస్‌కు పంపింది.ఇక్కడే జ్యోతి కదలికలపై మన నిఘా ఏజెన్సీలకు డౌటు వచ్చింది.



భారత ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ఆమె ఫోన్ సంభాషణలు, ఎన్‌క్రిప్టెడ్ సందేశాలను పసిగట్టాయి. జ్యోతి వీడియోలలో సైనిక స్థావరాల దగ్గర రికార్డైన దృశ్యాలు ఉద్దేశపూర్వకమైనవేనని నిర్ధారించారు. ఈ స్పై నెట్‌వర్క్‌లో సంబంధమున్న మరో ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జ్యోతి ఫోన్, ల్యాప్‌టాప్‌లలో ఐఎస్ఐ ఏజెంట్లతో సంభాషణలు, సైనిక స్థావరాల చిత్రాలు లభ్యమయ్యాయి. ఈ ఆధారాలతో ఆమెపై అధికార రహస్యాల చట్టం, జాతీయ భద్రతా చట్టం కింద కేసులు నమోదయ్యాయి.

## లష్కర్ టాప్ కమాండర్ అబూ సైపుల్లా దారుణహత్య

**మొదటిపేజీ తరువాయి..**

ఉగ్రవాద దాడికి కుట్ర పన్నిన కీలక నిందితులలో అబూ సైపుల్లా ఒకడు. లష్కర్ ఉగ్రవాది అబూ సైపుల్లా నేపాల్ ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నాడు. పాకిస్తాన్‌లోని సింధ్ ప్రాంతంలోని మట్లీ ఫలకారా చౌక్ దగ్గర కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అబూ సైపుల్లాను కాల్చి చంపారు. ఈ లష్కర్ టెర్రరిస్టులు భారతదేశంలో 3 ఉగ్రవాద దాడుల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు. సింధ్‌లోని మట్లీ ఫాల్కారా చౌక్ సమీపంలో నిజామాని దారుణహత్యకు గురయ్యాడని స్థానిక మీడియా రిపోర్ట్ చేసింది. లష్కరే తోయిబా వర్గాలలో అతడు జమ్మూ కాశ్మీర్‌లో జిహాదీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడు. అక్కడ 'అబూ సైపుల్లా' అనే మారుపేరుతో నెట్‌వర్క్ కొనసాగించాడు.లష్కర్ ఉగ్రవాది పేరు అబూ సైపుల్లా. మరో పేరు మొహమ్మద్ సలీం రాజుల్లా నిజామ్నీ. అబూ సైపుల్లా నేపాల్‌లో లష్కరే తోయిబా మొత్తం మాడ్యూల్‌ను నిర్వహించాడు. లష్కర్ ఉగ్రవాద కార్యకలాపాలకు సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఆర్థిక సహాయాన్ని అందించడం అతడి పనిగా గుర్తించారు.ఉగ్రవాది అబూ సైపుల్లా నేపాల్ మార్గం ద్వారా లష్కర్ ఉగ్రవాదులను భారతదేశంలోకి పంపించేవాడు. ఈ క్రమంలో. 2006లో నాగ్‌పూర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో కీలక పాత్ర పోషించాడు. 2001లో రామ్‌పూర్‌లోని సిఆర్‌పిఎఫ్ శిబిరంపై జరిగిన దాడిలో కూడా ముఖ్య నిందితుడు అబూ సైపుల్లా. 2005లో ఐఐఎస్‌సి బెంగళూరుపై జరిగిన దాడిలోనూ అతడు కుట్రదారుడిగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.లష్కర్-ఎ-తోయిబా టాప్ కమాండర్ అబూ సైపుల్లా భారతదేశంలో ఉగ్రవాద దాడులకు కుట్ర చేసేవాడు. లష్కరే డిప్యూటీ కమాండర్ స్థాయికి ఎదిగాడు. అబూ సైపుల్లా అనే పేరుతో మొహమ్మద్ సలీం నేపాల్‌లో తన ఉగ్రవాద నెట్‌వర్క్‌ను విస్తరించాడు. అక్కడి నుండి భారతదేశంలో ఉగ్రవాద దాడులకు ప్లాన్ చేసేవాడు. .భారతదేశ రక్షణ సంస్థలు అబూ సైపుల్లాను మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చాయి. దాంతో భయపడిన అబూ సైపుల్లా నేపాల్ కు మకాం మార్చాడు. ఆ తరువాత నేపాల్ నుంచి పాకిస్తాన్‌కు పారిపోయాడు. పాకిస్తాన్‌లోని సింధు ప్రాంతంలో ఉండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో లష్కరే ఉగ్రవాది అబూ సైపుల్లా హతమయ్యాడు.ప్రస్తుతం భారత్, పాక్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఉగ్రవాదంపై భారత్ పోరు కొనసాగుతుందని, ఆపరేషన్ సిందూర్ ఇంకా అయిపోలేదని కేంద్రం స్పష్టం చేసింది. ఉగ్రవాదంపై భారత్ గళం వినిపించేందుకు ఏడు మంది ఎంపీల బృందాలను మోదీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీరు అమెరికా, యూకే, యూఏఈ లాంటి కొన్ని దేశాలకు వెళ్లి ఆపరేషన్ సిందూర్ ప్రాముఖ్యతను, పాక్ పెంచి పోషిస్తున్న టెర్రరిజాన్ని కుండబద్దలు కొట్టనున్నారు.

# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సాయంత్రం వేళ ఒక్కసారిగా వాతావరణం చల్లబడి పలుచోట్ల జల్లులు కురిశాయి. గత కొద్ది రోజులుగా ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. మియాపూర్, చందానగర్, కేపీహెచ్‌బీ, కొండాపూర్, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ ప్రాంతాల్లో చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షం కురిసింది. కొండాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, సికింద్రాబాద్, ఎల్బీనగర్ తదితర ప్రాంతాల్లో వర్షపు జల్లులు కురవడంతో రోడ్లపై వరదనీరు ప్రవహించింది. వర్షం కారణంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో రాగల మూడు రోజుల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. రాగల మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వివరించింది. నైరుతి రుతుపవనాలు మరింత పురోగమిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.



## మాతృబాషను రాబోయే తరానికి అందించేలా కృషిచేయాలి

### ఐటీడీఏ పీవో రాహుల్

భద్రాచలం, మే 18(ప్రజాజ్యోతి ):
సంస్కృతి సంప్రదాయాలు, కట్టుబాట్లు అంతరించిపోకుండా కాపాడుకుంటూ వచ్చిన గిరిజనులు మాతృభాషను రాబోయే తరానికి అందించడానికి కృషిచేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రపంచ ప్రదర్శనశాల దినోత్సవం, కోయ వీరగాధ చక్రం ప్రదర్శన డాక్యుమెంటేషన్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ గూడేల్లో గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలు మొక్కవోని ధైర్యంతో పెత్తందారులను ఎదిరించిన సమ్మక్క, సారలమ్మలు, అలాగే వీరమరణం పొందిన ఆదివాసుల ఇలవేల్పులు బాపనమ్మ, చంద్రపాల వారసులు, రుద్రమదేవి పరిపాలన కాలంలో వాడుకున్న ఆయుధం, చరిత్రను వీరగాధలుగా మలిచి నేటితరం గిరిజనులకు తెలియచేయాలన్నారు. పీవోగా ఇక్కడ బాధ్యతలు చేపట్టి పది నెలలు గడుస్తున్నాయని, ప్రధానంగా గిరిజన విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించానని, నేటితరం గిరిజన యువతీ, యువకుల బాష పట్ల సరిగా అవగాహన లేకపోవడంతో భాషపై మక్కువ కల్పించేలాప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గిరిజన మ్యూజియాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక దృష్టి సారించి అధునాతనంగా తీర్చిదిద్దామని, ప్రస్తుతం టూరిస్టుల సంఖ్య రోజురోజుకు మ్యూజియం సందర్శనకు పెరుగుతుందన్నారు. అనంతరం కోయ సంస్కృతి, సాంప్రదాయాలకు చెందిన బుక్లెట్ను ఆవిష్కరించి తలపతులను పీవో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన కల్చర్ రీసెర్చ్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ తిరుమలరావు, తలపతులు బండ్ల మునీశ్వరరావు, బాపనయ్య, చుక్కమ్మ, సత్యం, రాంబాబు, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి, గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967